Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 01 | సంచిక : 267 | బుధవారం | నవంబర్ 12, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :267 | Wednesday | 12 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana


# రండి.. రారండోయ్..

## మంచి ఆలోచనతో రండి.. బోలెడు అవకాశాలు అందుకోండి

- యువత ఆలోచనలతో ముందుకు వస్తే..
- పెట్టుబడులకు అనువుగా 175 నియోజకవర్గాల్లో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు
- ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు
- కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు చేసేది ఏపీనే
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,కనిగిరి :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. యువత ఆలోచనలతో ముందుకు వస్తే పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ప్లగ్ అండ్ ప్లే విధానంలో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యుత్తు, నీటి సరఫరా, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తూ పెట్టుబడులకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీంతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.



868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సీఎం చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక వేత్తలతోనూ సీఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

**సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఓయూలు :** పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం తగిన చేయూత అందిస్తుందని సీఎం అన్నారు. ఈ అంశంపై మాట్లాడుతూ "నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు,

2 లో



ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్నవారిని చట్టం ముందు

# నిలబెడతాం

**ప్రధాని మోడీ**

ప్రజాభూమి ప్రతినిధి, థింపు (భూటాన్) : సోమవారం ఢిల్లీలో జరిగిన ఘోరమైన కారు పేలుడు వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామని మంగళవారం మోడీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మోడీ అన్నారు.

రెండురోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ భూటాన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు, ఇక్కడికి నేను చాలా బరువైన హృదయంతో వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన దారుణ సంఘటన అందరినీ తీవ్ర బాధకు గురిచేసింది.

- మిగతా 2లో..

తిరుపతి లడ్డూ కేవలం

# స్వీట్ కాదు..

- హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు : పవన్ కల్యాణ్
- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి
- సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు
- లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ

2 లో



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ,



ఫోటోలకు ఫోజులిస్తే

# సరిపోదు...

**48మంది ఎమ్మెల్యే లకు... చంద్రబాబు మాస్ వార్నింగ్..**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : పెన్షన్ల పంపిణీకి ముఖ్యమంత్రిగా నేనే హాజరవుతున్నా, ఎమ్మెల్యేలకు మాత్రం ఏమైంది? సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందచేయలేనంత బిజీగా కూటమి ఎమ్మెల్యేలు ఉన్నారా? ప్రభుత్వం సూచించిన కార్యక్రమాల విషయంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ పట్ల మీ చిత్తశుద్ధిని శంకించొద్దా? పార్టీ నాయకత్వాన్ని మరీ ఇంత తేలిగ్గా తీసుకుంటారా? ఇలా పార్టీ నేతలను కఠిన ప్రశ్నలతో కడిగేశారు.

- మిగతా 2లో..



# వైసీపీ సోషల్ అసలైన జగన్ ఫ్యాన్స్ అనాథలు !

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : (ముత్యాల పవన్ కుమార్ స్టేట్ బ్యూరో) : వైసీపీలో ఏం జరుగుతుందో ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు పూర్తిగా క్లారిటీ వస్తోంది. పదేళ్ల నుంచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడనికి సమయం కేటాయిస్తున్న వారికి ఇప్పుడు ఆదరణ ఉండటం లేదు. కొత్త కొత్త వారు వచ్చి పాత వారికి సుద్దులు చెబుతున్నారు. పెత్తనం చేస్తున్నారు. దీంతో పాత ఖాతాలన్నీ స్లో అయి పోతున్నాయి. ఇదంతా ఎందుకు జరుగు తుందో చాలా కొద్ది మందికే తెలుస్తోంది.

**జగన్ కోసం ట్విట్టర్ సైనికులుగా మారిన ఫ్యాన్స్**

జగన్ రెడ్డి కోసం కొంత మంది ఫ్యాన్స్ ట్విట్టర్ సైనికులుగా మారారు. వీరిలో చాలా మందికి ఉద్యోగాలు ఉండవు. ఉన్నవారిలో సగం మంది సోషల్ మీడియా కేసుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయారు.



2 లో..

సాంస్కృతిక వికాసానికి

# జలమే ఆధారం

**వెంగళాయపాలెం చెరువును ప్రారంభించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : గుంటూరు గ్రామీణ మండలం వెంగళా యపాలెం రూ.1.20 కోట్లతో నిర్మించిన 21 ఎకరాల చెరువును కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ లతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళ వారం ప్రారంభించారు.



కొండవాగు నీటి ప్రవాహం ఈ చెరువుకు ప్రధాన నీటి వనరు. చెరువు వద్ద స్థానిక విఘ్నేశ్వరుడు, పోలేరమ్మ అమ్మవారి, ఆలయాన్ని మంత్రులు, అతిథులు దర్శించుకున్నారు. నక్షత్ర వనంలో మొక్కలను నాటారు. వాకింగ్ ట్రాక్ పై నడిచి పరిశీలించారు.

2 పేజీలో..

రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు

# ఎంతో కీలకం

**మంత్రి నారాయణ**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమైనవి ఏపీ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి. నారాయణ అన్నారు. విశాఖలో జరగనున్న సమ్మిట్ ద్వారా ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు రాబోతున్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా నేడు కాకినాడ మ్యాట్ మైరైన్ షిప్పింగ్ కన్స్ట్రక్షన్ అండ్ రిపేర్ యార్డ్ కు శంకుస్థాపన చేశారు.



ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ యార్డ్‌ను ఏపీఐఐసీ సేకరించిన 10 ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కాకినాడ సముద్రతీర

- మిగతా 2లో..

# ఏపీకి మరో భారీ పెట్టుబడి

## నాయుడుపేటలో సిర్మా ఎస్‌జీఎస్ ప్లాంట్

- రూ.1,595 కోట్ల పెట్టుబడితో పీసీబీ తయారీ యూనిట్
- సుమారు 2,170 మంది యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి
- తమ ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే సాధ్యమైందన్న లోకేశ్
- ఏపీ వేగాన్ని చూసే ఇక్కడికి వచ్చామన్న కంపెనీ ఎండీ జేఎస్ గుజ్రాల్

ప్రజాభూమి ప్రతినిధి, మరావతి :

ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివస్తోంది. దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ) తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ ముందుకొచ్చింది. తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో రూ.1,595 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

2 పేజీలో..



# సంపాదకీయం

## దేశ ప్రజలారా పారాహుషార్ !



ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణ హోమం సృష్టించారు.ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో.. ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణ కాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందిం చాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసుల కు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయు లంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందు కు సాగాలి.

# రండి..రారండోయ్..

ప్రారంభోత్సవాలు చేసుకుం టున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి 2 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. 175 నియోజ కవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తను తయారుచేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమ కూడా త్వరలోనే ఏర్పాటు అవుతోంది. 14,15వ తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా 8 లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి :** గత పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయని .. పారిశ్రామి కవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ"చెత్త నుంచి సంపద సృష్టించడమే ఇప్పుడు కొత్త విధానం. కొత్తగా ఏర్పాటు అవుతున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు దీనిని అందిపుచ్చుకోవటం సంతోషదాయకం. దీనిద్వారా రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉద్యోగాలు ఇవ్వటం కాదు... పారిశ్రామికవేత్తగా చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని నిరూపిస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రంలో 17 నెలల క్రితం పాలనా పగ్గాలు చేపట్టాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం' అని సీఎం వివరించారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేశారు. కరెంటు వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం చెల్లించారు. ఆ నిధులు వృధా కాకుండా ఉండి ఉంటే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కట్టుకునే వాళ్లం. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో ఛలోఛలో అని పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే... ఇప్పుడు భలేభలే అంటూ రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోంది. ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసం. కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఏపీనే. ప్రధాని మోదీ ఏది మొదలు పెట్టినా ఏపీలో తక్షణం అమలు చేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ పనిచేస్తూ సాధించి తీసుకువస్తున్నారు. అని సీఎం స్పష్టం చేశారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం :** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి, రైతులు ఎఫ్‌పీఓలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవల రంగంతో పాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలి. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకునేలా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలు తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివృద్ధి చేస్తాం. పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్ గా తయారు చేస్తాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో సగటు తలసరి ఆదాయం గణనీయంగా పెంచేలా పనిచేస్తున్నాం. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం.. అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**వచ్చే ఏడాది వెలుగొండ ద్వారా నీళ్లు :** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టా. ఈ ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొస్తాం. అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు విస్తరించాల్సి ఉంది. 2026లో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం. కనిగిరి ఇక కనకపట్నం అవుతుంది. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో కరవు అధికంగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చాం.. దాన్ని త్వరలోనే నెరవేరుస్తాం. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయింది. శ్రీశైలం నుంచే కాదు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తాం. వైకుంఠపాళి వల్లే ప్రజల కష్టాలు తీరకుండా అలాగే ఉండిపోయాయి. భవిష్యత్తులో ఇది జరక్కూడదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## వైసీపీ సోషల్ మీడియాలో అసలైన జగన్ ఫ్యాన్స్ అనాథలు!

వీరంతా జగన్ రెడ్డి ఫ్యాన్స్. పార్టీకి వీరు గొప్పగా సాయం చేస్తూంటారు. ఏ పోస్టులు పెట్టమంటే ఆ పోస్టులు పెడుతూ ఉంటారు. ఎక్కువగా కేసుల పాలవుతోంది కూడా వీళ్లే. కానీ ఇప్పుడు ఇలాంటి వాళ్ల పరిస్థితి అత్యంత దారుణంగా మారిది. పట్టించుకునే వారు లేకుండా పోయారు. కొత్తకొత్తగా ఎవరెవరో వచ్చి వీళ్లకు నీతులు చెబుతున్నారు.

**కొత్త సోషల్ మీడియా సైన్యాన్ని సిద్ధం చేస్తున్న సజ్జల**

సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను క్యాప్చర్ చేసినట్లే సోషల్ మీడియాను క్యాప్చర్ చేశారు. అసలు సోషల్ టీములను బలోపేతం చేసింది విజయసాయిరెడ్డి. ఆయన ఫ్యాన్స్ అందులో ఎక్కువగానే ఉంటారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి అనే వ్యక్తిని విజయసాయిరెడ్డి మొదట ఇంచార్జ్ గా నియమించారు. తర్వాత సజ్జల ఆయనను బయటకు పంపించి తన కుమారుడికి చాన్స్ ఇప్పించారు. కేసుల భయంతో కుమారుడని తప్పించి.. అంజిరెడ్డి అనే బకరాను ఆ ప్లేస్ లో పెట్టారు. అప్పటి నుంచి జగన్ అభిమానులను ఏరివేయడం ప్రారంభించారు. వారంతట వారు విరక్తి పుట్టిపోయేలా చేస్తున్నారు. లేకపోతే కేసుల పాలయ్యేలా చేసి పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. ఓ వైపు తన నేతృత్వంలో సొంత టీం.. మరో వైపు పాత జగన్ ఫ్యాన్స్ ను ఎలిమినేట్ చేయడం వంటివి సజ్జల ఏకకాలంలో చేస్తున్నారు.

**అందుకే సోషల్ మీడియాలో సజ్జలకే ఎలివేషన్లు**

వైసీపీలో ఇప్పుడు సజ్జల మాత్రమే కనిపిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఆయనే కనిపిస్తున్నారు. చివరికి పోస్టర్లు వేసేటప్పుడు సజ్జలను మాత్రమే హైలెట్ చేస్తున్నారు. జగన్, వైఎస్ఆర్ ఫోటోలు ఉండటం లేదు. దీనిపై నిరాదరణకు గురవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. అసలు పార్టీ ఎవరిదని వారు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అసలు విషయం జగన్ రెడ్డికి తెలియడం లేదేమో కానీ%ా% జగన్ రెడ్డి సైన్యం అంతా ఎలిమినేట్ అవుతోంది.. సజ్జల సైన్యం అంతా వైసీపీని ఆక్రమిస్తోంది.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి

ఈ పరిశ్రమ ద్వారా 2,170 మంది యువతకు ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.ఈ పెట్టుబడి కేవలం ఒక పరిశ్రమ ఏర్పాటు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు వేగంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసి, తక్షణమే అందించే పరిష్కారాలను అందిస్తున్నామని వివరించారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంటే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ఏపీని ప్రత్యేకంగా నిలుపుతోందని



మంత్రి అన్నారు. ఈ విషయాన్ని సిర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జేఎస్ గుజ్రాల్ మాటలు బలపరుస్తున్నాయని చెప్పారు. "మాకు వేగం అవసరం, అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని గుజ్రాల్ అన్నట్లు లోకేశ్ ఉటంకించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత, ఓడరేవులకు సమీపంలో ఉండటం వంటి అనుకూలతల వల్ల అత్యాధునిక తయారీ రంగ సంస్థలకు ఏపీ మొదటి ఎంపికగా మారిందని అభిప్రాయపడ్డారు. భారత్ ఏటా సుమారు 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని, ఈ కొత్త ప్లాంట్ ఏర్పాటుతో ఆ దిగుమతుల భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుందని, ఇది రాష్ట్రానికి, ప్రజలకు గర్వకారణమైన మైలురాయి అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు...



"తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారం



పునరుద్ధరించిన బావిని, చిన్నారులకు ఏర్పాటు చేసిన పార్కు, వ్యాయామానికి ఏర్పాటు చేసిన పార్కును, ఓపెన్ ఎయిర్ థియేటర్ ను పరిశీలించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారమన్నారు. వాటర్ షెడ్ కార్యక్రమం, ప్రధాన మంత్రి సించయతీ యోజన ప్రధాన మంత్రి ప్రేరణతో అమలు చేయడం జరుగుతుందన్నారు. వెంగళాయపాలెంలో పురాతన చెరువును పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మట్టి సారవంతంగా మారుతుందని చెప్పారు. భూగర్భ జలాలు ఉపరితల నీరు ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన సుస్థిర ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందని అన్నారు. వెంగళాయపాలెం చెరువు ఆదర్శంగా ఉందని, ఈ నమూనాను దేశ వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం, సాంస్కృతిక వికాసానికి దోహదం అవుతుందని చెప్పారు. బహుళార్థ ప్రయోజనకారిగా ఇటువంటి చెరువు నమూనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనా విధానంతో అడుగులు వేస్తూ అభివృద్ధి సాధిస్తూ ఆదర్శంగా ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, జాయింట్ కమిషనర్ శివరాం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోలకు ఫోజులిస్తే సరిపోదు...

సీఎం చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష జరిపి, అక్కడికక్కడే నిలదీశారు. పార్టీ సెంట్రలాఫీసుకు రావడం ఈవారంలో ఇది రెండోసారి. ఏ రాష్ట్రంలో ఇవ్వనంత పెన్షన్‌లిస్తున్నాం ఇదే పార్టీకి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అందుకే దీన్ని పండుగలా నిర్వహిద్దాం అనేది చంద్రబాబు అభిప్రాయం. ప్రతీనెలా ఆరంభంలో ఆమేరకు శ్రమిస్తున్నారు కూడా. కానీ, కొందరు ఎమ్మెల్యేలు లైట్ తీస్కోవడం ఆయన దృష్టికొచ్చింది. ప్రజాసేవ అంటే తాత్కాలిక ప్రచారం కాదు, నిరంతర బాధ్యత అని ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ వ్యవహారంపై కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చెక్కులు ఇస్తూ ఫోటోలు ఇవ్వటం కాదు, బాధితులతో స్వయంగా మాట్లాడమని ఆయన ఎమ్మెల్యేలకు సూచన చేశారు

## ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం



బాధిత కుటుంబాల బాధ నేను అర్థం చేసుకోగలను. బాధిత కుటుంబాల పట్ల యావత్ దేశం నిలుస్తుంది. నిన్న రాత్రి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నేను సంప్రదించాను. దర్యాప్తు సంస్థలు ఈ కుట్రను ఛేదిస్తాయి. దీని వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టబోము. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతాము' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై చాలా వేగంగా, క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టము. దర్యాప్తుకు సంబంధించిన సమాచారాన్ని త్వరలో బహిరంగంగా వెల్లడిస్తాము అని ఆయన అన్నారు. మృతుల పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకం

పరిశ్రమల విస్తరణకు ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఇక్కడ ఉన్న పారిశ్రామిక వేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారు. పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూస్తారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబడిదారులు చెప్పారని ఆయన అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్.. దేశ, విదేశాలలో పెట్టుబడుల కోసం చురుకైన చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు పరిశ్రమలపై ఆధారపడి ఉందని మంత్రి నారాయణ అన్నారు.



## జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం..



❖ ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు ❖ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు ❖ వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్ దిశగా వడివడిగా అడుగులు ❖ విస్తృత ఉపాధి అవకాశాల సృష్టికి ప్రభుత్వ కొత్త చొరవ ❖ ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలి ❖ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా చేస్తున్న ప్రయాణంలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషిచేస్తున్నామని.. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనేది గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్ష అని.. ఈ లక్ష్య సాధనకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు (ఎఫ్ఎఫ్ఎస్)లను అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో వాంబే కాలనీ ప్రాంతంలో రూ. 13.78 కోట్లతో ఏర్పాటుకానున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు రూ. 42 కోట్లతో విజయ వాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో పాటు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు గౌరవ ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి అనుగుణంగా వీటిని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్లను స్థాపించి తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు, యువత ఎదగాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పారిశ్రామిక వికేంద్రీకరణకు, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, ఎంఎస్ఎంఈ పార్కులు వేదికలుగా నిలుస్తాయన్నారు. అత్యంత నాణ్యమైన మౌలిక వసతుల కల్పన జరగనుం దని.. వీటిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు రడీమేడ్ గార్మెంట్స్ తయారీవంటి పారిశ్రామిక యూనిట్లు ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్సులో ఏర్పాటు చేసుకోవచ్చని.. ఇక్కడ ఎంఎస్ఎంఈ యూనిట్ల తో పాటు అంతర్గత సీసీ రహదారులు, పటిష్ట డ్రెయినేజీ, నీటి సరఫరా వ్యవస్థ, పార్కింగ్ ప్రాంతం ఇలా వివిధ వసతులు కూడా అందుబాటులో ఉంటాయ న్నారు. విజయవాడ అర్బన్ క్లస్టర్‌లో కీలక ప్రాంతంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు వచ్చినందుకు చాలా ఆనం దంగా ఉందని.. దీన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక చేయూత కూడా లభిస్తుందన్నారు. ప్రతి కుటుం బం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచే స్తోందని శాసనసభ్యులు బొండా ఉమామ హేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, కార్పొరేటర్ కంచిదుర్గ, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జి.జ్యోతి, స్థానిక ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఢిల్లీ బాంబు పేలుడు సంఘటన అమానుషం

### పేలుళ్లకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి



### మృతలకు సంతాపం తెలిపిన దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుళ్ల సంఘటన అత్యంత అమానుషమని దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూదేశ రాజధాని ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన బాధాకర మన్నారు. ఈ ఘటనలో అమాయకపు తొమ్మిది మంది ప్రజలు మృతిచెందడం,20మంది గాయలబారిన పడటం తీవ్ర విచారకరమన్నారు.ఏమాత్రం దయ కనికరం లేకుండా అన్యం పుణ్యం ఎరుగని సామాన్య ప్రజల పట్ల ఇంతటి క్రూరంగా వ్యవహరించడం పిరికిపందచర్యగా చర్యగా ఆయన పేర్కొన్నారు.ఈ పేలుళ్లకు బాధ్యులైన వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాని మృతల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా అన్నారు.రాజకీయాలకతీతంగాప్రతి ఒక్కరూ ఇటువంటి, సంఘటనలు తీవ్ర స్థాయిలో ఖండించాలని ఆయన కోరారు.ఈ దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలుఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి అన్నారు. క్షతగాత్రులను ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



## టిడిపి జోనల్ కో ఆర్డినేటర్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరగాలనితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు.ఈ రోజు జరిగిన జోనల్ కోఆర్డినేటర్స్ సమావేశంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమ న్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకో వాల్సిన చర్యలు, రాబోయే ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీని వాస్ యాదవ్,జోనల్ కోఆర్డినేటర్లు బీద రవిచంద్ర, మంతెన వెంకట సత్యనారాయణ రాజు, దామా చర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లక్ష్యం ప్రజా సంక్షేమమే. గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త కృషి చేస్తే పార్టీ మరింత బలపడు తుంది అని అన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



### మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ దేశ తొలి విద్యాశాఖ మంత్రి నుంచి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

బహుభాషా ప్రావీణ్యుడు, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యార్థులకు నిత్య స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో ని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ...భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. 35 సంవత్సరాల చిన్న వయసులోనే ఆజాద్ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారని చెప్పారు. స్వతంత్ర సమరంలో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపారని, గాంధీ, నెహ్రూల ప్రశంసలు పొందారని చెప్పారు. అబుల్ కలాం ఆజాద్ కు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, పర్షియన్, బెంగాలీ, హిందీ భాషలలో ప్రావీణ్యం ఉందన్నారు. తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన వేసిన పునాది వల్ల దేశం విద్యాపరంగా అభివృద్ధి సాధించగలిగిందని చెప్పారు. మౌలానాస్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కోటేశ్వరమ్మ, జిల్లా ఈగల్ సీఐ ఎం.రవీంద్రనాథ్, మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల ల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు కోసం ఐదు వేల రూపాయలు

### జగ్గయ్యపేట మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష వారి ద్వారా ప్రతి పాఠశాలకు 5000 రూపాయలనుకిచెన్ గార్డెన్స్ ల కోసం అందచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని బాలుర హై స్కూల్ కిచెన్ గార్డెన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు మాట్లాడుతూ సమగ్ర శిక్ష వారి ద్వారా అందించే 5 వేల రూపాయలను ఆయా పాఠశాలల ప్రాంగణములలో కిచెన్ గార్డెన్స్ పెంచాలనీ వీటిలో విద్యార్థులకు ఆర్గాన్ కూరగాయలు ఆకుకూరలు పెంచి మధ్యాహ్న భోజనం లో వండి పెట్టాలి అని అన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగామండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు తెలియజేశారు .అందులో భాగంగానే జగ్గయ్యపేట బాలుర పాఠశాలలో కిచెన్ గార్డెన్ పరిశీలించారు.ఇదేవిధంగా అన్ని పాఠశాలలో తోటలను పెంచి విద్యార్థులకు మంచి పోషకాలు అందించవలసినదిగా ఈ సందర్భంగా కోరారు. అనంతరం జగ్గయ్యపేట ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, కరుణాకర్ ,మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైయోపియా వారోత్సవాలు



### అయాన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నూరీ హై స్కూల్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం.. విద్యార్థులకు, పేద ప్రజలకు కంటి వైద్యం మే లక్ష్యంగా డాక్టర్ బషీర్ ముందడుగు

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

మైయోపియా వారోత్సవాన్ని పురస్కరించుకుని, ఈనెల 11వ తేదీ మంగళవారం నాడు, పంజా సెంటర్లో గల అయాన్ కంటి ఆసుపత్రి,ఆధ్వర్యంలో వన్ టౌన్ లో గల*నూరీ హై స్కూల్*,లో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో 200 మంది విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోగా, అందులో 35 మంది విద్యార్థుల్లో చూపు సమస్యలు ఉన్నట్లు గుర్తించబడ్డాయి. వారికి కరెక్టివ్ కళ్లజోడులు సూచించడంతో పాటు, కళ్ల సంరక్షణ మరియు చూపు రక్షణకు సంబంధించిన జాగ్రత్తలు వివరించబడ్డాయనీ డాక్టర్ బషీర్ తెలిపారు.అయాన్ కంటి ఆసుపత్రి నుండి ఆప్టోమెట్రిస్టులు షేక్ మెహరాజ్, ప్రసన్న రాణి మరియు నీలిమ ఈ శిబిరంలో సేవలు అందించారు.నూరీ హై స్కూల్ ప్రిన్సిపల్ నూరుద్దీన్ మరియు బోధనా సిబ్బంది కార్యక్రమం సజావుగా జరగడానికి కృషి చేశారనీ డాక్టర్ బషీర్ తెలిపారు.ఈ సందర్భంగా డా. బషీర్ మాట్లాడుతూ,విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి మరిన్ని కంటి పరీక్ష శిబిరాలను ఈ వారం మరియు వచ్చే వారం కూడా నిర్వహించి, మరింతమంది విద్యార్థులకు పేద ప్రజలకు పరీక్షించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.





## సర్పంచ్ బాలయ్యను పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం ఎస్. వెంకట రామాపురం గ్రామ సర్పంచ్ పి. బాలయ్య. గుండె నొప్పితో హాస్పిటల్ లో చేరి చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి వారి వెంట రాజీవ్ భాష ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు. కృష్ణారెడ్డి. ఎస్వి రామాపురం . గానుగపెంట ఇంచార్జ్.. లక్కినేని ఓబయ్య జెకె. బాలయ్యను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాల్సిందిగా నాగార్జునరెడ్డి కోరారు.

## విద్యార్థిని మరణానికి కారణమైన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



ప్రజాభూమి, పులివెందుల

ఏఐఎస్ఎ కో కన్వీనర్ కడప జిల్లా దినేష్ కుమార్ చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య కె -7 విద్యాసంస్థలో సోమవారం ఉదయం జస్వంతి అనే 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థినిని ప్రైవేట్ హాస్పిటల్లో తిప్పి చివరి క్షణంలో రిమ్స్ హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టానికి తీసుకువెళ్లడం జరిగింది. ఇదంతా అమ్మాయి చనిపోయిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం దుర్మార్గమని వారన్నారు. విద్యార్థిని మరణానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం కారణం. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసలైన దోషులను పట్టుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు.

## భారతదేశం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్



ప్రజాభూమి, వేంపల్లె

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో నిర్మాణాత్మకమైన కృషి చేసిన మహానుభావుడు మరియు భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కొనియాడారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ జాతీయ ఉద్యమము మరియు జాతీయ ఉద్యమ నాయకులు యొక్క నిస్వార్థ సేవను విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం కళాశాల చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలగొండ గంగాధర్ ప్రసంగిస్తూ మౌలానా అబుల్ కలాం చేసిన సేవలను ప్రధా నంగా రెండు రకాలుగా విభజించివచ్చని, అవి స్వాతంత్రోద్యమంలో ఆయన చేసిన సేవలు మరియు స్వతంత్ర భారత నిర్మాణమని తెలియజేశారు. విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం నేటి ప్రఖ్యాత ఐఐటి విద్యాసంస్థలకు యూజీసీ స్థాపనకు ముఖ్యకారకుడు అని తెలియజేశారు. అలాగే తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ రోజురోజుకు తరిగిపోతున్న దేశభక్తి విద్యార్థుల్లో రావడానికి మౌలానా లాంటి మహనీయుల్ని తెలుసుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. లైబ్రరీ శాఖ అధిపతి డాక్టర్ పొట్లన్న గారి మాధవరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రను తెలుసుకోవడం అంటే వేలాదిమంది దేశ భక్తుల గురించి తెలుసుకోవడం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షఫీ ఉద్దీన్, రాజారెడ్డి, మల్లేశ్వరమ్మ, వినోద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాం గొప్ప రాజనీతిజ్ఞుడు, జాతీయవాది

– జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడు, జాతీయవాది అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డాక్టర్ దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం అబుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎంపిపి ఉర్దూ పాఠశాలలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనారిటీ సంక్షేమ దినోత్సవంను తమ ఎన్డీయే ప్రభుత్వం ఒక పండుగ లాగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం హర్షణీయమన్నారు. భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడు, జాతీయ వాది, దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా చేసిన ఘనత కలామ్ కు ఉందని తెలిపారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నారని తెలిపారు. మౌలానా అజాద్ జాతీయ అవార్డుకు గతంలో రూ 1. 50 లక్షలు అందించగా కూటమి ప్రభుత్వం దానిని రూ 2.50 లక్షల కు పెంచిందని చెప్పారు. రాష్టంలో ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయులు ఐదుగురు, ఉత్తమ ఉపాధ్యాయులుగా 66 మంది ఎంపిక అయ్యారని చెప్పారు. వీరికి రూ.10 వేల చొప్పున ప్రోత్సాహాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉర్దూ ఉత్తమ విద్యార్థులుగా 58 మంది ఎంపిక అయ్యారని వీరికి రూ.5 వేల చొప్పున ఇవ్వడం పట్ల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మైనారిటీలపై అంకిత భావంతో పని చేస్తున్నట్లు తెలుస్తోందని అన్నారు. అనంతరం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక ఉర్దూ పాఠశాలలో హెచ్ఎమ్ అమ్మణ్ణి ని, ఉపాధ్యాయులు షకీలా, ప్రభావతమ్మ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, హైదర్ అలీ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

బుధవారం 12 ,నవంబర్ 2025


## దృఢమైన దేశ సంకల్పానికి బలమైన భావిపౌరులే పునాదులు లాంటివారు

-ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దృఢమైన దేశసంకల్పానికి బలమైన భావిపౌరులే పునాదుల్లాంటి వారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అందుకే పిల్లలంతా చదువుతో పాటూ ఆటలవైపు కూడా మొగ్గుచూపాలని ఆయన సూచించారు. ఏలూరులో భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోని రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సెంటర్‌లో మంగళవారం ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 6.0 కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. క్లీన్‌నెస్, హెల్త్ అనే సమున్నత లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం సైక్లింగ్‌ని ప్రారంభించగా, తాను కూడా క్రీడాకారులతో కలిసి సైక్లింగ్ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి, వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే ఫ్రిడమ్ రన్‌ను కూడా ప్రారంభించారు. ఇదేసమయంలో సెంటర్ భవంతి అభివృద్ధిపై స్పందించిన ఎమ్మెల్యే చంటి, సంబంధిత మంత్రితో పాటూ ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిఒక్కరూ దృఢత్వానికి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. దీనిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఫిట్ ఇండియా పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిఒక్కరి ఫిట్‌నెస్‌కు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచించిన ఎమ్మెల్యే చంటి, అప్పుడే ఫిట్ ఇండియా లక్ష్యసాధన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటి డైరెక్టర్ గుర్నామ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకట రామయ్య, డిఎస్‌డివో అజీజ్, అసిస్టెంట్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు వి. ఉదయ్ సందీప్, సుభంగి కరన్డే, దేవర్తి దాకన్ తదితరులు పాల్గొన్నారు.

## కె కోట డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో "జాతీయ విద్యా దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేయడంతో పాటు తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా విధానంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా సంబంధిత సేవలను కొనియాడడం జరిగింది. అనంతరం ఎన్.ఎస్.ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్ర మరియు విద్యా విధానంలో సాధించిన ప్రగతి గురించి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు , ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, ఎం విజయ కృష్ణ, పి కల్పన, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని 36 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జీలుగుమిల్లి సొసైటీ వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభోత్సవం చేశారు.జీలుగుమిల్లి సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - రైతులు కష్టపడి ఉత్పత్తి చేసిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతుల సౌకర్యార్థం పోలవరం నియోజకవర్గం అంతటా మొత్తం 36 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ప్రతి కేంద్రంలో సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, సొసైటీ చైర్మన్ సరిపెల్లి సత్యనారాయణ రాజు, పర్సన్స్ వెలగల అజయ్ కుమార్, సర్పంచ్ సిర్రి జగదాంబ, ఎంపీపీ పోశమ్మ, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, బీజేపీ జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, నాయకులు పేరాబత్తులు ధనంజయ్, పద్దం వెంకటకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడి బుచ్చిబాబు, ఏవోలు గంగాధరం, ఏఈఓ బాలాజీ, సొసైటీ అధికారులు పసల జయంత్, జగదీష్, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు సమగ్ర చట్టం రూపొందించాలి

- పంటల బీమాను వర్తింప చేయాలి
- ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కౌలు రైతులకు సమగ్ర చట్టం రూపొందించి అన్ని సంక్షేమ పథకాలతో పాటు,పంటల భీమాను వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు చర్చ-గోష్టి కార్యక్రమం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.ఈ చర్చ-గోష్టిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కౌలు రైతుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల పూర్తి వివరాలు లేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కేవలం 13 శాతం మంది కౌలు రైతులకు మాత్రమే గుర్తింపు కార్డు ఇచ్చారని,ఇంకా 87 శాతం మంది కౌలు రైతులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి సంక్షేమ పథకాలతో పాటు పంటల బీమా అమలు చేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి17 నెలలు కావస్తున్నా అమలు చేయలేదని విమర్శించారు. ప్రతి కౌలు రైతుకి హామీలేని రుణం రూ.2 లక్షలు ఇవ్వాలని ఆర్బిఐ ఆదేశాలు జారీ చేసినా కూటమి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని మండిపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాలను కౌలు రైతులు ఇచ్చినట్లుగా చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ- పంటలో నమోదు చేసుకోక పోవడంతో వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పంట నష్టపోయిన కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని దీనివలన ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎటువంటి వివక్షత చూపించకుండా కౌలుదారులకు సహకారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అన్ని వామపక్ష కౌలు రైతు సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో అనేక ఇబ్బందులు సృష్టిస్తుందని దీనివలన ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళికలో కౌలు రైతులకు హామీలేని రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహారాష్ట్ర, ఒరిస్సా,తో పాటు ఇతర రాష్ట్రాలలో కౌలు రైతులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అన్ని పథకాలు వర్తింప చేస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టమైన సమగ్ర విధానం రూపొందించి కౌలు రైలుతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కౌలు రైతుల సమస్యల పరిష్కారంలో సిపిఐ పూర్తి సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి (అన్నే భవన్) శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని డిమాండ్ చేసి నేడు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది కౌలు రైతులు ఉండగా కేవలం 6 లక్షల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు జారీ చేశారని దీనివలన కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయినప్పుడు నిబంధనలు సడలించి పంటల భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కౌలు రైతు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ చర్చ-గోష్టిలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు తక్కిళ్ళ పాటి ప్రసాదరావు, కాట్రు వెంకట్రామయ్య, బోడి గడ్డ ఏసు పాదం,ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు,పి. కిషోర్, బి.కే.యం. యు.,నాయకులు బుగ్గల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు గేదెల నాగేశ్వరరావ పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది

### ఎమ్మెల్యే బడేటి చంటి




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఔత్సాహికులైన యువ పారిశ్రామిక వేత్తలను అన్నివిధాలా ప్రోత్సహిస్తూ, పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎదురైన సవాళ్ళన్నీ అధిగమించి సమున్నత లక్ష్యం దిశగా కూటమి ప్రభుత్వం కీలకమైన అడుగు వేసిందని ఆయన వెల్లడించారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద ఏపి ఎమ్ఎస్ఎమ్ఈ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0లో భాగంగా 2.2 ఎకరాల్లో సుమారు 14కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటుచేయనున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ - పారిశ్రామిక వాడ నిర్మాణ పనులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులను ఏర్పాటు చేసి పరిశ్రమలను ప్రోత్సహించాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు హేలాపురిలో కూడా దీని ఏర్పాటుకు బీజం పడింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో ఎమ్ఎస్ఎమ్ఈకి శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు స్వశక్తితో స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన అవకాశాలను కూటమి ప్రభుత్వం పుష్కలంగా కల్పిస్తోందని చెప్పారు. వాటన్నింటినీ ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా హేలాపురి నగరంలోని నడిబొడ్డులో పార్క్ ఏర్పాటుకు అనువైన స్థలం లభించడం అదృష్టమన్న ఆయన ఇక్కడ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశించిన స్థాయిలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఎమ్ఎస్ఎమ్ఈల ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రవాణా సౌకర్యం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏపిఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి. సాల్మన్‌రాజు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, తహశీల్దార్ గాయత్రీ దేవి, మరియు వివిధ హోదాలలో ఉన్న ప్రభుత్వ అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో అష్టోత్తర కలశ శోభాయాత్ర.



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గ్రామపురవీధులలో ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి.. 108 కళాశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ యొక్క కలశానికి పవిత్ర జలాలను తీసుకొచ్చి, కలశాలను నింపి యాత్రని చేసినారు. ఈ కలశ యాత్రలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోలా ధర్మరాజు, ట్రెజరర్ కక్కిరాల అప్పారావు, కొప్పుల అన్నవరం, అర్చకులు కస్తూరి చిరంజీవి, బొంతు నాగరాజు స్వామి,, గంధం నాగేశ్వరరావు, చిర్రి నాగరాజు, ఆనంద నాయుడు, అంజి, తదితరులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలుష యాత్ర అనంతరం కలుశానికి పూజలు అభిషేకాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా వాలీసుగ్రీవ గట్టు మంగళవారం ఉత్సవం

### 2 వేల మందికి అఖండ అన్నసమారాధన






ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

మండల కేంద్రానికి సమీపంలోని పాతూరు శివారు వాలీసుగ్రీవుల గట్టు కార్తీకమాస మూడో మంగళవారం ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి . మంగళవారం ఉదయం గట్టుపై తారాదేవి, గరుత్మంతుడికి పీఎస్ఎల్ ఆచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు. భక్తులు కొండపైన తారాదేవి, గరుత్మంతుడు, ద్వారపాలకుల విగ్రహాలు, రాముల వారి పాదాలకు... గట్టు కింద వాలీ, సుగ్రీవులకు పూజలు నిర్వహించారు. ఒక దశలో పాతూరు నుంచి గట్టు వరకు దారిపొడవునా భక్తులు భారీగా పోటెత్తారు. పాతూరు భక్తసమాజం ఆధ్వర్యంలో గట్టు కింద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కామవరపుకోట, పాతూరు, కొత్తూరు, రామన్నపాలెం, ఆడమిల్లి, తాడిచర్ల, అంకాలంపాడు జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి గ్రామల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. 2200 మందికి రకరకాల ఆహార పదార్థాలతో అఖండ అన్నసమారాధన నిర్వహించినట్టు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు.

అధ్యంతం ప్రతి భక్తులకి భక్తురాలికి అమ్మవారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గట్టు పైన అమ్మవారిని దర్శించుకోవడానికి రహదారి బాగు చేయడంతో భక్తులకు సులవతరమైంది. రానున్న యాడాది మెట్లు మార్గం ఏర్పాటు చేయాలని పలువురు భక్తులు కోరారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం

-పోస్టర్ ఆవిష్కరించిన జంగారెడ్డిగూడెం మండల మరియు టౌన్ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

ఈనెల 12 అనగా రేపు వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం పేరుతో చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు నిర్వహించ నున్నట్టు వెల్లడించారు అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని వివరించారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమును జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర టౌన్ అధ్యక్షులు కర్పూరం గుప్తా యువ నాయకులు సత్య ఆదిత్య ముప్పిడి వీరాంజనేయులు కనికల్ల ప్రసాద్ కుక్కల ధర్మరాజు భావన ఋషి పల్ల రమణ శ్యామ్ చిప్పాడ వెంకన్న రమేష్ రెడ్డి దున్న శివ వీరవల్లి సోమేశ్వర రావు కత్తి వసంత్ తదితర నాయకులు పాల్గొని పోస్టర్ రిలీజ్ చేశారు.

## నేడే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై "వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం"

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

నేడే "కోట " మండలంలో చింతలపూడి నియోజకవర్గం స్థాయి నిరసన కార్యక్రమాన్ని కామవరపుకోట ట్రావెల్స్ బంగ్లా వద్ద చేపట్టనున్నట్లు కామవరపుకోట మండల వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ రాయంకుల సత్యనారాయణ చెప్పారు. లింగపాలెం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు, చింతలపూడి మండలం నుండి, జంగారెడ్డిగూడెం మండలం నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లు అని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్సిపి ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గం వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది.ఉదయం 10:00 గంటలకు కామవరపుకోట మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నారు.అనంతరం స్థానిక అధికారులకు వినతి పత్రాలు అందజేయటం జరుగుతుందని ఆయన చెప్పారు .



ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి



బుధవారం 12 ,నవంబర్ 2025

భారత దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు

# జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

భారత దేశంలో విద్య అభి వృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా విశేషమైన సేవలు అందించారని ఏవో కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జనాబ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 138 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మైనారిటీ సంక్షేమ దినోత్సవం జాతీయ విద్యా దినోత్సవం 2025 , మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జన్మదిన వేడుకలు ఒకే సమయంలో నిర్వహించుకోవడం మైనారిటీ జాతి గర్వించదగ్గ పరిణామన్నారు నవంబర్ 11 న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవా న్ని జరుపుకుంటార న్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ నవంబరు 11 న 1888లో మక్కాలో జన్మిం చారన్నారు. సిపాయి తిరు గుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరవడ్డాడన్నారు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వచ్చాడని. అజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించేవాడన్నారు. ఆయన విద్య ఇంట్లో సాగిందని. తొలుతగా దేశ సుభిక్షం కోసం పలువురు మైనారిటీ పాస్టర్లు గురువులు ప్రార్థనలు నిర్వహించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి మరియు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి ట్యూషన్ ఫీజులు గ్రాంట్ ఇన్ ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారన్నారు . స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారన్నారు. అజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టాడన్నారు.1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో అల్ హిలాల్ వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారన్నారు. విద్యావ్యాప్తికి ఎనలేని సేవలు అందించి భారత రత్న అవార్డును పొందారన్నారు. అజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను ప్రారంభించాడన్నారు. మౌలానా అజాద్, గాంధీజీ ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడన్నారు. అయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారన్నారు. మైనారిటీ వెల్ఫేర్ రాష్ట్ర సభ్యులు హాజీ ముకరామ్ హుస్సేన్ ప్రసంగిస్తూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1940 లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ వదవిలో ఉన్నాడన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణో ధ్యమం, ఉప్పు సత్యా గ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడన్నారు. మౌలానా అబుల్ కలాం అంజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరన్నారు. ఆయన ప్రఖ్యాత వండితుడు, కవి. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా సేవలు అందించారన్నారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చిందన్నారు. అంతేకాదు అయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయన్నారు. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాల యం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయన్నారు. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్స వంగా నిర్ణయించిందన్నారు స్వాతంత్ర్య సమర యో ధుడిగా, పోరాటాలు చేశారన్నారు. ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర భాషలలో మంచి ప్రావీణ్యత సంపాదించాడన్నారు. స్వయంగా సాహితీ వేత్త అయిన ఆయన ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశాడన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ వటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశాడన్నారు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారన్నారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను. అందించే అలోచనను ఆయనే ముందుకు తెచ్చాడు. అలాగే. "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మ హక్కుగా వరిగణించాలన్నారు, లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరనీ భావించారన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ మాట్లాడుతూ అడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చాడన్నారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వ విద్యాలయ గ్రాంట్ కమిషన్ యుజిసిని విద్యా మంత్రిత్వ శాఖ 1953 లో స్థాపించిందన్నారు. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ స్థాపించబడిందన్నారు ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి,ఈ ఇనిస్టిట్యూట్ స్థావనతో దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు వరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారిందన్నారు. 1992లో భారత ప్రభుత్వం ఆయన కు భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు ఈ కార్యక్రమంలో కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు మహ మ్మద్ బషీర్ హుస్సేన్, నాయకులు మీరాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




జగ్గంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి గోదావరి నుండి శుద్ధి చేసిన మంచి నీళ్లు అందించేందుకు ముఖ్యమంత్రికి నివేదిక అందిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట

ప్రతిక్షణం జగ్గంపేట ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్న జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ . జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి గోదావరి నుండి శుద్ధిచేసిన మంచినీళ్లు ప్రతి ఒక్కరికి ఫిల్టర్ వాటర్ అందించాలని ఒక నివేదిక తయారు చేసుకుని అమరావతిలోని సచివాలయ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ నివేదిక అందించారు. వెంటనే చంద్రబాబు నాయుడు ఆ నివేదిక అంతా పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియతో కలిసి లక్ష్మీనరసింహస్వామి ప్రతిమను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు.

## గ్రామీణ విలేకరులకు పునఃశ్చరణ తరగతులు

ప్రజా భూమి ప్రతినిధి – పాడేరు

అల్లూరి సీతారామరాజు జిల్లా "చింతపల్లి" ఎం.పి.డి.ఒ కార్యాలయ హాల్ లో సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 15 16 తేదీలలో గ్రామీణ విలేకరులకు పునఃశ్చరణ తరగతులు సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు పునశ్చరణతరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.తొలి రోజు నవంబర్ 15 ఉదయం విశాఖపట్నం నుండి వెలువడే "లీడర్" దిన పత్రిక ఎడిటర్ రమణ మూర్తి "పరిశోధనాత్మక జర్నలిజం" అనే అంశం పై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తరగతుల్లో "క్రైం వార్తల్లో మెళుకువలు" అంశం పై ఆంధ్రా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బాబీవర్ధన్ ప్రసంగిస్తారు. అనంతరం "భారత రాజ్యాంగం – పత్రికా చట్టాలు అంశం పై ఎం. శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తారు. రెండవరోజు "గిరిజన చట్టాలు – రిపోర్టింగ్ " అంశంపై సీనియర్ జర్నలిస్టు, కాలమిస్ట్ గంజివరపు శ్రీనివాస రావు ప్రసంగిస్తారు. అనంతరం "పత్రికా భాష" అంశం పై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి. రామా రావు ప్రసంగిస్తారు. అనంతరం కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) అంశం పై సీనియర్ జర్నలిస్ట్ విజయకుమార్ కుర్రా ప్రసంగిస్తారు. సీనియర్ జర్నలిస్ట్ డి. సోమ సుందర్ "జర్నలిజం–నైతిక విలువలు " అంశంపై ప్రసంగిస్తారు. అనంతరం ముగింపు సమావేశం, పునశ్చరణ తరగతుల్లో పాల్గొన్న జర్నలిస్టులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని సురేష్ కుమార్ తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు నిత్యవసరాలు, దుస్తులు, నగదు వితరణ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణమ్మ వారి ఇల్లు పూర్తిగా దగ్ధమైనవి. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధిత కుటుంబాలకు మంగళవారం విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ టేకులబోరు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అయమ్మలు వారి వంతు సహాయంగా బియ్యం, కందిపప్పు, నూనె బాటిల్, సబ్బులు, కూరగాయలు మొదలైన నిత్యవసర సరుకులు, దుస్తులు, నగదును మంగళవారం పంపిణీ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 3157 రూపాయలు మొత్తం 6314 ఆర్థిక సహాయంను అందించారు.


## చోరికి గురైన సెల్ ఫోన్లను తిరిగి ఇచ్చిన రావులపాలెం టౌన్ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల అప్రమత్తతో వ్యవహరించి ఫోన్లు పోగొట్టుకొన్న బాధితులకు 11 మొబైళ్లు తిరిగి ఇచ్చారు. ఇదే విషయమై టౌన్ సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆస్తి రక్షణలో పోలీసులు నిబద్ధతతో వ్యవహరించాల్సిన సేవా ధర్మాన్ని మరోసారి నిలబెట్టుకున్నారన్నారు . పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గత కొంతకాలంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను శ్రమించి ఆధునిక పద్ధతిలో టెక్నాలజీ ఉపయోగించి ట్రేస్ చేసిన పోలీసులు, వాటిని అసలైన యజమానులకు తిరిగి అందించారు. మంగళవారం రావులపాలెం టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సిఐ శేఖర్‌బాబు రూ. 4 లక్షల 20 వేల విలువ గల 11 మొబైల్ ఫోన్లను యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మొబైళ్లు దొరకడం ఊహించలేదని, పోలీసులు తనిఖీలు చేపట్టి తిరిగి అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఏ ప్రాంతంలో ఫోన్ తప్పిపోయినా వెంటనే ఆ పరిధిలోని పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మొబైల్ ట్రేసింగ్ పద్ధతుల ద్వారా ఫోన్లను కనుగొనడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఫోన్ దొరికిన తర్వాత తప్పుడు ఉపయోగాలు, ఆర్థిక మోసాలు జరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తుచేసి, ఇలాంటి సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు, చోరీల నియంత్రణలో ప్రజలు సహకరిస్తే మరింత సమర్థవంతంగా పనిచేయగలమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. రావులపాలెం పోలీసులు పోగొట్టుకొన్న ఫోన్లు ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## మామిడికుదురు మండలంలో మొదలయిన వరి కోతలు



ప్రజాభూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలం గెద్దాడ గ్రామంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. రైతులు ఒకవైపు కోతలు కోసుకుంటూనే మరోవైపు వాతావరణం చూసి ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు తగు జాగ్రత్తలు మరియు సూచనలు చేస్తున్నారు.

## హాసన్ బాధలో స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపిడిఓ ఎం.శివ ప్రసాద్ విచ్చేసి గ్రామస్థులకు స్వామిత్వపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ప్రతీ గ్రామాలతో పాటు హసన్ బాద గ్రామంలో స్వామిత్వ సర్వే జరిగిందని సర్వేలో ఏమైనా లోపాలుంటే సరి చేసుకొనుటకు ఈ గ్రామసభ నిర్వహించామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సర్వే ద్వారా గ్రామకంఠంలో ఉన్న నివేశిత స్థలంలో ఉన్న భూమికి పి.పి.ఎం.నెంబర్ ఇస్తారని ఇది మీ ఆస్తికి భవిష్యత్లో రక్షణగా ఉంటుందని సర్పంచ్ గ్రామస్థులకు తెలిజేసారు.ప్రధాని మోడీ అవాజ్ యోజన పథకంలో నూతన ఇళ్లు నిర్మించదలచిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు, గ్రామ ఉప సర్పంచ్ నీలం భవానీ,వార్డు సభ్యులు చోడిశెట్టి పాండు రంగారావు,గొల్ల పళ్ళపద్మ రాజు, పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ, అంగన్వాడీ,డ్వాక్రా, ఆరోగ్య సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలామ్ స్కూల్లో ఘనంగా మెగా సైన్స్ ఎగ్జిబిషన్



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

స్తానిక విఆర్‌పురం లోని అబ్దుల్ కలామ్ స్కూల్లో భారీ స్థాయిలో ప్రథమ సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ లో చంద్రయాన్ వర్కింగ్ మోడల్, వైర్ బజ్ గేమ్, అగ్ని పర్వతాలు, జల విద్యుత్ కేంద్రం, సౌర కుటుంబం, క్లోత్స్ రకాలు, ఫుడ్ రకాలు, ఇళ్లు రకాలు, ఔషధ మొక్కలు, స్టేట్స్ అండ్ కాపిటల్స్ మాచింగ్, షేప్స్, సీతా కోక చిలుక జీవిత చరిత్ర, విత్తనాలు మొలకెత్తే విధానం, తూనికలు కొలతలు, చేతి వృత్తుల వేషధారణ గా రైతు, వడ్రంగి, కుమ్మరి, మిఠాయి దుకాణం, అలాగే డాక్టర్, నర్స్, టీచర్, పోలీస్ ల వేషధారణలు అదే విధంగా మన దేశంలో ఉన్న రాష్ట్రాల వారీగా సాంప్రదాయ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ కి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖాధికారి వి.వి లక్ష్మీ నారాయణ, గ్రామ పెద్దలు మాజీ జడ్పీటీసీ ముత్యాల. రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా.నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల.సాయికృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యాల.రాంబాబు, సయ్యద్.సర్ఫరాజ్, పాయం.రామారావు, ముత్యాల సిద్దు, విలేఖరుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, కరెస్పాండెంట్ సాదత్, ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు రమ్య, లహరి, అశ్విని, మీనా, సుధా రాణి, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక అభివృద్ధి ఆర్థిక వ్యవస్థ పురోగతికి బ్యాంకర్లు పాటుపడాలి

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

యువతలో ఆత్మవిశ్వాసం పెంచడం, స్వావలంబన కోసం ప్రేరేపించడం వంటి శిక్షణలో ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసు కుని గ్రామీణ ఆర్థికాభివృద్ధి ఆర్థిక వ్యవస్థ పురోగతికి బ్యాంకర్లు పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎర్రమిల్లి వారి వీధిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుద్యోగ యువత 18–45 ఏళ్ల వయస్సుకు ఉచిత, వసతి, భోజనం లాంటి సదుపాయాలతో సహా నైపుణ్య శిక్షణలు పూర్తి స్థాయిలో అందించి తదుపరి బ్యాంకు రుణాలు పరపతితో జీవనోపాదుల ను పెంపొందించాలన్నారు. యువతలో స్వయం ఉపాధికి అనువైన వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం, ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జవసత్వా లు తీసుకురావాలన్నారు. ఉదాహరణకు వీడియో ఎడిటింగ్, ఫోటోగ్రఫీ, సెల్‌ఫోన్ మరమ్మతులు, బ్యూటిషియన్ కోర్సులు, మొబైల్ రిపేర్, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్, జూట్ బ్యాగుల తయారీ, మగ్గం వంటి కుటీర పరిశ్రమలు స్థాపనకు బ్యాంకర్లు పాటు పడాలన్నారు.శిక్షణ అనంతరం అభ్యర్థులకు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు బ్యాంకు రుణ సౌకర్యాలు కల్పిస్తూ మానిటరింగ్ చేస్తూ జీవన ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు.

యువతలో ఆత్మవిశ్వాసం పెంచడం, స్వావలంబన కోసం ప్రేరేపించడం గ్రామీణ ఆర్థికాభివృద్ధి పురోగమించేలా దోహదపడాలన్నారు.శిక్షణ ద్వారా విద్యార్హత లేకపోయిన కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామీణ పేదరిక నిర్మూలన మరియు నిరుద్యోగ సమ స్యలను పరిష్కరించాలన్నారు.శిక్షణ తర్వాత కనీసం రెండు సంవత్సరాల పాటు మైక్రో ఎంటర్ప్రైజ్ స్థిరీక రణకు మద్దతు, బ్యాంకు రుణ ప్రక్రియలలో సహా యం అందించాలన్నారు.ఈ సంస్థ గ్రామీణ ప్రాంతా ల్లో యువతకు స్వయం ఉపాధి దిశగా దారితీసే ప్రధాన వేదికగా పనిచేస్తూ, వివిధ వృత్తులపై ప్రాక్టికల్ శిక్షణలతో వారి జీవనోపాదులు పెంపుదలకు పాటుపడాలన్నారు. మహిళలు యువత యొక్క శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడి సుస్థిర జీవనోపాదులు పొందాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ బి జి ఆర్ నాయుడు సెంటర్ డైరెక్టర్ రమ్య నాబార్డ్ డీడీఎం స్వామి నాయుడు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవ వర్మ మెప్మా పీడీ డిఆర్డిఏ డిపిఎం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఆర్ చేసి గర్భిణి ప్రాణం కాపాడిన హెల్త్ అసిస్టెంట్

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



మండల పరిధిలోని వెంకంపాలెం గ్రామంలో మంగళవారం బంధం. కన్నమ్మ అనే గర్భవతి అయిన మహిళ కళ్లు తిరిగి పడిపోవటంతో, సమాచారం అందుకున్న హెల్త్ అసిస్టెంట్ కారం. రత్తయ్య ఆకడకు వెళ్లి చూసి వెంటనే ఆమెకు సి పి ఆర్ చేసి స్పృహలోకి వచ్చేలా చేసి ప్రాణం కాపాడి, వెంటనే ఆమెను రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ రత్తయ్య మాట్లాడుతూ ఆమె గర్భవతి ఐదవ నెల అని ఆన్ కాన్సెస్ ఉందని, కేరోటిడ్ పల్స్ మరియు కేరోటిడ్ నాడి, శ్వాస ఆగిపోయిందనీ, నేను వెంటనే సి పి ఆర్, మౌత్ టూ మౌత్ బ్రీతింగ్ చేసి ఆమె ప్రాణాన్ని కాపాడననీ, నేను ధైర్యముగా ఉండి గోల్డెన్ హావర్లో రేఖపల్లి పి హెచ్ సీ లో అడ్మిట్ చేసానని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ అత్తయ్య ధైర్యంగా ఆమెకు సిపిఆర్ చేసి ప్రాణం కాపాడటం పట్ల మండల ప్రజలు అభినందించారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 12 నవంబర్ 2025


## హైకోర్టు న్యాయమూర్తి రఘునందన్ రావును కలిసిన "పురం" న్యాయవాదులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్ రావు మంగళవారం అమరావతిలో హిందూపురం న్యాయవాదులు కలిశారు. హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో న్యాయవాదులు ఇందాద్, శివశంకర్, కృష్ణమూర్తి లు జస్టిస్ రఘునందన్ రావు ను కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రధానంగా జూనియర్ సివిల్ జడ్జి గత మార్చి నుండి లేకపోవడంతో కక్షిదారులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనికి తోడు పాత జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక న్యాయస్థానం భవన సముదాయాలను కూల్చివేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రస్తుతం రెండు ప్రాంతాల్లో న్యాయస్థానాల నిర్వహణ జరుగుతోందని, దీనివల్ల అనేక సమస్యలు చోటు చేసుకున్నట్లు తెలిపారు. దీనికి తోడు బ్రిటిష్ కాలం నాటి భవన సముదాయంలో గతంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం నిర్వహణ జరిగేదని, ఆ భవన సముదాయానికి మార్పులు చేర్పులు చేసి స్మారక చిహ్నంగా కొనసాగేలా సహకరించాలని కోరినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప వివరించారు.

## మహిళా సదస్సును విజయవంతం చేయండి

### -కరపత్రాలను విడుదల చేసిన మహిళలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15 విజయవాడలో జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మహిళా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మంగళవారం అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 15వ తేదీన విజయవాడ అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ లో ఈ మహిళా సదస్సు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్రంలో దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు ప్రతిరోజు ఏదో ఒకచోట అత్యాచారం జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని, ఇలాంటి ఘటనలపై పోరాడేందుకే కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం మహిళా విభాగం ఏర్పాటు చేసుకొని ఉద్యమాలకు పూనుకున్నట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులు, దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై మహిళా సదస్సులు చర్చించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సరస్వతి, లక్ష్మీదేవి, రత్నమ్మ, అంజలి, సునీతమ్మ, పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని సప్తగిరి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం వాలంటీర్లు శ్రమదానం నిర్వహించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని మణే సముద్రంలో క్లీన్ అండ్ గ్రీన్లో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల, దేవాలయం తదితర ప్రాంతాల్లో వాలంటీర్లు శ్రమదానం నిర్వహించిపరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగాసప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ రెడ్డి, పరిపాలన అధికారి బి. గంగిరెడ్డి మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. దీని ద్వారా వ్యాధులు నుండి రక్షించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కేశవరెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ మండలంలోని సానేవారిపల్లి గ్రామంలో పశువుల గర్భకోశ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్య నిపుణులు పశువులకు ఉచితంగా చికిత్సలు అందించడంతో పాటు మందులను పంపిణీ చేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి డా.వెంకటేశులు మాట్లాడుతూ... రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో రూ.500 విలువచేసే లింగ నిర్ధారిత వీర్యాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాలో పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. రైతులు దీన్ని



వినియోగించుకొని మేలుజాతి, అధిక పాల దిగుబడి ఇచ్చే పెయ్య దూడలను పొందవచ్చు అన్నారు. ఈ వీర్యంతో 90 శాతం ఫిమేల్ దూడలు పుట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. పశువైద్య సహాయ శస్త్రచికిత్సల నిపుణుడు డా.శ్రీకాంత్ మాట్లాడుతూ... పశువులలో గర్భకోశ వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు, సమతుల్య పోషణ, పచ్చిమేత, సమీకృత దాణా ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిబిరంలో సుమారు 60 పశువులను పరీక్షించి, రైతులకు రూ.20 వేల విలువైన మందులను ఉచితంగా అందజేసినట్లు ముదిగుబ్బ పశువైద్యాధికారి డా. రామేశ్వరరావు తెలిపారు. అనంతరం దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పాడి రైతులు, పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

- పెండింగ్‌లో ఉన్న రూ. 6400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- మెడికల్ కళాశాలలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ బహిరంగ సభలో నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా 21వ రోజు హిందూపురం పట్టణంలో చర్చి మైదానంలో మంగళవారం విద్యార్థులతో బహిరంగ సభ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు వేమయ్య యాదవ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలరాజు, నాసర్ జీ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బండి చలపతి, షాబీర్ భాష, ఫణీంద్ర, నాగభూషణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కుమార్, మస్తాన్, రాష్ట్ర మహిళా నాయకురాలు హారిక, మౌనిక, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవ్, యశ్వంత్, ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు అమర్నాథ్, కార్తీక్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్ తీసుకువచ్చామని గొప్పలు చెబుతోందని, అయితే మారుమూల ప్రాంతమైన పార్వతీపురంలో విద్యార్థులకు నీళ్లు లేక చనిపోతున్నప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107, 108 జీవోలు




తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టి యువగళం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తామని, పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ప్రస్తుతం వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటు కరణ చేస్తున్నారని మండిపడ్డారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ రూ.6400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గతంలో 4,500 పాఠశాలలు మూత పడ్డాయని, వాటిని వెంటనే పున ప్రారంభించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల బస్సుజాత ముగిసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల లోకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాత నాయకులు అభి, చరణ్ శ్రీ, అరవింద్, తేజ, గౌరీ శంకర్, చరణ్ సాయి, యశ్వంత్, కార్తీక్, అశోక్, లోకేష్, యాలాద్రి, కిరణ్, గణేష్, ఖలీమ్, అశోక్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు

### - కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్





ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా.జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వారి 138వ జన్మదిన వేడుకలను, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మొదటి విద్యా శాఖ మంత్రిగా ఆయన పని చేశారని, ఆజాద్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులందరూ చదువుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన టీచర్లను ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రశంసా పాత్రలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం పెద్దలు షకీల్ షఫీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రైతులకు సరైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశం



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

జిల్లాలోని రైతులు నష్టపోకుండా సరైన పరిహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 11 మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కనేకల్, బొమ్మనహాల్, ఉరవకొండ, కూడేరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, ఎల్లనూరు, రాయదుర్గం, డి.హీరేహాల్ మండలాల్లో ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. పునరుత్పాదక ఇంధన జోన్ నుంచి విద్యుత్తును తరలించడానికి అనంతపురం-కడప ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం జరుగుతోందని, ఇందులో భూములు కోల్పోతున్న ప్రాంతానికి పరిహారం నిర్ణయించేందుకు సమావేశం నిర్వహించామన్నారు. ఎల్లనూరు, పుట్లూరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, తదితర మండలాల్లో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా ఉన్నాయని, రైతులు నష్టపోకుండా సరైన పరిహారం అందించేందుకు కంపెనీ ప్రతినిధులు, ఆయా మండలాల తహసీల్దారులు సమన్వయం చేసుకొని సర్వే చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ సురేష్, ఆయా మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల ఘటన నేపథ్యం.. "అనంత" జిల్లాలో హైఅలెర్ట్

- జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు
- అనుమానితులు, అనుమానిత వస్తువులు, వాహనాలు ఉంటే.. సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100/112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచన

ప్రజాభూమి, అనంతపురము



ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో అనంతపురం జిల్లాలో పోలీసు శాఖ హైలైట్ ప్రకటించింది. ప్రజల భద్రతే లక్ష్యంగా ముందస్తు జాగ్రత్తలను పోలీసులు చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు.. జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమై విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఆలయాలు, రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, వాణిజ్య కేంద్రాలు, రద్దీ ప్రాంతాలు వంటి ప్రదేశాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. హెూంగార్డులు, కానిస్టేబుళ్ల నుండి డీఎస్పీల వరకు తనిఖీలలో పాల్గొని క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నారు. రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫారాలు, బస్టాండ్లు, లాడ్జిలు, షాపింగ్ కేంద్రాలు, పార్శిల్ కార్యాలయాల వద్ద బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో చెకింగులు నిర్వహించారు. జిల్లా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు కట్టుదిట్టం చేశారు. అనుమానాస్పదవాహనాలు, వదిలివేయబడిన వస్తువులు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఈగా ఉంచారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, ఏవైనా అనుమానిత వస్తువులు, లేదా వాహనాలను గమనించిన వెంటనే ప్రజలు తమ సమీప పోలీస్ స్టేషన్ కు, లేదా డయల్ 100, లేక 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఎస్టీయూ ఏపి రాష్ట్ర కౌన్సిలర్ గా అంగడి నాగేంద్ర ఎన్నిక

## -పాఠశాలల బలోపేతంలో ఎస్ టి యు కడప జిల్లా శాఖ పక్షాన కృషి చేస్తాం

ప్రజాభూమి,పులివెందుల



ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ ఏపి 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాఠశాలల బలోపేతంలో ఎస్ టి యు కడప జిల్లా శాఖ పక్షాన కృషి చేస్తాం అని ఎస్టీయూ ఏపి రాష్ట్ర కౌన్సిలర్ అంగడి నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేంపల్లిలోని స్థానిక ఎస్ ఎన్ అర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ ఏపి 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం లో పులివెందుల రీజియన్ నుంచి రాష్ట్ర కౌన్సిలర్ లుగా అంగడి నాగేంద్ర ,జడ్పి హెచ్ ఎస్ అచ్చువెల్లి ఎస్ దాదాపీర్ ,ఎమ్ పి పి ఎస్ వేముల, కె విజయభాస్కర్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ బలపనూరు నుంచి ఎన్నుకొన్నారు. జిల్లా శాఖలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఆలూరు ముని బాబు, జిల్లా ఆదణపు ప్రధాన కార్యదర్శిగా బి,వి మహేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యదర్శిగా జి మల్లేష్ ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ శ్రీధర్ రావు లు ఎన్నికయ్యారు. రీజనల్ కన్వీనర్, కో కన్వీనర్ లు గా ఐ శివ శంకర్ రెడ్డి, బి సూర్యనారాయణ రెడ్డి, మైనారిటీ కమిటీ కన్వీనర్ గా పి ఆలీ బాబు, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా వి సూర్యచంద్రారెడ్డి, మహిళా కమిటీ కన్వీనర్ గా ఎల్ సుగుణమ్మ, క్రీడలు ఆటల కమిటీ కన్వీనర్ గా కే బాలచంద్రారెడ్డి, పబ్లిసిటీ కమిటీ కన్వీనర్ గా ఎస్ శ్యాం కుమార్ రెడ్డి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా జీవి గోపాల్ రెడ్డి, సోషల్ సర్వీస్ కమిటీ కన్వీనర్ గా జె నాగయ్య, అకడమిక్ కమిటీ కన్వీనర్ గా ఏ కృష్ణమూర్తి రెడ్డి, డైరీ క్యాలెండర్ కమిటీ కన్వీనర్ గా బి నాగరంగేశ్వర్ రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పాఠశాలల బలోపేతంలో ఎస్ టి యు కడప జిల్లా శాఖ పక్షాన కృషి చేస్తామని పులివెందుల రీజియన్ నుంచి ఎన్నికైన ఎస్ టి యు నాయకులు తెలిపారు.

# ఇళ్లేని వారు పీఎంఏవై పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలి - టీడీపీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల పరిధిలో ఇళ్లేని కుటుంబాలు ప్రధాని ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం ద్వారా ఇంటి కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పిస్తూ ఈ నెల నవంబర్ 30వ తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఇచ్చిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇళ్లేని కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు అదేవిధంగా, స్మార్ట్ రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కె-వై-సి (ఈ బికేవైసీ) పూర్తి చేయాలని గఫార్ రహిమాన్ తెలిపారు. వేలిముద్ర ద్వారా కార్డుదారుని ధృవీకరించే ఈ ప్రక్రియ నకిలీ రేషన్ కార్డులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని అన్నారు. గ్రామ సచివాలయాల్లో గానీ, రేషన్ డీలర్ల వద్ద గానీ ఈకెవైసి సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు అలాగే, 'తల్లికి వందనం' పథకంలో కొంతమంది అర్హులైన తల్లులకు డబ్బులు జమ కాలేదని ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. అందువల్ల అన్ని అర్హతలు ఉన్నా డబ్బు పడని తల్లులు తమ బ్యాంక్ ఖాతా వివరాలను సరిచేసుకోవాలని ఆయన సూచించారు. ఆధార్ నంబర్ బ్యాంక్ ఖాతాకు లింక్ అయి ఉండాలని, బ్యాంక్ ఖాతా నంబర్ లేదా ఐఎఫ్ఎస్సి కోడ్ మారినట్లయితే వెంటనే సంబంధిత బ్యాంకు శాఖను లేదా గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు ప్రభుత్వం నవంబర్ 13, 2025 వరకు ఖాతా వివరాలను అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన తల్లులు వినియోగించుకోవాలని గఫార్ రహిమాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగరంగ వైభవంగా స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ప్రమాణ స్వీకారం





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా / దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ – డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది కడప జిల్లా సిదవటం మండలం వన్ మాధవరానికి చెందిన డాక్టర్ నాగూరు వీరభద్రుడు ఈ సందర్భంగా కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ కె. నాగుల్ మీరాతో పాటు డాక్టర్ నాగూరు వీరభద్రుడు సహా మొత్తం 15 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు కార్యక్రమం టిడిపి నాయకులు, వారి కుటుంబ సభ్యులు, అభిమానుల కేరింతల మధ్య కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు, మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ షరీఫ్, విజయవాడ వెస్ట్ ఎంపీ కేశినేని చిన్ని ప్రధాన అతిథులుగా హాజరయ్యారు అలాగే సిదవటం మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు గారి కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో, ఘనతగా నిర్వహించబడింది.

# నేడు జరగబోయే ర్యాలీని విజయవంతం చేద్దాం-మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పిలుపు

ప్రజాభూమి,పులివెందుల



మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడంపై నిరసనగా వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాలు విజయవంతం చేయాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నిరసన ర్యాలీ పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రారంభమవుతుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాల ని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందని ఆయన అన్నారు. గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తం గా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా సంతకాలు చేసి మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఈ నిరసన ర్యాలీకి పులివెందుల నియోజకవర్గం లోని వైకాపా నాయకులు, కార్యకర్తలు , ప్రజలు స్వచ్ఛందంగాపెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సి పల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి,చవ్వా దుష్యంత్ రెడ్డి లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప దార్శనికుడు -పీసీసీ సభ్యులు అన్వర్ ..



ప్రజాభూమి పోరుమామిళ్ల :

భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు స్వతంత్ర భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప దార్శనికుడని ఆయన జీవితం యావత్ భారత జాతికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు అన్వర్ కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణం లోని అన్వర్‌బిఉలుం మదరసాలో నిర్వహించిన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, ప్రసంగించారు. భారత దేశ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చిన గొప్ప విద్యావేత్త అబుల్ కలాం ఆజాద్ అని స్వాతంత్రం కోసం అనేక ఉద్యమాలు చేసి స్వాతంత్ర సముపార్జనలో కీలకమైన పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు షరీఫ్, దర్వేష్, హుస్సేన్ పీరా, మదారసా నిర్వాహకులు మౌలానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై దాడి చేయడం హేయమైన చర్య - జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్



ప్రజాభూమి ఒంటిమిట్ట:

విద్యార్థులపై ఉపాధ్యాయులు లేదా పాఠశాల నిర్వాహకులు దాడులు చేయడం హేయమైన చర్య అని అఖిల భారత విద్యార్థుల సంఘం (ఏఐఎస్ఎఫ్) కడప జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు సిద్ధవటం మండలం మాధవరం-1 పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలోని ఎస్పీ బీవీడీ ఎయిడెడ్ సబ్ హైస్కూల్ వద్ద చోటుచేసుకున్న ఘటనలో, తోటి విద్యార్థులను కలిసేందుకు వచ్చిన బెటాలియన్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి శశాంత్పై ఆ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ దాడి చేసినట్లు సమాచారం ఈ ఘటనలో విద్యార్థి గాయపడడంతో, మంగళవారం జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్ గాయపడిన విద్యార్థిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు, నిర్వాహకులు విద్యార్థులపై దాడి చేయడం చాలా దారుణం. విద్యార్థి సరదాగా స్నేహితులను కలవడానికి వచ్చాడని చెప్పినా, అతనిపై దాడి చేయడం అంగీకారయోగ్యం కాదు," అన్నారుఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా కో-కన్వీనర్లు సురేష్, ప్రసాద్, విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌తో ప్రజలు పరేషాన్

## రేషన్ పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

## గతంలో జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఇంటి ఇంటికి రేషన్ పారదర్శకంగా పంపిణీ

## ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతాం:వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రేషన్ డీలర్ల రేషన్ సక్రమంగా పంపిణీ చేయలేదని,కూటమి ప్రభుత్వం రేషన్ సరఫరా పూర్తిగా డీలర్‌షిప్ ఆధారంగా మార్చడంతో అందులోనూ తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన వ్యక్తులకే డీలర్‌షిప్ లు ఇవ్వడంతో,రేషన్ పంపిణీ పేద ప్రజలకు కాకుండా అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోవడం జరుగు తోంది అని మున్సిపల్ వైకాపాఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్య క్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్ ,కౌన్సిలర్ కోడి రమణ చంద్రమౌళి లు అన్నారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్ఎస్ డి టి రమణారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో రేషన్ తో ప్రజలు పరేషాన్ చెందు తున్నారని వారన్నారు. ప్రస్తుతం వారం నుంచి 10 రోజులు ఇవ్వాల్సిన రేషన్‌ను కేవలం 2-3 రోజుల పాటే పంపిణీ చేస్తున్నారన్నారు. నెలలో రేషన్ తీసుకునేవారు 50%,60% కన్నా ఎక్కువ లేర న్నారు. రేషన్ షాప్ వద్దకు వెళితే రేషన్ లేదని చెప్పడంజరుగుతుందన్నారు. రేషన్ తూకాల్లో 2-3కిలోల తక్కువగా ఇవ్వడంజరుగుతోంది వారువివరించారు. అనేక డీలర్లు రేషన్‌ను ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారనే సమాచా రం వ్యాప్తిలో ఉంది అన్నారు. అక్రమ రేషన్ తరలింపులపై విచారణ జరపాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా రమణారెడ్డి ఈ సమస్యను ఆర్డిఓ దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, నగిరిగుట్ట మస్తాన్ వలి, కనక, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి కౌన్సిలర్లు మూలి మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ భాషా, రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం, మహి ళా కౌన్సిలర్లు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం- ప్రాణదాతలవుదాం

## -ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రక్తదానంపై ఉన్న అపోహలు విడనాడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రి నందు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ మహిళకు రక్తదానం చేసిన తదనంతరం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ, తాను ఇప్పటికీ 18 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నూతనపుంతలు తొక్కుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా రక్తానికి ప్రత్యామ్నాయం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సరి అయిన సమయానికి రక్తం లభించక ఎందరో ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుందని అటువంటి పరిస్థితుల్లో రక్తదానం ప్రాముఖ్యతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప,నష్టం కలుగజేయదనే విషయాన్ని ప్రముఖ వైద్యులు సైతం చెబుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులుగా కేవలం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాకుండా,సమాజ సేవకు సైతం మేము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. అదేవిధంగా రక్తదానంతో పాటు నేత్రదానం,అవయవదానంపై కూడా అవగాహన పెంపొందించుకొని సమాజసేవకు నేటి యువత సంసిద్ధులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓఎల్ఎఫ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది 18సార్లు రక్తదానం చేసిన రమణారెడ్డిని అభినందించారు.

# ఢిల్లీ కారు బాంబు పేలుడు పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ పేలుడు పట్ల మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే చారిత్రక ఎర్రకోటకు అతి సమీపంలో ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. దాని ధాటికి అనేక వాహనాలు బుగ్గి అయ్యాయి. తొమ్మిది నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతికాగా 24 మందికి గాయాలయ్యాయి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని వెంటనే కేంద్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి చర్యలు మల్లి పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వ దృష్టి సారించాలి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వృద్ధాశ్రమంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు




ప్రజా భూమి ఒంటిమిట్ట:

మండల పరిధిలోని కొత్త మాధవరం పంచాయతీ మృకుండాశ్రమం సమీపంలో ఉన్న శ్రీ కాశినాయన ఆనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు అలాగే సిద్దవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీకి చెందిన శంఖవరం క్రాంతి కుమార్ లక్ష్మిప్రసన్న ల గారాల పట్టి ప్రియాంషి పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వేడుకలు వృద్ధులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు అనంతరం వృద్ధులకు పండ్లు బిస్కెట్లు అన్నసంతర్పన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు చిన్నారి ప్రియాంషిని ఆశీర్వదించి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని దీవించారు. అనంతరం ఒంటిమిట్ట కోదండ రామయ్యను దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గ సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన మేడ విజయ శేఖర్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి రాజంపేట నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఈ సందర్భంగా మేడ విజయ శేఖర్ రెడ్డి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, నీటి పారుదల సదుపాయాల విస్తరణ, విద్యుత్ సరఫరా మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాల విస్తరణకు సంబంధించిన అంశాలను మంత్రివర్యులకు వివరించారు నియోజకవర్గ అభివృద్ధి పట్ల తగిన ప్రాధాన్యం ఇస్తామని, సంబంధిత శాఖలతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు సమాచారం మేడ విజయ శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా రాజంపేట ప్రజల అభ్యున్నతికోసం ప్రభుత్వం సక్రమ చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం మరో కక్ష సాధింపు చర్య చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వం మరో కక్ష సాధింపు చర్యకు పాల్పడిందని చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పొలం సర్వేనెంబర్ 1194 విస్తీర్ణం 3.00 ఎకరాలు తాతల కాలం నుండీ గత 50 సంవత్సరాలుగా అనుభవంలో ఉంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వైసీపీ మద్దతు దారుడు చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి 20 సంవత్సరాల క్రితం తన పొలంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసుకున్నాం అని చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ చెరువు పోరంబోకులో ఉంది అంటూ తాసిల్దార్ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసుల సహాయంతో స్విమ్మింగ్ పూల్ ను కూల్చి వేస్తున్న రెవెన్యూ అధికారులు హై కోర్టు స్టే చూపించడంతో రెవిన్యూ అధికారులు అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు.

## భగవద్గీత మంచి భవిష్యత్తుకు మార్గం

**-మల్లెంబాకం.మునికృష్ణారెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్త టౌన్ భగవద్గీత మంచి భవిష్యత్తుకు మార్గం చూపుతుందని సర్వకాలాయందు సర్వ సమస్యలకు పరిష్కారం భగవద్గీత మార్గం చూపుతుందని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంముని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..భగవద్గీతను ప్రతి నిత్యం ఒక సబ్జెక్టుగా చదవటం గానీ వినటం గానీ ప్రతి ఒక్కరూ చేయాలన్నారు తద్వారా జీవనశైలి విధానంలో గొప్ప మార్పు వస్తుందని ప్రతి సమస్యకు భగవద్గీత సరైన మార్గం చూపుతుందన్నారు. అనంతరం సిపిఐ ఏరియా కార్యదర్శి జనుమాల గురవయ్యకు భగవద్గీతను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, రత్నం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భద్రతా చర్యల పర్యవేక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తీ టౌన్ ఢిల్లీలో జరిగిన బాంబు దాడుల నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆలయంలోని భద్రతా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ



సిబ్బందితో మాట్లాడి భక్తుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, క్షుణ్ణమైన తనిఖీలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, లగేజ్ స్కానింగ్ మరియు అత్యవసర ప్రతిస్పందన చర్యలు వంటి అంశాల పై సూచనలు ఇచ్చారు. శ్రీకాళహస్తీ చైర్మన్ మాట్లాడుతూ..ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్క భక్తుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం అనుమతించబడదు అన్నారు. సెక్యూరిటీ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి అన్ని ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు...

## ప్రాణాలు తీస్తున్న డ్రైవర్ల నిర్లక్ష్యం

### అతివేగంగా బస్సు నడపడం
### అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడం
### ప్రజల ప్రాణాలతో చెలగాటం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం పీలేరు డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సు నంబర్ ఎపి03 టిఇ 6677 డ్రైవర్ వెంకటేష్ నాయక్, చంద్రగిరి వైపు నుండి తిరుపతి వైపుకు అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో భాగంగా ఒకరికి తీవ్ర గాయాలు మరొకరు క్షతగాతులయ్యారు. ఎం.ఆర్ పల్లి సిఐడి.చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు 10వ తరికన ఉదయం సుమారు 7.15 గంటల సమయంలో మృతుడు టి. వెంకటరెడ్డి, ఆయన సోదరుడు టి. హనుమంతుడు మహేష్ మోటార్ సైకిల్ నంబర్ ఎపి03 సియూ 0838 పై పేరూరు నుండి తొండవాడ జగనన్న కాలనీ వైపుకు వెళుతున్న సమయంలో పీలేరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నంబర్ ఎపి03 టిఇ 6677 ఢీ కొనడంతో బైక్ వెనుకన కూర్చున్న టి.వెంకటరెడ్డి తీవ్రంగా గాయపడి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం సుమారు 5.10 గంటల సమయంలో మృతి చెందారు. బైక్ నడిపిన ఆయన సోదరుడు టి. హనుమంతుడు స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. మృతుడి భార్య మహేశ్వరి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు ఆధారంగా ఎస్సై హరిత కేసు నమోదు చేసి సీఐ దేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు...

## శ్రీ కాలభైరవ నవరాత్రి ఉత్సవాలలో శ్రీ నాగ భైరవ హోమము



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర



(లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమములో భాగముగా ఏడవ రోజు 11,116 మాషచక్ర ములతో నాగ దోష, కాలసర్ప దోష నివారణ, సంతాన సిద్ధిని కలిగించే శ్రీ నాగ భైరవ హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పించిన డిఆర్ఓ

- స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్
- 138 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు
- డి ఆర్ ఓ నరసింహులు

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్: మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, గాంధీయవాది మరియు భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించాడని, స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని డి ఆర్ ఓ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఈడి హరినాథ్ రెడ్డి తో, డి ఆర్ ఓ నరసింహులు కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖ





స్వాతంత్ర్య సమరయోధులు, గాంధేయవాది మరియు భారత స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన నాయకుడని తెలిపారు. స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, ప్రాథమిక విద్యను అందరికీ అందించాలన్న దిశగా ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ నాయకత్వంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రముఖ విద్యాసంస్థల స్థాపనకు పునాదులు వేశారని పేర్కొన్నారు. అలాగే హిందూ–ముస్లిం ఐక్యతకు కృషి చేసిన లౌకికవాది, దేశ ఐక్యతకు అంకితభావంతో పనిచేసిన మహానుభావుడని అన్నారు. మౌలానా ఆజాద్ గారి స్ఫూర్తితో ముఖ్యంగా ముస్లిం మైనారిటీ పిల్లలకు విద్యను అందేలా ప్రయత్నాలు కొనసాగించాలని, బాలురతో పాటు బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఆయన సేవలను స్మరించుకుంటూ అందరికీ జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంఘ లీడర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంట్ లను వర్చువల్ గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి

- 3ఈపిఈఆర్ ఇన్నోవెంచర్ లిమిటెడ్, దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ధాన్యం ఆధారిత ఆధునిక డిస్టిలరీ
- 3ఈపిఈఆర్ ఇన్నోవెంచర్ లిమిటెడ్ ఆధునిక ఫార్మా ప్రాజెక్ట్ ద్వారా 175 మందికి పైగా ఉపాధి అవకాశం
- దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 145 మందికి పైగా ఉపాధి అవకాశం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం, 30వ భాగస్వామ్య సదస్సు సందర్భంగా 3ఈపిఈఆర్ ఇన్నోవెంచర్ లిమిటెడ్ ప్రారంభోత్సవం, దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ధాన్యం ఆధారిత ఆధునిక డిస్టిలరీ ప్లాంట్ వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన కార్యక్రమానికి తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండలం, పాలచూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవెల విజయశ్రీ, లతో కలిసి రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమాలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి సృష్టి మరియు ఆర్థిక పురోగతికి కొత్త దిశను చూపనున్నాయని, పెళ్లకూరు మండలం పాలచూర్ గ్రామంలోని ప్లాట్ నంబర్లు 53 (పార్ట్), 54 మరియు 55





వద్ద రూ.137 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 3ఈపిఈఆర్ ఇన్నోవెంచర్ లిమిటెడ్ ఆధునిక ఫార్మా సిడిఎంఓ సౌకర్యాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సంస్థ దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లకు నాణ్యమైన ఔషధ ఆవిష్కరణ, తయారీ మరియు ఉత్పత్తి అభివృద్ధి సేవలను అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 175 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభించగా, రవాణా, హోటళ్లు, లాజిస్టిక్స్ వంటి రంగాలలో పరోక్షంగా మరెన్నో ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఇది ప్రాంతీయ పారిశ్రామిక వృద్ధికి, ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుంది. పెళ్లకూరు మండలం పాలచూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 6, 9 మరియు 416 వద్ద రూ.245 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ధాన్యం ఆధారిత ఆధునిక డిస్టిలరీ ప్లాంట్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 145 మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి లభించనున్నదని. గ్రామీణాభివృద్ధి, పరిశుభ్రమైన శక్తి ఉత్పత్తి దిశగా ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది, భారతదేశ జీవ ఇంధన మిషన్‌కు ఇది కీలక మద్దతు అందిస్తుంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన స్వావలంబన దిశగా ఇది ఒక కీలక అడుగు అవుతుంది. ఈ కార్యక్రమంలో సూళ్లూరు పేట మాజీ ఎంఎల్ఏ నెలవెల సుబ్రమణ్యం, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, సూళ్ళూరు పేట ఆర్డిఓ కిరణ్మయి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, 3ఈపిఈఆర్ వైస్ ప్రెసిడెంట్ గోప్ కుమార్, దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేత 5 కొత్త స్టార్ హోటళ్లకు వర్చువల్ ప్రారంభోత్సవం

- తిరుపతిలో 5 కొత్త స్టార్ హోటళ్లకు నాంది
- కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్
- తిరుపతి ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ : నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు వేస్తూ, కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్, తిరుపతి హోటల్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. తిరుపతి జిల్లా నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్ మౌర్య, చైర్మన్, ఏపీ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ యం.సుగుణమ్మ, ఏపీ హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరి ప్రసాద్, చైర్మన్, తుడా సి. దివాకర్ రెడ్డి, డా.రమణ ప్రసాద్ ఆర్ (ప్రాంతీయ సంచాలకులు



ఏపీటీఏ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – ఏపీటీడీసీ), యం. జనార్ధన రెడ్డి జిల్లా పర్యాటక మరియు సాంస్కృతిక అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తిరుపతిలోని కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా కనిగిరిలోనే పెదఈర్లపాడులో వర్చువల్ ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ హోటల్ ?220 కోట్ల పెట్టుబడితో, 130 గదులతో, ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. తిరుపతికి వచ్చే యాత్రికులు, పర్యాటకులకు ప్రపంచ స్థాయి ఆతిథ్య సేవలు అందించనున్న ఈ ప్రాజెక్టు పర్యాటక రంగంలో కొత్త ఊపిరి నింపనుంది. ఈ కార్యక్రమానికి తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, టిడిపి నాయుకులు ఈశ్వర్ రెడ్డి, అమ్మిలినేని మధుసూదన్ నాయుడు, దొండపాటి మునిశంకర్ నాయుడు, ఆర్ సి మునికృష్ణ, చెరుకూరి మధు శేఖర్ (సింగల్ విండో అధ్యక్షుడు), కత్తి సుధా (జిల్లా యువత అధ్యక్షులు), సాయి రాయల్ (కాపు సంఘం నాయకులు), హరి రామ రెడ్డి (చిత్తూర్ పార్లమెంటు కమిటీ మెంబర్), ఖలీమ్ (మైనారిటీ నాయకులు) పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ శివయ్యకి విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



107 సంవత్సరాలు సందర్భంగా ఖాతాదారులకు శుభాకాంక్షలు శ్రీకాళహస్తి పట్టణంలో జయరామ్ రాజు వీధి బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ తరఫున రెండో లక్షల 95000 విరాళం అందజేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..460 కోట్లు బిజినెస్ డిపాజిట్లు ఖాతాదారుల అప్పులు కలిపి అమౌంటు శ్రీకాళహస్తి బ్రాంచ్లో కేకులు కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఖాతాదారులతో మేనేజరు గడిపారు ఖాతాదాలకు శుభాకాంక్షలు చెప్పారు.బ్యాంక్ అభివృద్ధికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో పని చేసే ఉద్యోగాలు సహకారం కూడా ఉందన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం వచ్చే భక్తులకు వారి సేవలు భక్తులకు సేవలు అందిస్తుంది బ్యాంకులో సిబ్బంది సహకారంతో మరిన్ని సేవలందించేందుకు ముందడుగు వేస్తామని మేనేజర్ ప్రభుత్వ ఉద్యోగస్తులకు బ్యాంకులో ఖాతా చేసుకుని లావాదేవీ చేసిన వారికి ఒక కోటి 20 లక్షలు బీమా ఏదైనా ప్రమాదం జరిగితే ఈ బీమా వర్తిస్తుందని మేనేజర్ సిబ్బంది సహకారంతో తెలియజేశారు...

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికే తలమానికం

### - జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్





ప్రజాభూమి ప్రతినిధి - కోట

మైనార్టీ సంక్షేమం మరియు జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా..గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తిరుపతి కలెక్టరేట్ ఆఫీస్ నందు డి.ఆర్.వో ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు సమావేశం. తిరుపతి జిల్లా కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ నిర్వహించారు. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఈ రోజు ఘనంగా నివాళులర్పిస్తున్నామని భారత దేశ యువత విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా శాఖ మంత్రి అయ్యే నాటికి భారత దేశంలో 12 శాతం లోపే అక్షరాస్యత ఉండేదని ఆయన విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత అక్షరాస్యతను పెంచేందుకు విశేష కృషి చేశారని చెప్పారు. రూరల్ ఏరియాలలో విద్యా వ్యవస్థను పెంపొందించేందుకు దేశ వ్యాప్తంగా యూనివర్సిటీలు కాలేజీలు స్కూల్లో ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అటువంటి మహనీయుడు జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని అలాగే ఆయన ఒక మైనార్టీలకే చెందిన వారు కాదని భారతీయులందరి వాడని తెలిపారు. డి.ఆర్.వో ను తిరుపతిలో కలిసి నియోజకవర్గం పలు సమస్యలు వివరించి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సంషుద్దీన్, మైనార్టీ నాయకులు అక్బర్ బాషా, నాయబ్ రసూల్, షేక్ మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జర్మనీ వాణిజ్య ప్రతినిధుల బృందం





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

జర్మనీలోని సాక్సోనీ రాష్ట్రానికి చెందిన 18 మంది వాణిజ్య ప్రతినిధుల బృందం శ్రీసిటీని సందర్శించింది. ఆ రాష్ట్ర వాణిజ్య, కార్మిక, ఇంధన, వాతావరణ శాఖ మంత్రి డిర్క్ పాంటర్ నేతృత్వంలో పర్యటనకు విచ్చేసిన ప్రతినిధులకు శ్రీసిటీ చైర్మన్ శ్రీని రాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రపంచస్థాయి పారిశ్రామిక మౌళిక సదుపాయాలు, విభిన్న రంగాల పరిశ్రమల ఎకోసిస్టం, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఒనగూరే వ్యూహాత్మక వ్యాపార ప్రయోజనాలను డాక్టర్ సన్నారెడ్డి వివరించారు. 31 దేశాలకు చెందిన 240కి పైగా ప్రముఖ కంపెనీలకు నిలయమైన శ్రీసిటీలో జర్మనీకి చెందిన బెల్ ఫ్లేవర్స్ - ఫ్రాగ్రెన్సెస్, క్నాఫ్, కాంక్యో బర్ట్ పరిశ్రమలు సైతం ఉన్నాయని వారి దృష్టికి తెచ్చారు. అలాగే భారత ప్రభుత్వం అందిస్తున్న పన్ను మినహాయింపులు, సబ్సిడీలు, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల అనుకూల విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. శ్రీసిటీలో పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అనుకూలతలపై ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, పెట్టుబడి అనుకూల విధానాలను ప్రశంసించిన పాంటర్, భవిష్యత్తులో మరిన్ని జర్మన్ సంస్థలు ఇక్కడ కంపెనీలు నెలకొల్పడానికి ఆసక్తి చూపుతాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతినిధి బృందం స్థానిక బెల్ ఫ్లేవర్స్ , ఫ్రాగ్రెన్సెస్ పరిశ్రమను సందర్శించి, కార్యకలాపాలను పరిశీలించింది. ఈ సందర్శన ప్రపంచ పెట్టుబడులకు ప్రముఖ గమ్యస్థానంగా శ్రీసిటీ స్థానాన్ని బలపరచడంతో పాటు భారత్, జర్మనీ దేశాల మధ్య వ్యాపార సంబంధాలకు పెంపొందిస్తాయి. సాక్సోనీ రాష్ట్ర వాణిజ్య అభివృద్ధి సంస్థ "విర్ట్స్ ఛాఫ్ట్" ఆధ్వర్యంలో సాగిన ఈ పర్యటనలో ప్రధానంగా దుస్తులు, మెటల్ ఉత్పత్తులు, వైద్య పరికరాల తయారీ, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ కార్యక్రమాలలో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించారు.

# ఢిల్లీ ఉగ్రదాడి పేలుడు ఘటనపై తీవ్ర ఖండన

### ఉగ్రవాదులకు ఘాటైన హెచ్చరిక -శ్రీ ప్రతాప్ స్వామీజీ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఢిల్లీలో జరిగిన అమానుష ఉగ్రదాడి మరియు బాంబు పేలుడు ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దానిని మానవత్వంపై చేసిన దారుణ దాడిగా పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయవిదారకమని, ఆ బాధ కుటుంబ సభ్యులదే కాదు ა మొత్తం దేశానిదని ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామిజీ ఆవేశభరితంగా అన్నారు . "ఉగ్రవాదం అనేది ధర్మం కాదు ა అది మానవత్వానికి శత్రువు. భయంతో జీవించే జాతి లేదు, ధర్మంతో జీవించే భారత్ ఉంది. అమాయకుల రక్తం చిందించినవారికి దైవ న్యాయం తప్పదనే సంగతి గుర్తుంచుకోండి." స్వామిజీ ఉగ్రవాదులకు కఠిన హెచ్చరిక జారీ చేస్తూ, "నిర్దోషుల ప్రాణాలను తీసిన దుష్టశక్తులు ఎప్పుడూ శాంతిని పొందవుబీ వారి దారుణం దేవుని న్యాయానికి తప్పించుకోలేరు" అన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వం మరియు భద్రతా సంస్థలు దృఢ చర్యలు తీసుకొని దేశ భద్రతను కాపాడాలని, అలాగే ప్రతి పౌరుడు శాంతి, ఐక్యత, మరియు జాగ్రత్తతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన వారందరి కుటుంబాలకు స్వామిజీ ఆత్మీయ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దైవ ఆశీస్సులు అందించారు. రక్తం చిందించేది బలహీనత, రక్షించేది ధర్మం.ఈ భూమిపై భయం కాదు, భక్తి నిలవాలి." అన్నారు

# ఢిల్లీలో పేలుడు ఘటన.. శ్రీకాళహస్తి లో విస్తృత తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

దేశ రాజధాని ఢిల్లీ లో సోమవారం ఎర్రకోట మెట్రోస్టేషన్ లో బాంబు బ్లాస్ట్ కారణంగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి వన్ టౌన్ సీఐ ప్రకాష్ కుమార్, టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి ,వన్ టౌన్ ఎస్ఐ కె వెంకట రమణ మరియు బాంబు స్క్వాడ్ బృందాలతో లతో కలిసి ముందస్తు జాగ్రత్తగా సోమవారం రాత్రి పట్టణంలోని రైల్వే స్టేషన్ ,బస్టాండ్ లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.లగేజీతో ఉన్న ప్రయాణికులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రత కోసం ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.




ఉదయం సుప్రభాతంతో అమ్మ వారిని మేల్కొలిపి ఉదయం 6.00 నుండి 9.00 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కల గలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ, సుబ్బరాయుడు, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో ఎం.రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు...

# ముక్కంటి సేవలో కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ...

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబసమేతంగా మంగళవారం విచ్చేశారు. ఎమ్మెల్యేకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కొట్టే సాయి, ఎమ్మెల్యే నానాజీకి వాయులింగేశ్వరుని తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, స్వామి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు దండి రాఘవయ్య, జనసేన నాయకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెందోడు పంచాయతీ నందు యూరియా పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం చెందోడులొ గూడూరు శాసనసభ్యులు డా.పాశిం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు చెందోడు పంచాయతీ నందు యూరియా పంపిణీ సందర్భంగా రైతులకు యూరియా పంపిణీ చేసిన ఏ.ఎం.సి చైర్మన్ మ్రి. ప్రమీల మరియు తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వాకా. విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బందిల.రఘురాం, బోధనపు బాలసుబ్రహ్మణ్యం, కోట శ్రీనివాసులు, సాయిరెడ్డి, మొగిలి వెంకటేశ్వర్లు, సాయిరాజ్, నీలం సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మురళి రెడ్డి, మరియు వ్యవసాయ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# మంత్రి నిమ్మల రామానాయుడును సన్మానించిన టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట టౌన్

రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడును టిడిపి నేత కట్టా.వెంకటరమణారెడ్డి ఘనం గా సన్మానించారు. పెళ్ళకూరు మండలంలోని ఎం.ఎస్. ఎం.ఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కోసం మంగళవారం మంత్రి నిమ్మల రామానాయుడు నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల.సుబ్రహ్మణ్యం నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి శాలువా కప్పి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు...

# చినబాబుకు అభినందనలు వెల్లువ



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్గా (మురళీమోహన్) చినబాబు నియమతులైన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన స్వగృహంలో డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి తో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, అభిమానులు చినబాబును కలిసి పుష్పగుచ్ఛాలను అందించి దుస్సాలవలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు జీవనోపాధి మార్గాలను కల్పించడానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ అధికారంలోకి వచ్చిన కొంత కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీనాథరెడ్డి, మధు, సురేష్, కోటపాటి హరినాయుడు, జిత్తు, ప్రకాష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చలో సత్యవేడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### -మండల వైకాపా అధ్యక్షుడు అపరంజి రాజు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

సత్యవేడు నందు ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు చలో సత్యవేడు భారీ ర్యాలీ కార్యక్రమానికి నాగలాపురం మండలం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొనాలని మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అపరంజి రాజు తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్న ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ర్యాలీలు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జరగనుంది. ఈ నిరసనలు ఈనెల 12న, సంతకాల సేకరణతో పాటు వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం అనే పేరుతో నిర్వహించబడతాయని అపరంజి రాజు తెలిపారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సోషల్ మీడియాలో కూడా ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తోందని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరు తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా అపరంజి రాజు కోరారు.

# కలత్తూరు వరద గ్రామానికి చేయూత

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలు నీటిమునిగాయి కలత్తూరు హరిజనవాడ గ్రామ ప్రజలకు తాడిపత్రి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతులు మీదుగా దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామంలో చెరువు తెగిపోయి గ్రామం మొత్తం కూడా మునిగిపోయిన పరిస్థితిహొహొహొముఖ్యంగా హరిజనవాడ కు చాలా తీవ్రమైనటువంటి నష్టం జరిగింది, పశువులు కొట్టుకొని వెళ్లిపోయాయి, ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లిపోవడం వల్ల ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మొత్తం కూడా పనికిరాకుండా అయిపోయాయి , ట్రాక్టర్లు, స్కూటర్లు, విద్యుత్ స్తంభాలు,ఎద్దుల బండిలతో సహా నీటి ప్రవాహంలో కొట్టుకొని వెళ్ళిపోయాయి , ఈ సమయంలో అక్కడ ప్రజలకు కోసం దుప్పట్లు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూరి శెట్టి సంతన్ కుమార్, నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, డేవిడ్, తేజు, సుధీర్ పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చీరలు చిన్నపిల్లల డ్రస్సులు పంపిణీ

## తీవ్ర ముంపుకు గురైన దళిత వాడను దాతలు ఆదుకోవాలి- వందవాసి నాగరాజు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరద ముంపు బాధితులను ఆదుకోవడం లో ఎప్పుడు సిపిఎం పార్టీ ముందుంటుందని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. మంగళవారం నాడు కలతూరులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులవర్గ సభ్యులు దాసరి జనార్ధన్ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్ ప్రాంతీయ కార్యదర్శులు నాగరాజు ఆధ్వర్యంలో బాధితులకు చీరలు దుస్తులు చిన్నపిల్లల డ్రస్సులు పంపిణీ చేశారు మీ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు పరిహారం చెల్లించి నష్టపోయిన వస్తువులన్నిటిని పరిగణంలోకి లెక్కించి కుటుంబానికి 5 లక్షలవంతున పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న దళితవాడను మెట్ట ప్రాంతం తరలించి ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ,రెండు ఎకరాల సాగు భూమి పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంత విపత్తు జరిగితే కూడా రాష్ట్ర మంత్రులు కానీ పర్యటించలేదని విమర్శించారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎర్రచందనం దు%శీ% గలపై ఉన్న ప్రేమ అటవీ జంతువులపై ఉన్న ప్రేమ మనుషుల మీద లేదని తెలిపారు మనుషుల మీద ప్రేమ ఉన్నట్లయితే కళత్తూరుపర్యటించేవారని.తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు రాజేశ్వరి జ్ఞానమ్మ కవిత సరళ సిపిఎం నాయకులు ముని శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సాగరమాల జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి గ్రామం వద్ద సాగరమాల జాతీయ రహదారి నిర్మాణ పనులను స్థానిక రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. సాగర మాల రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా పెన్నకి చెరువు ఆయకట్టు క్రింద వందల ఎకరాలకు సాగునీరు అందించే పంట కాలువలను గుత్తేదారులు ధ్వంసం చేసి కాలువలను బాగు చేయక పోగా గాలికి వదిలేశారని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి నాట్లు వేసుకునే సమయం ఆసన్నమైందని పొలాలకు సాగునీరు అందించే కాలువలు పూడిపోయి ఉండడంతో కనీసం నారు మడులు సిద్ధం చేసుకునే పరిస్థితుల్లో రైతులు లేరని అన్నారు. సెప్టెంబర్ మాసం నాటికి పంట కాలువలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు గతంలోనే తెలిపినా కూడా రైతుల గోడు పట్టించుకునేవారు లేరని వాపోతున్నారు. ఈ రోడ్డు నిర్మాణ గుత్తేదారులు కారణంగా వేల ఎకరాల వరి పంట సాగు చేయడం ఆలస్యం అవుతుందని కారణంగా రైతులు అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని





ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పంట కాలువల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని అప్పటి వరకు లారీలు సైతం కదలనివ్వబోమని రైతులు భీష్మించుకుని సాగరమాల రోడ్డుపై బైఠాయించారు. రైతులకు గుత్తేదారులకు మధ్య వాదోపవాదాలు జరిగిన అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వైసీపీ యువనాయకులు నేదురుమల్లి. హరీష్, చంద్రారెడ్డి, జోక్యం చేసుకుని స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా అధికారులకు పోలీసులకు వివరించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పంట కాలువలను బాగుచేసి ఇవ్వాలని కోరడంతో సంబంధిత అధికారులు గుత్తేదారులు రెండు రోజుల్లో పంట కాలువలను పునరుద్ధిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సమ్మతించారు. ఈ కార్యక్రమంలో రైతులు నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి, కట్టా.శంకర్ రెడ్డి, కరేటి హరికిషన్ రెడ్డి, గూడూరు రమేష్ రెడ్డి, పెరమారెడ్డి అరవింద్ రెడ్డి, తన్నమాల.రామిరెడ్డి, నాయుడు సుధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# చిట్టేడులో రైతులకు యూరియా, కార్డులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు కృష్ణపట్నం చంద్రశేఖర్, పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ చాపల.శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ మ్రి.ప్రమీల చేతుల మీదుగా యూరియా పంపిణీ చేశారు. గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ సహకారంతో ఏఎంసి చైర్మన్ మ్రి.ప్రమీల మాట్లాడుతూ.. సబ్సిడీ రేటుకు యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమి కలిగి వరి పంట సాగు చేసే ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వము పారదర్శకంగా తగిన మోతాదులో యూరియా పంపిణీ చేయబడుతుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కృష్ణపట్నం చంద్రశేఖర్ తెలియజేశారు. యూరియా కొరకు ఈ కార్డులు తప్పనిసరిగా ఉపయోగించి యూరియా బస్తాలు పొందువచ్చని చాపల.శ్రీనివాసులు తెలిపారు. కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కోకోలు.భూపతి, ఎంపీటీసీ దారా సురేష్, గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దుంపల.వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, అగ్రికల్చర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు...



# గిరిజన ప్రాంతాల్లో ఆధార్ పై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఆధార్ పై తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ లు అవగాహన కల్పించారు. మంగళవారం తుపిలి పాలెం గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు పై సమగ్ర సర్వే విచారణ చేపట్టారు. సందర్భంగా తాహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ నివాస స్థలములో శాశ్వతంగా గృహాలు నిర్మించుకొని ఉండాలని, అధికారులు పరిశీలించి ఆధార్ ఇస్తారన్నారు, ఆధార్ తోనే కుటుంబ రేషన్ కార్డు వస్తుందని, నిత్యవసర సరుకులు,రేషన్, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు, వున్నా చోట నుండి మరొక చోటికి వెళ్ళారాధన్నారు.గిరిజన కుటుంబాల అందరికీ న్యాయం చేస్తానని ఆయన భరోసా కల్పించారు.ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో శ్రీనివాసులు, స్థానిక నేతలు ఉన్నారు.

# బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించిన తహసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ మ్యాపింగ్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశాలపై సూచనలు, సలహాలు అందజేశారు, మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు, ప్రభుత్వం ఆదేశాల మేరకు నిబంధన ప్రకారం పని చేయాలని బూత్ లెవెల్ ఆఫీసర్లకు తహసిల్దార్ సూచించారు.ఈ సమావేశంలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# చేనేతలకు బియ్యం సరకుల పంపిణీ...

## - తుఫాను బాధిత చేనేతల పట్ల సానుభూతితో ముందడుగు వేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

## - పాల్గొన్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

రైతాంగం తర్వాత చేనేత రంగానికీ పెద్ద పీఠ వేస్తున్న కూటమి ప్రభుత్వం చేనేత కుటుంబాల సంక్షేమం కోసం మరో ముందడుగు వేసింది. ఇటీవల తుఫాను సమయంలో మగ్గాల గుంతల్లోకి నీరు చేరి ముడి సరకులు దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు బియ్యం సరకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొని, స్వయంగా లబ్ధిదారులకు బియ్యం సరకులను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వినర్ మరియు డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తమైన చర్య. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చేనేతల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చేనేత సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళత్తూరు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్వీ యూనివర్సిటీ తిరుపతి కమిటీ ఆధ్వర్యంలో వరద ముంపుకు పుస్తకాలు కోల్పోయిన కళత్తూరు పాతపాలెం కళత్తూరు హరిజనవాడ విద్యార్థులకు 160 మందికి నోట్ బుక్స్ పెన్స్ త దితరాలు మండల విద్యాశాఖ అధికారి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ నాయకులు తిరుపతి జిల్లా కమిటీ భగత్ రవి ఆధ్వర్యంలో యూనివర్సిటీ కమిటీ విద్యార్థిని విద్యార్థులు కే వి బి పురం మండలంలో 160 మంది విద్యార్థులకు పుస్తకాలు కే వి బి పురం జడ్పీ హైస్కూల్ నందు కలతూరు కలత్తూరు హరిజనవాడ పాతపాలెం విద్యార్థులకు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు దాసరి జనార్ధన్ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు యూత్ నాయకుడు రామ్ కి తదితరులు పాల్గొన్నారు

# పిచ్చాటూరులో ఎం సండ్ టిప్పర్ల స్వాధీనం

## - మూడు వాహనాలు సీజ్-విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



తిరువతి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆదేశాల మేరకు, విజిలెన్స్ సిబ్బంది సోమవారం పిచ్చాటూరు నుంచి ఊతుకోట వరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా ఎం–సండ్ ను తరలిస్తున్న మూడు టిప్పర్లను అధికారులు అడ్డుకున్నారు. తనిఖీ సమయంలో సంబంధిత రికార్డులు సక్రమంగా లేనందున వాహనాలను సీజ్ చేశారు.స్వాధీనం చేసినకున్న వాహనాలు టి.ఎన్.18 బి.ఎం 6669, టి.ఎన్.22 సి.క్యూ 3331, టి.ఎన్.22 డి.ఇ 6262 అని అధికారులు తెలిపారు.వాహనాలను తగిన చట్టపరమైన చర్యల కోసం పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.విజిలెన్స్ విభాగం అధికారులు తెలిపారు ఎం–సండ్ అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని,రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై చర్యలు తప్పవని అధికారులు వెల్లడించారు.

# బుల్లెట్ శశాంక్ రాయల్ జన్మదిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

## - చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :




శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ బుల్లెట్ జయశ్యామ్ రాయల్ లిఖిత దంపతుల కుమారుడు బుల్లెట్ శశాంక్ రాయల్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ వేడుకలకు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు హాజరై శశాంక్ రాయల్‌కి శుభాకాంక్షలు తెలిపారు. వేడుక వేదికను ఆకర్షణీయంగా అలంకరించగా, చిన్నారి చిరునవ్వులు అందరినీ ఆకట్టుకున్నాయి.

# తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను పటిష్ట కార్యాచరణతో సక్సెస్ చేయాలి

- పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు
- కంట్రోల్ కమాండ్ సెంటర్ నుండి పర్యవేక్షణ
- అమ్మవారి బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక
- టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పటిష్ట కార్యాచరణతో సక్సెస్ చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుచానూరు ఆస్థానమండంలో మంగళవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సీవీఎస్వో కే. వి. మురళీకృష్ణ లతో కలసి టిటిడి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుచానూరు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఇప్పటికే రెండుమార్లు జిల్లా ఎస్పీ, టిటిడి సివిఎస్వో, టిటిడి జేఈవో సమీక్ష నిర్వహించారు. తిరుచానూరు ఆలయం పరిసరాలలోను, పద్మసరోవరం, హోల్డింగ్ పాయింట్లు వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచమి తీర్థం రోజు దాదాపు 75 వేల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్లు అన్నప్రసాదాలు సిద్ధం చేసుకోవాలని, పటిష్ట క్యూలైన్లు, జర్మన్ షెడ్లు, పారిశుధ్య పనులు, వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. దాదాపు 600 మంది పోలీసులు, 700 మంది టిటిడి సెక్యూరిటీ , 900 మంది శ్రీవారి సేవకులు, 2 వేల మంది పారిశుధ్య కార్మికులు సేవలు అందిస్తారన్నారు. అదేవిధంగా, రోజువారి 10 వేల మందికి అన్నప్రసాదాలు, పంచమి తీర్థం రోజున హోల్డింగ్ పాయింట్లలో దాదాపు 25 వేల మందికి పైగా భక్తులు వేచియుండే అవకాశం ఉందన్నారు. తిరుమల తరహాలో విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు చేపడుతారన్నారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వచ్చారని, పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వస్తున్నారని చెప్పారు. తిరుచానూరులో భారత రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుచానూరులో ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయాలకు మహిళా భక్తుల సంఖ్య పెరుగుతోందని, బ్రహ్మోత్సవాలకు మరింత రద్దీ ఉండే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా తిరుచానూరు బ్రహ్మోత్సవాలకు భక్తులను టిటిడి ఈవో ఆహ్వానించారు. అంతకుముందు, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నవంబర్ 17వ తేది సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరుపున పద్మావతీ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని తెలిపారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, నవంబర్ 25న పంచమి తీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయం నుండి వచ్చే సారె ఊరేగింపు సందర్భంగా తిరుపతి నగరంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈ ఏడాది పంచమి తీర్థం రోజున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు అవగాహన కల్పించేందుకు ఈసారి మహిళా పోలీసులను ఎక్కువ మందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టిటిడి సివిఎస్వో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవా లకు అవసరమైన సిసి కెమెరాలను , సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి నాలుగు మాడ వీధులలోను, పంచమి తీర్థం రోజున ప్రవేశ, నిష్క్రమణ మార్గాల యందు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు టిటిడి ఈవో, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జేఈవో, సివిఎస్వోలు అధికారులతో కలిసి ఆలయ వాహన మండపం, నాలుగు మాడ వీధులలో, పద్మసరోవరం, గేట్ నెంబర్ 4, జెడ్పీ హైస్కూల్, పూడి, నవజీవన్ హోల్డింగ్ పాయింట్లను పరిశీలించారు. ఈ సమావేశం లో ఆలయ అర్చకులు బాబు స్వామి, మణికంఠ స్వామి, సీఈ టి.వి. సత్యనారాయణ, ఎఫ్.ఎ అండ్ సీఏవో ఓ బాలాజీ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డేంజర్ స్పాట్లు..కోట పట్టణంలోని ఈ కల్వర్టు

## కల్వర్టును పునరుద్దరించి రక్షణ గోడలు నిర్మించాలి

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని ఎక్స్ ట్రా మార్ట్ సమీపంలోని కల్వర్టు వద్ద ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారగణం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలు ప్రయాణికులు ప్రాణాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు కనికరించడం లేదు. కల్వర్టు ఉపరితలమంతా గుంతలమయం, రక్షణ గోడలు లేకపోవడంతో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఈ మార్గం ద్వారా ప్రయాణాలను సాగిస్తున్నారు. ఇది కోట పట్టణంలోనే ప్రధాన రహదారి కావడంతో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలు నిత్యం స్కూల్ బస్ లు, వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు నిత్యం ఈ రోడ్డు మీదుగా ప్రయాణం సాగిస్తుంటాయి. కల్వర్టు వెడల్పు తక్కువ కావడంతో అత్యవసర సమయాల్లో





108 అంబులెన్సులు, ఫైర్ ఇంజన్ వాహనాలు ట్రాఫిక్ లో ఇరుక్కుపోతున్నాయి. కోట ఆర్టీసీ - క్రాస్ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో కల్వర్టును పునరుద్దరించకుండా రక్షణ గోడలు నిర్మించకుండా నిర్లక్ష్యం చేసారు. రోజూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదు. రెండు రోజుల క్రితం భారీ కట్టెల లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది. రక్షణ గోడలు లేకపోవడంతో ఎదురుగా పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ఆదమరిస్తే నేరుగా కాలువలోకే అనేంతలా ప్రమాదం పొంచి ఉంది. ఇంతలా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. కల్వర్టును పునరుద్దరించి రక్షణ గోడలు నిర్మించాలని అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులను మూడు మండలాల ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు...

# రాష్ట్ర మొదిలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్ భాస్కరన్

### - భాస్కరన్ ను ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు కార్యకర్తలు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నారాయణవనం మండల టిడిపి మాజీ అధ్యక్షులు ఎన్ భాస్కరన్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్ భాస్కరన్ ను ఘనంగా సన్మానించారు. ఎన్ భాస్కరన్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి పార్టీ కోసం పనిచేస్తున్న నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్ బాబుకు, సత్యవేడు నియోజకవర్గం టిడిపి పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. మొదలియార్ ల సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# తాసిల్దార్ జయ జయ రావుకు అటవీ విశాఖ అధికారులు సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండల తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న జయ జయ రావుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం యూనిట్ మాజీ అధ్యక్షులు గాయం శ్రీనివాసులు ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు ఘనంగా శాలువాలు కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోట బీట్ అధికారులు. జి.వెంకటేశ్వర్లు. రవి తదితరులు పాల్గొన్నారు...

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

### కోటి సంతకాల సేకరణ జనసంద్రంగా వాలమేడు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వైసిపి అనూహ్య బల ప్రదర్శన జనసంద్రంగా వాకాడు అశోక్ పిల్లర్ నుంచి బాలిరెడ్డి పాళెం, జమీన్ కొత్తపాలెం మీదుగా భారీ బైక్ ర్యాలీ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటి కౌన్సిల్ సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి, జడ్పీటీసీ రౌతు రామకృష్ణ పిలుపు మేరకు భారీగా తరలివచ్చిన జనం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ని పూల వర్షంతో ఆహ్వానం పలికిన గ్రామస్థులు వేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం విషయంలో ప్రభుత్వ కళాశాలలను పి 4 విధానంతో ప్రవేట్ పరం చేస్తున్నారు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో ప్రభుత్వ కళాశాల ఉండాలి అని, తద్వారా వైద్యశాల ద్వారా మంచి వైద్యం, ఉద్యోగాలు కల్పించాలని సంకల్పించి తీసుకువస్తే, దానికి తూట్లుపొడుస్తూ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్న సందర్భంగా, ఎదుర్కొనేందుకే ఇంకోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు,కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ రెడ్డి, చిట్టమూరు మండల కన్వీనర్ సన్నరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సి ఎచ్ సాయి ప్రసాద్,జడ్పీటీసీ రౌతు రామకృష్ణ, చిట్టమూరు జడ్పీటీసీ వెంకటయ్య,మధు రెడ్డి,కస్తూరి రెడ్డి, పేట రాజీవ్ రామ్ రెడ్డి, వెంకట రమణయ్య,వెంకటరత్నం,కిరణ్ రెడ్డి,కిషోర్,విజయ్రెడ్డి, వాలమేడు సర్పంచ్ శంకరమ్మ, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి ,నేదురుమల్లి బాబు రెడ్డి, తదితర ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఇళ్లకూరుపాడు గ్రామంలో స్వామిత్వ గ్రామసభ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం సిద్దవరం గ్రామ సచివాలయంలో ఇళ్లకూరుపాడు గ్రామానికి సంబంధించిన స్వామిత్వ గ్రామ సభ సర్పంచ్ సుజాత అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో



గ్రామానికి చెందిన 35 మంది గ్రామస్తులు గ్రామ కంఠంలో ఉన్న వారి ఇంటి యొక్క కొలతలను సరి చూసుకొని ఆమోదించడం జరిగినది. స్వామీత్వా కార్యక్రమంలో భాగంగా వారికి యాజమాన్య హక్కు పత్రము త్వరలో ప్రభుత్వం వారిచే ఇవ్వబడును అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి సిద్దవరం పాఠశాల యందు మధ్యాహ్న భోజన పథకం తనిఖీ మరియు కొత్తపట్నం సచివాలయం సందర్శించి సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ సర్వేలు గ్రామ పంచాయతీకి సంబంధించిన పలు కార్యక్రమాల పై సూచనలు జారీ చేయడం జరిగిందని కోట మండలం ఎంపీడీవో వివరించారు...

# స్వర్ణముఖి బ్యారేజ్ సమీపం లో ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం పంబలి గ్రామానికి చెందిన వీర రాఘవరెడ్డి మంగళవారం పంబలి గ్రామము నుండి కోటకి వెళ్తున్న మార్గమధ్యంలో స్వర్ణముఖి బ్యారేజీ సమీపం వద్ద ఆటో బోల్తా పడింది.ఆటోలో ఉన్న ప్రయాణికులు గాయాలు గాక, వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తికి ఎడమ కాలు మీద ఆటో బోల్తా పడడంతో పూర్తిగా కాలు నలిగి పోయింది.108 వాహనం ద్వారా వాకాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు,మెరుగైన వైద్యం కోసం తిరుపతి బర్డ్స్ హాస్పిటల్ కి తరలించారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ త్రిశూలం గ్రామోత్సవం..!

### - చంద్రగిరిగంగ జాతర వేడుకలకు శ్రీకారం..




ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి గంగ జాతర వేడుకలకుశ్రీకారం చుడుతూమంగళవారంచంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవాలయం నుండిఆలయ మాజీ చైర్మన్ గంగ మిట్ట పిన్న పెద్ద(ప్రథమబలిపీఠం)పాకాల సతీష్ కుమార్ రెడ్డి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ త్రిశూలం ను గ్రామోత్సవం నిర్వహణను ప్రారంభించారు.చంద్రగిరి జాతరలో భాగంగాఅమ్మవారి ఆలయంలోత్రిశూలం కు పూజలు నిర్వహించారు.ఆలయము నుండి మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు,బ్యాండ్ మేళాలుమధ్యచంద్రగిరి లోనినాలుగు బలిపీఠాల వద్దకు తీసుకువెళ్లి త్రిశూలం నుగ్రామోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా నాలుగుదిక్కులలోని బలిపీఠల వద్దగ్రామాల్లోని మహిళలు త్రిశూలం కుపూజలు నిర్వహించారు.అనంతరం చంద్రగిరిలోని శ్రీ మిట్ట గంగమ్మ ఆలయం వద్దకు త్రిశూలని తీసుకువెళ్లి పొంగళ్ళు పెట్టి త్రిశూలానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, పిన్న పెద్దలు విరూపాక్షి శంకర్ రెడ్డి,మొక్కల రాజా రెడ్డి,నామాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ చేపట్టిన జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా

ప్రజాభూమిప్రతినిధి - పెళ్లకూరు

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిల ఆదేశాలతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెళ్ళకూరు మండలంలోని అక్కగారిపేట గ్రామంలో మంగ ళవారం పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా స్థానిక వైసీపీ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీక రణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి అక్కగారిపేట గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.






## అరటి గెలలు చెట్లపైనే పండిపోతున్నాయి!

ప్రజాభూమి తొండూరు: ధరలు పడిపోవడంతో ఆందోళనలో రైతులుఅరటిపండ్లకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు పండించినా కొనుగోలు దారులు లేకపోవడంతో, రైతులు గెలలను కోయకుండా చెట్లపైనే వదిలేస్తున్నారు. కాయలు మాగిపోతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లక్షల రూపాయలు ఖర్చు చేసి పండించిన పంటకు సరైన ధర రాకపోవడం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. “పూజలు, శుభకార్యక్రమాల సమయం ఇది — టన్నుకు రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు రావాల్సిన ధర, ఇప్పుడు రూ.3 వేలకూ ఎవ్వరూ కొనడం లేదు,” అని రైతులు వాపోతున్నారు.రైతులు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని గిట్టుబాటు ధర కల్పించాలనీ, ఎగుమతులకు సాయం చేయాలని కోరుతున్నారు.

# ఉదారంగా ఆదుకోండి

- మొంథా తుపానుతో రాష్ట్రానికి రూ.6,384 కోట్ల నష్టం
- ముందస్తు ప్రణాళికతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాం
- గత పాలకులు విపత్తు నిధినీ ఖాళీ చేశారు
- మొంథా తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా నష్టాన్ని తగ్గించారనీ సీఎంను కొనియాడీన కేంద్ర బృందం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ కు మొంథా తుపాను కారణంగా వాటిల్లిన నష్టంపై త్వరితగతిన నివేదిక ఇచ్చి ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు దెబ్బతిన్నాయని అన్ని రంగాల్లో మొత్తంగా రూ.6384 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందానికి సీఎం వివరించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తుపాను నష్టంపై అంచనాకు వచ్చిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలోని కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. క్షేత్రస్థాయిలో జరిపిన పరిశీలనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చింది. రెండు బృందాలుగా వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించి తుపాను నష్టాన్ని అంచనా వేశామని వివరించింది. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించనట్టు తెలిపింది. మొంథా తుపాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండ లాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుపానుతో పాటు భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని వెల్లడించింది. రాష్ట్ర వ్యా ప్తంగా 9,960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు 4,566 ఇళ్లు దెబ్బతిన్నట్టు వివరించింది. 1.61 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతిందని.. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్ర బృందానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.4,794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ స్తంభాలు నేల కూలినట్టు తెలిపింది. అలాగే 2,318 విద్యుత్ ట్రాన్సఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో పేర్కొంది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రజల్ని ఆదుకునేందుకు 22 జిల్లాల్లో 1.92 లక్షల మందిని రిలీఫ్ క్యాంపులకు తరలించామని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయంగా అందించినట్టు కేంద్ర బృందానికి వివరించింది. రాష్ట్రంలో రహదా రులు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలను తక్షణం పునరుద్ధరించేందుకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది. త్వరితగతిన సాయం వచ్చేలా చూడండిరాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపీ నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది. రెస్క్యూ బృందాలను, వనరుల్ని ముందుగానే



పంపి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించారని అభిప్రాయపడింది. గర్భిణుల్ని కూడా ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్యసేవలు సత్వరం అందేలా చూసిన విషయాన్ని కూడా గుర్తించామని కేంద్ర బృందం సీఎంకి తెలిపింది.

భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఓవైపు రాష్ట్ర విభజన, మరోవైపు గత పాలకుల విధ్వంస పాలన ఏపీని తీవ్రంగా నష్ట పరిచిందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. రాష్ట్ర విపత్తు నిధుల్ని కూడా దారి మళ్లించారని, కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా నిలిపివేశారని.. ఈ అంశాన్ని కేంద్రానికి కూడా నివేదించామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలన కారణంగా ఏర్పడిన లోటుపాట్లను సవరించుకునే ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం వివరించారు. సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండితూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుపాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సూళ్లూరు పేట నుంచి ఇఛ్ఛాపురం వరకూ ఉన్న ప్రాంతాలు తుపాన్ల కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుపాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతికత వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఆస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందని అన్నారు.

అవేర్ తో పాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా వరద నియంత్రణను చేయగలుగుతున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ముందస్తుగానే హెచ్చరికలు పంపి ప్రాణ నష్టాన్ని గణనీ యంగా తగ్గించగలిగామని ముఖ్య మంత్రి కేంద్ర బృందానికి వివరించారు. గాలుల వేగాన్ని గుర్తించి ముందస్తుగానే విద్యుత్ సరఫరా నిలిపివేసి నష్టాన్ని కూడా తగ్గించినట్టు తెలిపారు. సముద్రపు నీరు, నదులు, వాగుల నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరు చోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో పిడుగుల హెచ్చరికల వ్యవస్థ, లైటనింగ్ అరెస్టర్ల ఏర్పాటుకు రూ.11.77 కోట్లు, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణ వ్యవస్థల ఏర్పాటుకు రూ.18.48 కోట్లు కేటాయించేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, రెవెన్యూ, వ్యవసాయ, జలవనరుల, ఆర్థిక శాఖ, ఆర్టీజీఎస్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## రానున్న రోజుల్లో 10 కోట్లు మంది లాక్ పతి దిదిలు

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లాక్ పతి దిదిలుగా మార్చుటకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లాక్ పతి దిదిల సంఖ్య పెంచుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్ షెడ్ మహోత్సవ్ పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయ పాలెంలో మంగళవారం జరిగింది. ఈ జాతీయ సదస్సులో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా వచ్చానని, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. నారా చంద్ర బాబు నాయుడు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్ కళ్యాణ్ దృష్టి, నరేంద్ర మోడీ ఆలోచనా విధానం వలన ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయ పాలెం వంటి చెరువుకు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు. రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లాక్ పతి దిదిగా చేయాలని ప్రయత్నం జరుగుతుందని అన్నారు. మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు.

వివిధ కార్యక్రమాల క్రింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్న సన్నకారు రైతుకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపడుతోందని, ఇతర పంటలపై దృష్టి మార్చే విధంగా అవగాహన కల్పించడం మంచి విషయం అన్నారు. అటువంటి పంటల ఉత్పాదకాలను ఎగుమతులు చేయుటకు సహకారం అందిస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మీ శివరాజ్ సింగ్ చౌహాన్ మామ అండగా ఉంటారని చెప్పారు. పెమ్మసాని చంద్ర శేఖర్ హిందీ, హిందీ ప్రాంత వాసులను ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రశంసించారు. కేంద్ర యూరియా సరఫరా చేశారని తెలిపారు. రాష్ట్ర సమస్యల పట్ల మంత్రి పరిష్కారం ఇచ్చారని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు 180 కోట్ల రూపాయలు విడుదల చేశారని చెప్పారు. వెంగళాయపాలెం చెరువు మంచి నిర్వహణకు ఆలోచించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొబ్బరి మొక్కలు నాటామని, చేపలు, బాతులు పెంచి ఆదాయ వనరులు సమకూర్చడం జరుగుతోందని తెలిపారు. దేశంలో 5 వేలు కంటే ఎక్కువ జనాభా కలిగిన 20 నుండి 25 వేల గ్రామాలు ఉన్నాయని, అటువంటి ప్రాంతాల్లో నీటి వనరులు పెంపుదలకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. తద్వారా ఆరోగ్యం, ఆహ్లాదం కలుగుతుందని తెలిపా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి ఆలోచనా విధానంతో అనేక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్టపోతామన్నారు. ప్రధాన మంత్రి చక్కటి కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. భూగర్భజలాలు పెంచుకోవాలి... భూసారాన్ని పరిరక్షించుకోవాలి.. పంటలను సాగు చేసుకోవాలన్నారు. నీటిని వృథా చేయరాదన్నారు. ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయుటకు కృషి చేస్తున్నారని, మనం భాగస్వామ్యం కావాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగంకార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ దేశంలో తక్కువ ఫలసాయం ఇస్తున్న 50 లక్షల హెక్టార్ల భూమిని ఒకసారి నుండి ఎక్కువ సార్లు పంటలు వేసుకునే విధంగా మార్చడం జరిగిందన్నారు. పంట ఉత్పాదక ఆరు రెట్లు పెరిగి, రూ.20 వేల కోట్ల ఆదాయం లభించిందన్నారు. రైతు ఆదాయం 70 శాతం పెరిగిందన్నారు. భూగర్భ జలాలు మూడు మీటర్లు వరకు పెరిగిందన్నారు. చెరువులను పునరుద్ధరించడం జరుగుతోందని, నదీ ప్రాంతాలు కూడా పునరుద్ధరించుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, జిల్లా పరిషత్



కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలన్నారు. 25 శాతం వర్షంపై ఆధారపడి ఉన్నాయి, వీటి కోసం ప్రధాన మంత్రి వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మన రాష్ట్రం ఒక భాగం కావాలని ఆలోచించారని చెప్పారు. ఈ పథకాలు బాగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ కు 40 శాతం చైర్ పర్సన్ టి. క్రిస్టినా, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగంకార్యదర్శి మనోజ్ జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమా ర్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు


## మాదకద్రవ్యాలపై పోరు ఉధృతం చేయాలి

డ్రగ్స్ హాట్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టిసారించాలి
ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
ఎన్ కార్డ్ ( ఎన్ కార్డ్ )& నషా ముక్త్ భారత్ అభియాన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్య పరచాలని, దీనికై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో ఎన్ కార్డ్ & నషా ముక్త్ భారత్ అభియాన్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించిన అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... జిల్లాలో 217 డ్రగ్ హాట్ స్పాట్లను గుర్తించినట్లు చెప్పారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని ఆదేశించారు. గడచిన మూడు నెలల్లో ఎన్టీఆర్ జిల్లా ఈగల్ బృందం రైళ్లలో ఏడు సోదాలు (రైడ్లు) బస్సులు, బైకులు,గోడౌన్ల లో 10 సోదాలు నిర్వహించి డ్రగ్స్ ని సీజ్ చేసినట్లు చెప్పారు. దాదాపు 200 మంది డ్రగ్స్ బాధితులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఒడిశా నుంచి విజయవాడ మీదుగా ఉత్తరభారతానికి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న ముఠాను ఆటోనగర్ లో గుర్తించి ఐదు లారీలు, ఒక కారు సీజ్ చేసి, ఐదుగురిని అరెస్టు చేసిన ఈగల్ బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ సంబంధిత సమాచారాన్ని ఈగల్ నంబర్ 1972 కు తెలపాలన్నారు. డ్రగ్స్ బాధితులు ఆర్ఆర్ పేటలోని జిల్లా డి అడిక్షన్ కేంద్రం, విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉచితంగా చికిత్స, కౌన్సిలింగ్ సేవలు పొందవచ్చని చెప్పారు. ప్రతినెలా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక అవగాహన ర్యాలీని నిర్వహించాలని ఆదేశించారు. ఎన్జీవోలు విద్యా సంస్థలపై దృష్టి సారించి యువతను చైతన్య పరచి, డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలను వారికి తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, నిల్వ, రవాణా, అమ్మకం ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం నేరమని, వీరికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల నిరోధానికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యుల చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, ఈగల్ సీఐ ఎం.రవీంద్ర, ఎస్సై ఎం.వీరాంజనేయులు, ఎస్ ఆర్ ఆర్ & సివిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు



## ఫ్యాక్టరీ కాంప్లెక్స్ రాక తో పారిశ్రామిక వాడగా జగ్గయ్యపేట

ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేటలో ఫ్యాక్టరీ కాంప్లెక్స్ రాకతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక జగ్గయ్యపేట ప్రాంతం పరిశ్రమల హబ్గా అభివృద్ధి చెందుతుందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం లు అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం జయంతి పురం గ్రామంలో 15 కోట్లతో నిర్మించబోయే ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ లు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి క్రమంలో భాగంగా ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ 175 మీడియం అండ్ మైక్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలం జయంతి పురం గ్రామంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురామ్, జాయింట్ కలెక్టర్ శ ఎస్. ఇలక్కియా , ఆర్డీవో బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రం పరిశ్రమల దిశగా వేగంగా ముందుకు సాగుతోందనీజయంతిపురంలో ప్రారంభమవుతున్న ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, జగ్గయ్యపేట ప్రాంతం పరిశ్రమల హబ్ గా అభివృద్ధి కోసం చెందడానికి దోహదం చేస్తుంది,” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వత్సవాయి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కాసారం కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, బండ్ల జాన్ ప్రకాష్, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, గుండ్ల కృష్ణారావు, మాదినేని వెంకట్రావు, అనుమాల వేదాద్రి, మల్లెబోయిన జ్వాలా, పసుమర్తి మహేష్, ఇస్లావతు శ్రీను, సేటియా, బొడ్డు జయ, నం బూరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

ప్రజాభూమి



బుధవారం 12 ,నవంబర్ 2025

### మొంథా తుఫాన్ పంట నష్ట ప్రభావిత ప్రాంతాల్లో

# జిల్లా కలెక్టర్‌తో కలిసి పర్యటించిన కేంద్ర బృందం

## కేంద్ర పంట నష్ట అంచనాల బృందానికి సమగ్రంగా వివరించిన రైతులు.



ప్రజాభూమి ప్రతినిధి- కొత్తపేట

ఆలమూరు - మొంథా తుఫాన్ ప్రభావంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన వ్యవసాయ, ఉద్యాన పంటలు, దెబ్బ తిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థల నష్టాలపై రూపొందించిన నివేదికలు ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా వివరించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని కేంద్ర పంట నష్ట అంచనాల బృందానికి సమగ్రంగా వివరించి నష్టాల నివేదికలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో వరిసాగు క్షేత్రాలు, ఎగ్జిబిషన్ కొత్తపేట మండలం కొత్తపేట గ్రామాలలో అరటి ఉద్యాన సాగు క్షేత్రాలలో కేంద్ర బృందం విస్తృతంగా పర్యటించి పంట నష్టాల పరిస్థితిని సమీ క్షించారన్నారు. ప్రత్యక్షంగా తుఫాన్ ప్రభావిత ప్రాంత నష్టాలు వ్యాప్తిని బృందం స్వయంగా పరిశీలించి నివేదిక ఆధారంగా నష్టపరిహారం సహాయ ప్యాకేజీ నిర్ణయిస్తారని తెలిపారు మొంథా తుపాన్ ప్రభావంతో తీర ప్రాంతమైన కోనసీమ జిల్లాకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. కేంద్ర బృందానికి జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో జరిగిన నష్టాలను జిల్లా కలెక్టర్ ఏడు శాఖల అధికారులు బృంద సభ్యులకు సమగ్రంగా వివరించారన్నారు. తుఫాన్ నష్టాన్ని మదింపు వేయడానికి కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ పౌసుమీబసు నేతృత్వంలోని సిడబ్ల్యూసి డైరెక్టర్ శ్రీనివాస్ బెర్రీ , కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తిసింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా, రాష్ట్ర పౌరసరఫరాల సంచాలకులు ఢిల్లీరావుతో కూడిన బృందం జిల్లాకు విచ్చేయగా ముందుగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ స్వాగతం పలికి జిల్లా స్థాయి అధికారులతో కలిసి నష్టాలు అంచనాలను నివేదించారు. రైతుల ఆర్థిక పరిస్థితిని బట్టి అవసరమైన పరిహారాన్ని అందించే దిశగా కేంద్రానికి నివేదించడం జరు గుతుందని బృందం తెలిపిందన్నారు. పంట నష్టానికి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని బృందం తెలిపిందన్నారు. తుఫాన్ కు ముందు తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలు పునరావాస కేంద్రాలు తాత్కాలిక సహాయం ఉపశమన చర్యలను జిల్లా కలెక్టర్ బృంద సభ్యులకు విశదీకరించారు. జిల్లాలో చెట్టు పడి ఒక మహిళ చనిపోయారని తెలిపారు. వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగిందని, పంట కోత నూర్పుళ్ళ దశలో తుఫాన్లు రావడం రైతాంగానికి తీరని నష్టం వాటిలిందన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ, ఆక్వా చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ఓహెచ్ఎస్ఆర్లు , విద్యుత్తు స్తంభాలు వంటి మౌలికవసతులు దెబ్బతిన్నాయని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 1,60,000 ఎకరాలలో వరి సాగు చేపట్టగా వీటిలో 70 వేల ఎకరాలలో మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం వాటిలిందన్నారు. అదేవిధంగా అరటి తోటలు 2500 ఎకరాలలో దెబ్బతిన్నాయని అదేవిధంగా కూరగాయలు తీగ జాతి పంటలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. జియో కో-ఆర్డినేట్స్ తో సహా బృంద సభ్యులకు పంట నష్టాలను వివరించామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, జాతీయ రహదారులు తదితర శాఖలకు జరిగిన నష్టాలను ఆయా శాఖల అధికారులు బృంద సభ్యులకు నివేదికలు ఛాయాచిత్రాల ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారన్నారు ప్రతి ఏడాది తీర ప్రాంతంలో తుఫాన్ చూపుతుందని అయినప్పటికి మొ%శీ%థా తుఫాను తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. కేంద్ర బృందం పంట నష్టాలపై సానుకూలంగా స్పందించిందని సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు కేంద్ర బృందం మరొక్కసారి సమావేశమై నష్టాలపై సమీక్షించి తుది నివేదికను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి బోసుబాబు, ఉద్యాన అధికారి బి.వి.రమణ, ఆర్డీవో పి శ్రీకర్, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఊబలంక ఎస్ వి జి స్కూల్ విద్యార్థి



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అండర్ 17 విభాగం రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో ఊబలంక ఎస్విజి స్కూలుకి చెందిన కొప్పిశెట్టి శశాంక్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ రామకృష్ణ, కరస్పాండెంట్ వి.జగపతి రాజు, ప్రిన్సిపాల్ కిషోర్, పి ఈ టీ ప్రసాద్, ఏం ఈ ఓ బి.ప్రసాద్ రాజు, స్కూలు సిబ్బంది అభినందించారు. వీరు మహారాష్ట్ర లో జరిగే జాతీయ స్థాయి నెట్బాల్ పోటీలలో పాల్గొంటారని పీ. ఇ. టి ప్రసాద్ తెలియజేశారు.

## స్కూల్ బస్సు క్రింద పడి అమ్మాయి మృతి



ప్రజా భూమి ప్రతినిధి- కొత్తపేట

ఆత్రేయపురం - మండల పరిధిలో వెలిచేరు గ్రామంలో మంగళవారం ఉదయం తీవ్ర విషాదం నెలకొంది. నాగిరెడ్డి హరిణి వరలక్ష్మి అను అమ్మాయి వాళ్ళ అమ్మతో కలిసి అన్నయ్య పవన్ ను స్కూల్ బస్సు ఎక్కించుటకు వెళ్ళగా, అమ్మాయి ఉన్నట్టుండి వేగంగా పరిగెత్తుకొని, వెళుతున్న స్కూల్ బస్సు వెనకాల చక్రాల కింద పడిపోవడంతో, బస్సు వెనుక చక్రాలు అమ్మాయి తలకు తగలడంతో బలమైన గాయం తగలడం వల్ల అమ్మాయి అక్కడికక్కడే చనిపోయింది. ఇదే విషయమై ఆ అమ్మాయి తల్లి నాగిరెడ్డి సురేఖ ఇచ్చిన ఫిర్యాదుపై ఆత్రేయపురం ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- ఆలమూరు మండలంలో రూ. 6.6కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు.
- నర్సిపూడి - వెదురుమూడి రహదారి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు.
- జొన్నాడ - మండపేట రహదారి మరమ్మత్తు పనులను మొదలుపెట్టిన ఎమ్మెల్యే బండారు.



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన ఆలమూరు మండలం నర్సిపూడి వద్ద రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ.3.85కోట్లతో నూతనంగా నిర్మించనున్న నర్సిపూడి - వెదురుమూడి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర రహదారి అభివృద్ధి నిధులు రూ.2.75 కోట్లతో చేపట్టనున్న జొన్నాడ - మండపేట రహదారి మరమ్మత్తు పనులను కొత్తూరు సెంటర్ లో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆలమూరు మండలంలో ఒకేరోజు రూ.6.6 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రమేష్ రాజు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజుకి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల.
- రమేష్ రాజు పార్ధివదేహాన్ని మోసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - మంగళవారం ఉదయం అకాలమరణం చెందిన కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు. ఆయన మరణవార్త తెలిసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వేదిరేశ్వరం గ్రామంలోని ఆయన గ్రహం వద్ద పార్థివ దేహనికి వేరు వేరుగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రమేష్ రాజు అకాలమరణం తీరని లోటని అన్నారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రమేష్ రాజు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆయన పార్ధివదేహాన్ని చూసి చాలా భావోద్వేగానికి గురయ్యారు. స్వయంగా పార్ధివదేహాన్ని మోసి గౌరవ నివాళులు అర్పించారు. రమేష్ రాజు గ్రామ అభివృద్ధి , ప్రజల పట్ల చూపిన సేవా దృక్పథం చిరస్మరణీయమైనవి. ఆయన ఆకస్మిక మరణం మాకు తీరని లోటని ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి, సన్నిహితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# స్వతంత్ర చరిత్ర తెలుసుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం.

### డా. చప్పిడి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

స్వతంత్ర చరిత్రను ప్రతీ ప్రతి భారతీయుడు తెలుసు కోవాల్సినల. అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.అలాగే వందేమాతరం గేయం - భారతీయ దేశభక్తి గాథకు శాశ్వత చిహ్నం అని కృష్ణ గోపాల్ లు నాని అన్నారు .కాకినాడ జిల్లా స్థానిక గాంధీ నగర్ పార్క్ నందు గాంధీ పార్క్ ఫిట్ నెస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన వందేమాతరం 150 సంవత్సరాల సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సామజిక వేత్త, స్వాతంత్ర సమరయోధుడు అలై కృష్ణ గోపాల్ లు నానిని ముఖ్య అతిధులు, అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు . అనంతరం డా. చప్పిడి మాట్లాడుతూ మన దేశ చరిత్ర చాలా గొప్పది అని స్వాతంత్ర పోరాటం లో అసువులు బాసిన పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని తెలిపారు ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తెలుసుకోవాలని అన్నారు ఈ పోరాటం లో భాగంగా 2 సంవత్సరాలు జైలు జీవితం గడిపి మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు మన మధ్య ఉన్న లునాని ని సత్కరించుకునే అదృష్టం మనకు రావడం గొప్ప విషయం అని అన్నారు. లునాని మాట్లాడుతూ దేశభక్తి భావాన్ని మేల్కొల్పిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాతకు అర్పితమైన గౌరవ సూచకంగా మన హృదయాల్లో నిత్యజీవిగా నిలిచిందని.ప్రతి పౌరుడు వందేమాతరం గీతం యొక్క అర్థం, ఆత్మను స్మరించుకోవడం ద్వారా దేశభక్తిని పెంపొందించుకోవాలని వందేమాతరం - మన జాతీయ గర్వానికి ప్రతీక అని అన్నారు. ప్రముఖ న్యాయవాది పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీపార్క్ కు ఏంతో విశిష్టత ఉందని ఇక్కడ 1923 లో ఏఐసీసీ సమావేశం నిర్వహించడం జరిగిందని అంతటి మహోన్నత ప్రాంతంలో ఈ రోజు మనం ఈ కార్యక్రమం నిర్వహించడం మన అదృష్టం అని అన్నారు ఈ కార్యక్రమం లో ఆనందలహరి కళావేదిక వద్ద గాయకులచే వందేమాతరం గేయాన్ని, దేశభక్తి గేయాలను ఆలపించడం జరిగింది అలాగే చిన్నారులచే అల్లూరి సీతారామరాజు నాటకం వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో , అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వరరావు, కె. బి ప్రతాప్, కార్యదర్శి కలిదిండి శ్రీనివాస్, కోశాధికారి దొరబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీధర్, కూటమి నాయకులు చలపతి, బండి సుజాత, మోనా, దీప్తి,వాసిరెడ్డి కుమార్, జొన్నాడ వెంకటరమణ,గోడి వెంకట్ సత్యవతి, ఆనందలహరి కుటుంబం ప్రియ,ఆకుల శ్రీనివాస్, వనుం ఉపేంద్రనాథ్, దేవాంత్, అరుణ్, లావణ్య, ప్రసన్న, వి. వి. ఎస్ రావు,అప్పాజీ, సత్యం, అనిల్, మూర్తి, అరుణాకర రావు, అప్పారావు, సత్యనారాయణ,దేవి, జోగమణి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయంలో సామూహిక విశేష లక్ష పత్రి పూజ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో సామూహిక విశేష లక్షపత్రి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, సూర్య నమస్కారాలు,హోమం ఇత్యాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ అధినేత సత్తి సుబ్బారెడ్డి దంపతులు, చింతపల్లి చినవెంకటరెడ్డి దంపతులు, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి వీరభద్రరావు, చోడిశెట్టి వీరభద్రరావు, చక్కా తాతాజీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## పంటల నష్టం అంచనా కమిటి కేంద్ర బృందాన్ని కలసిన మాజీ ఎంపి చింతా అనూరాధ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మొంథా తుఫాన్ నేపథ్యంలో వ్యవసాయ పరంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి అమలాపురానికి విచ్చేసిన కేంద్ర కమిటీ సభ్యులను అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ వైయస్ఆర్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి బాబీ జున్నూరి వెంకటేశ్వర రావు.కర్రి నాగిరెడ్డి. వైయస్ఆర్సీపీ నాయ కులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మొంథా తుఫాన్ కారణంగా డా. బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను ఆదుకోవడంలో అలస త్వం వహిస్తోందని కమిటీకి తెలిపారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, అవసరమైన సాయాన్ని అందించాలని కోరుతూ చింతా అనురాధతో పాటు రైతులు ఇతర నాయకులు కేంద్ర కమిటీ సభ్యులకు వినతి పత్రాన్ని అందజేశారు.

## మోడరన్ హ్యుమానిటీ క్లబ్ 31వ యూనిట్ చైర్మన్‌గా సూర్య సత్తిబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యుమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా జి. వి. రావు సోమవారం ద్రాక్షారామ సూర్య విద్యాసంస్థల భాగస్వామి దొడ్డ సత్తిబాబు, సూర్యకుమారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మోడరన్ హ్యుమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను సత్తిబాబుకు,రావు తెలియజేసారు.హ్యుమానిటీ క్లబ్ యూనిట్స్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు సత్తిబాబు సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్దంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. “ఆకలి లేని సమాజం” అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించి మద్దతుగా నిలుస్తారని జి.వి.రావు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## మోడరన్ కంటి వైద్య శిబిరంలో ఎంపికైన వారికి శస్త్ర చికిత్సలు

### -13 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం ముచ్చుమిల్లి రోడ్డు ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహించిన సంగతి విదితమే..వీరిలో 13మందికి కంటి ఆపరేషన్ అవసరం అని వైద్యులు నిర్ధారించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. వీరికి సోమవారం వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.కంటి సంబందిత సమస్యలతో బాధ పడేవారికి కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం అందజేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని జి.వి.రావు ఈ సందర్భంగా కొనియాడారు. మోడరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల రావు ఆనందం వ్యక్తం చేసారు.

## సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రభుత్వంపై భరోసా ఏర్పడుతుంది

అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచన



**ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేని పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను, పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ప్రజలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులు సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా ప్రజలకు లభిస్తుందని , అందుకు అనుగుణంగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి సూచించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

సంరక్షకుని కోల్పోయిన ఆసరాగా నిలిచిన బీమా



**ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు**

వేలేరుపాడు మండలం సంత బజారు కి చెందిన బల్లా, సన్నిత్ కుమార్ (నాని ) అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఇరువై వేల రూపాయలు(20000) ప్రీమియం కట్టి పాలసీ తీసుకోవడం జరిగింది, ఈ యొక్క వ్యక్తి పాలసీ కట్టిన ఆరు నెలల తరువాత మరణించడం జరిగింది, పాలసీ తీసుకున్న ఈ యొక్క వ్యక్తి యొక్క నామిని అయిన బల్ల, జ్యోతికి 5, 40,168 రూపాయల చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా వేలేరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ మరియు టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన ప్రధాన కార్యదర్శి సంజయ్, సిపిఐ కార్యదర్శి రాము, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఏ జి ఎం చిరంజీవి లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పాలసీ తీసుకోవడం అనేది కుటుంబ భాధ్యత అని, ప్రాణం విలువ తెలిసిన వారు తప్పకుండా ఈ రోజుల్లో పాలసీ తీసుకోవాలన్నారు, బళ్ళ, నానీ కేవలం 20000/ పాలసీ తీసుకుని మరణించినా తన కుటుంబానికి భరోసా ఇచ్చాడన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో ఏలూరు మేనేజర్ నాగార్జున,అసిస్టెంట్ మేనేజర్ జాన్, డివో చింతపల్లి,ప్రకాష్, ఎస్ వో బద్దుల,శివరామ్ ప్రసాద్, చింతలపూడి మేనేజర్ కిరణ్ బాబు మరియు ఏలూరు బ్రాంచ్ ఎంప్లాయిస్, డి వొస్, ఎస్ వో లు చింతలపూడి బ్రాంచ్ ఎంప్లాయిస్ మరియు డి వో లు, ఎస్ వో లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారుల బృందం

- స్పిల్ వే, డయాఫ్రమ్ వాల్ పరిశీలన
- ప్రాజెక్ట్ గురించి వివరించిన జలవనరుల శాఖ అధికారులు , ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులు



**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

పోలవరం ప్రాజెక్టును మంగళవారం మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారుల బృందం సందర్శించి,. ప్రాజెక్టులోని కీలక నిర్మాణ ప్రాంతాలను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్ట్ డిఈ బాలకృష్ణ, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ . గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతున్న తీరును అధికా రుల బంధానికి వివరించారు. మహారాష్ట్ర అధికారుల బృందం తొలుత జలవనరుల శాఖ , ఎం ఈ ఐ ఎల్ అధికారులతో సమావే శం అయ్యారు. ప్రాజెక్ట్ నిర్మాణం, అందులోని కీలక అంశాలను బృందానికి వారు వివరిం చారు. ఆ తరువాత నమూనా ప్రాజెక్ట్ని పరిశీలించారు. అక్కడ ప్రాజెక్ట్లోని కీలక నిర్మాణాల గురించి తెలుసుకున్నారు. నమూనా ప్రాజెక్ట్ను వీడియో తీసుకున్నారు. ప్రధానంగా స్పిల్ వే గేట్ల తయారీ, వాటి బిగింపు, నిర్వహ ణకు ఉపయోగించిన సాంకేతికతను గురించి అధ్యయనం చేశారు. మహారాష్ట్ర బృందంలో ఎస్ఈలు శ్రీరామ్ హజారే, రవీంద్ర వాన్ ఖడే , ఈఈలు పరంజిత్ సింగ్ జునేజా, తుషార్ మెట్కార్, గణేష్ భగత్, డీఈలు ఉమేష్ పచ్చపోర్, ధనంజయ్ షిండే, అనిల్ రాథోడ్, రవీంద్ర విశ్వకర్మ, గణేష్ ఇంగ్లే తదితరులు ఉన్నారు. మహారాష్ట్ర బృందం ప్రపంచంలోనే ఎక్కువ వరద నీటిని డిశ్చార్జ్ చేసే పోలవరం స్పిల్ వే, దాని గేట్లు , గేట్ల ను ఆపరేట్ చేసేందుకు ఏర్పాటు చేసిన సిలిండర్లు పరిశీలించారు. వాటి పనితీరు అడిగి తెలుసుకున్నారు. వాటి నిర్మాణానికి పట్టిన సమయం, ఎంత మంది కార్మికులు, సాంకేతిక, ఇతర సిబ్బంది పని చేశారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలవరం ఎగువ, దిగువ కాఫర్ డ్యాములు , డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, ఫిష్ లాడెర్ పరిశీలించారు. ఇక్కడ ఉపయోగిస్తున్న యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరంగా తెలుసుకున్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు.

## సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల కృషికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది



- జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటాను
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు**

సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల కృషికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 23వ తేదీన జరగనున్న జర్నలిస్టుల కార్తీక వనసమారాధన మహొత్సవ పోస్టర్లు ఎమ్మెల్యే వారిచేతుల మీదుగా ఆవిష్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విలువలతో కూడిన జర్నలిజం ద్వారానే సమాజానికి మరింత మేలు జరుగుతుంది అని, కొందరి స్వార్థ ప్రయోజనాల వల్ల, అసత్య కథనాల వల్ల మీడియా పట్ల సమాజంలో నానాటికి దిగజారిపోతున్న గౌరవాన్ని తిరిగి నిలబెట్టి, ప్రజల్లో అభిమానాన్ని, నమ్మకాన్ని చూరగొనెల జర్నలిస్టులు కృషి చేయాలని, నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తూ, ప్రజలకు సమాచారం అందించటం కోసం తాపత్రయ పడుతూ ఎంతో మంది జర్నలిస్టులు తమ జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారని, చేస్తున్నారని, అటువంటి ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.. నిరంతరం పని ఒత్తిడిలో జీవించే జర్నలిస్టులకు ఈ విధంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం వల్ల వాళ్లకి కొంత ఆహ్లాదకరమైన వాతావరణం లభించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపీ డబ్ల్యూజేఎఫ్) ఏలూరు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జబీర్,వై.వి హరీష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శేఖర్, కళ్యాణ్, సత్యనారాయణ, మిల్టన్, శ్రీనివాస్, ప్రతాప్, నాగేశ్వరరావు, దొరబాబు, సన్నీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి సంతకాల సేకరణ



**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం**

మండలంలోని పాలకుంటలో పోలవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వైయస్సార్సీపీ మండల కన్వీనర్ అల్లూరి. రత్నాజీ, రెడ్డి గణపవరం వైస్సార్సీపీ పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కణితి. దుర్గారావు నాయకత్వంలో మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ఎత్తున సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో రాష్ట్రంలోని పేద విద్యార్థుల వైద్య విద్య ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ఈ దుర్మార్గపు చర్యను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని, పేదల కనీస అవసరమైన వైద్యం కూడా ధనవంతుల చేతుల్లోకి వెళ్లిపో తుందని అన్నారు. దీనికి నిరసనగా బుట్టాయగూడెంలో ఈ నెల,12వ తేదీ, బుధవారం ప్రజాఉద్యమ ర్యాలీ చేపట్టనున్నట్లు బాలరాజు తెలిపారు. పార్టీ అధినేత జగన్ ఆదేశాల మేర కు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ ర్యాలీలు, ప్రదర్శనలు చేపడుతున్నట్లు తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవ ర్గంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ చేస్తున్నట్లు చెప్పారు.

## మంత్రి నిమ్మల సమక్షంలో కొలువుతీరిన చినగోపురం పాలకవర్గం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసియున్న శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం( చినగోపురం) పాలకవర్గం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సమక్షంలో కొలువు తీరింది. ట్రస్ట్ బోర్డు కమిటీ చైర్మన్గా రేపాక నాగ వెంకటరత్న ప్రవీణ్ భాను, ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యులుగా శేష భట్టర పవన్ విజయకుమార్, గోనేటి నాగ లీల, మై గోపుల పద్మజ, కాసాని శశిరేఖ, పాశం సీతామహాలక్ష్మి, మల్లవోలు సురేష్, వరదా శేషు కుమార్, బుడుతి నాగ మాధురి, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బంగారు ఉషారాణి, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కె. వి. ఆర్ నరసింహారావు, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, జీవి, ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, తులా రామలింగేశ్వర రావు, సిడగం సురేష్ పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా సాగుతున్న టెన్నిస్ పోటీలు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న చెరుకూరి బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు నరసాపురం లోని రెండు కోర్టుల లోను, పాలకొల్లులోని రెండు కోర్టుల లోను ఆసక్తిగా జరిగాయి. పోటీ లు ఉత్కంట భరింతం గా సాగుతున్నాయి.45, 55, 65 70 సీనియర్స్ విభాగాలుగా జరిగిన ఈ మ్యాచ్లలో మంగళవారం జరిగిన పోటీలలో విజయతలుగా నిలిచిన వారి పేర్లను ఆర్గనైజింగ్ కార్యదర్శి గొట్టుముక్కల భూన్ రాజు వెల్లడించారు.

## టికెట్స్, అభిషేఖాలపై ఆదాయం రూ.4,44,857

ఈ ఓ శ్రీనివాస్ రావు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు పట్టణములో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామ లింగేశ్వర స్వామి దేవస్థానము నందు సోమవారం నాడు టికెట్స్ పై వచ్చిన ఆదాయం వివరములు అభిషేకం టికెట్స్, వగైరాలపై 4 లక్షల ఏడు వేల 117 రూపాయలు లడ్డు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయ వివరము 37,740 వెరసి మొత్తము 4 లక్షల 44 వేల 857 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి ముచర్ల శ్రీనివాస రావు తెలిపారు.

## వాడాలి రైతు సేవ కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన వీరమల్లు నరసింహారావు

**ప్రజాభూమి ప్రతినిధి - ముదినేపల్లి**

ఏలూరుజిల్లా కైకలూరునియోజకవర్గం ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మిల్లర్లకు ధాన్యం పంపే వాహనానికి పచ్చజెండా ఊపి ఏవో బి వేణుమాధవ్ తో కలిసి ప్రారంభించిన కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహరావు ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో రైతుల సమక్షంలో రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి నాణ్యత ప్రమాణాల ప్రకారం కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యం అమ్ముకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిదన్నారు. దళారులు , మధ్యవర్తులు , మిల్లర్ల చేతులో రైతు నష్టపోకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతు ధాన్యన్ని అమ్మిన 48 గంటల లోపే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కట్ట కోటయ్య , మారగాని వీర శంకర్రావు , కట్ట రామయ్య



, గొర్రెల అర్జున్ రావు , వి ఏ ఏ సంధ్య , విఆర్ఓ పద్మావతి , టిడిపి యూనిట్ ఇన్చార్జ్ వీరమల్లు శేష తదితరులు పాల్గొన్నారు.

## గురజా గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన జయ మంగళ వెంకటరమణ



**ప్రజాభూమి ప్రతినిధి - ముదినేపల్లి**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ. ముదినేపల్లి మండలం. గురజ గ్రామంలో. జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల జనసేన పార్టీ నాయకులు : మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు: వర్రే హనుమాన్ ప్రసాద్ మండల ప్రధాన కాయదర్శి : భూపాల నాని, సంయుక్త కార్యదర్శి : వడ్లని ఆంజనేయులు, ఏఎన్ బాబు, మొటేపల్లి హనుమాన్ ప్రసాద్, కలిదిండి మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్నబాబు, కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, మైగాపుల రామాంజనేయులు, మండవల్లి మండల జనసేన నాయకులు చెన్నంశెట్టి నందకిషోర్, ఐటి కోఆర్డినేటర్ కడిమి శివబాబు ,తణుకుల రవితేజ, ఖాదర్ బాషా, నీటి సంఘం ప్రెసిడెంట్ గుడిసేవ సురేష్. గురజ గ్రామ పార్టీ నాయకులు అధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాల కృష్ణ, షేక్ యాసిన్ గజారావు, సురేష్, పోకల సాయి పవన్ కుమార్, శీలం మురళి కృష్ణ, ధనుష్ బొర్రా విన్నకోట సుధీర్, వీరిశెట్టి కొండ ముప్పిరిశెట్టి వెంకటేశ్వరరావు శీలం కిరణ్ కుమార్, వీర మహిళ శీలం నాగమణి పాల్గొన్నారు.

## దగ్గులూరులో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో రజకుల చెరువు గట్టు వద్ద 100 కేవీ, గవరపేట కాలనీలో 16 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు ఒకే రోజున రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఇ రామకృష్ణ, ఏ ఈ శ్రీనివాసు, ఎల్ ఐ శ్రీనివాసు నాయకులు సర్పంచ్ కనకబద్రం పాముల రజిని కుమార్, ఎంపీటీసీ సాగ సత్యనారాయణ, అందే కోటి వీరభద్రం, కలిదిండి రామచంద్రరాజు, సామంతపూడి అవతార్ రాజు వరద ధనరాజు, వరద బసవయ్య, ఇంటి బాల సత్యనారాయణ, రాపాక వెంకటేశులు, వాస మహేష్, బాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ రెవెన్యూ అధికారుల అంతర్గత బదిలీలు : పోలవరం తహశీల్దార్ బి సాయిరాజ్

**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

జంగారెడ్డిగూడెం డివిజన్ పోలవరం మండలం లో పరిపాలన సౌలభ్యం దృష్ట్యా గ్రామ రెవిన్యూ అధికారులను అంతర్గత బదీలు చేస్తూ ఉత్తర్వులు జారిచేయడం జరిగిందని పోలవరం తహసిల్దార్ సాయిరాజు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. పోలవరం మండలంలో పనిచేయుచున్న గ్రామ రెవిన్యూ అధికారుల పని తీరును , ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారం నందు వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం లో అశ్రద్ధ, నిర్లక్షం పరిగణ లోనికి తీసుకుని పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఈ గ్రామ రెవిన్యూ అధికారుల మార్పులు చేయడం జరిగిందని తహసిల్దార్ అన్నారు. ప్రస్తుతం పట్టిసీమ, వెంకటాపురం విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న ఎన్ బాపిరాజును పోలవరం- 3 విఆర్ఓ గా. చేగొండపల్లి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న బి రమాదేవి ని పట్టిసీమ, వెంకటాపురం విఆర్ఓ గా. ప్రగడపల్లి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న షేక్ లాల్ షరీఫ్ ను చేగొండపల్లి వీఆర్వోగా. గడ్డపల్లి విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్ భవానిని గడ్డపల్లి ,ప్రగడపల్లి విఆర్ఓ గా. పోలవరం-3 విఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వై గాంధీని పోలవరం 1, 2 వీఆర్వో గా అంతర్గత బదీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోనికి వస్తాయని పై తెలిపిన గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ ప్రస్తుతం పనిచేయుచున్న దార్జి గ్రామములకు చెందిన యావత్తు రికార్డ్ మంగళవారం కొత్త గా నియమించిన వారికి అప్పగించి, తమకు కేటాయించిన గ్రామమునకు చెందిన యావత్తు రికార్డ్ స్వాదీనము చేసుకొని విధులను సక్రమముగా విధులు నిర్వహించాలని తహసిల్దార్ సాయిరాజు ఆదేశించారు.



### ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్

# 138 వ జయంతి వేడుకలు పాల్గొన్న కాలేజీ ప్రిన్సిపల్ కేశవరావు

**ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బీ హెచ్ ఎల్ జూనియర్ కాలేజ్ లో భారతరత్న స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి కార్యక్రమాలు ఆర్ఆర్బీ హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పిఠాపురంలో కళాశాల ప్రిన్సిపల్ ఊటుకూరు కేశవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి వి కాశీ విశ్వనాథం, శోభన్ బాబు, కళాశాల ఏజీఎం సి హుస్సేన్ మోయుద్దిన్, కళాశాల లెక్చరర్స్ డాక్టర్ శారద, రామకృష్ణ, నాగేశ్వరరావు రెడ్డి, ఈ జె డానియల్, చిన్నబ్బాయి, శ్రీనివాస స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లా సురేష్ కుమార్, లింగోలు సురేష్ కుమార్ తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడుతూ దేశ విభజన సమయంలో హిందూ ముస్లిం ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు



శ్రీ అజాద్ అని అన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, ఆజాద్, బాలగంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్ వంటి జాతీయ నాయకులు ఎంతగా పోరాడినప్పటికీ మహమ్మద్ అలీ జిన్నా ఆధ్వర్యంలో అఖండ భారతదేశం ఇండియా పాకిస్తాన్ గా విడిపోయింది. గొప్పతత్వవేత్తగా, దార్శనికునిగా, విద్యావేత్తగా, రాజనీతిజ్ఞుడిగా పత్రికా రంగంలో ఆయన తనదైన ముద్ర వేసి ఆయన ప్రారంభించిన అల్ హిలాల్ అనే దినపత్రికలో బ్రిటిష్ వారి ఆకృత్యాలను ఆగడాలను ఎండగట్టి స్వాతంత్రం కావాలనే భావన ప్రజలలో రగిలేటట్లుగా ఆయన ఎన్నో రచనలు చేశారు. తరువాత అల్బలాగ్ అనే మరో పత్రికను కూడా ప్రారంభించారు. ఇది కూడా జాతీయ చైతన్యానికి మార్గదర్శిగా నిలిచింది. 1920లో జరిగిన ఖిలాఫత్ ఉద్యమము, నాన్ కోపరేషన్ మూమెంట్, క్విట్ ఇండియా వంటి గొప్ప ఉద్యమాలలో గాంధీకి వెన్నంటి నిలచి గొప్ప దేశభక్తుడిగా తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించిన మహనీయుడు ఆయన. దేశ ఐక్యత, మతసహనం మరియు విద్యాభివృద్ధి పట్ల ఆయనకు ఘాఢమైన నిబద్ధత ఉంది. అందువలననే స్వాతంత్ర అనంతరం ఆయనకు హోం మినిస్టర్ అయ్యే అవకాశం ఉన్నప్పటికీ తనంతట తానుగా విద్యాశాఖ ఎంచుకొని స్వతంత్ర భారతదేశపు మొట్టమొదట విద్యామంత్రిగా జాతీయ విద్యా విధానాన్ని రూపొందించిన మహనీయుడు. విద్యా విధానం ఆయన ప్రవేశపెట్టినదే. కేంద్ర విద్యా మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయనకు 1992 వ సంవత్సరం లో మరణానంతరం భారతరత్న అవార్డును ప్రకటించారు. ఆయన ఆత్మకథ ఇండియా విన్స్ ఫ్రీడం ప్రసిద్ధ గ్రంథం. ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమైనదని అజాద్ చూపిన బాటలో యువత అంతా నడిచి భారత దేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేసి ఆయన ఆత్మకు శాంతి కలిగేలా ప్రవర్తించాలని అట్లు కాని నాడు ఇలాంటి పెద్దల జయంతులు వర్ధంతిలు ఎన్ని జరుపుకున్నా నిష్ప్రయోజన మని యువత ఈ విషయాన్ని గ్రహించి మంచి పౌరులుగా దేశానికి సేవ చేసి దేశాభివృద్ధికి పాటుపడాలని ప్రిన్సిపాల్ కేశవరావు పిలుపునిచ్చారు.

# యువతి యువకులు తమలోని దాగి ఉన్న కళా నైపుణ్యాలు ప్రదర్శించాలి

### ఎంపీ హరీష్ బాలయోగి

**ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా మంగళవారం కాకినాడ సెట్రాజ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో యువజన ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ ప్రతి యువత లో అంతర్లేనంగా ఒక్కొక్క నైపుణ్యం దాగి ఉంటుందని దానిని వెలికి తీసి ప్రదర్శించిన నాడే సమాజంలో ఒక విశిష్ట స్థాయి వ్యక్తిగా నిలబడతామని యువతకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జానపద కళ నృత్య బృందం గేయ బృందం, కవితలు రాయటం ఉపన్యసించటం, బొమ్మలు పెయింటింగ్ వేయడం, ఇన్నోవేషన్ కథ వ్రాయడం మొదలకు పోటీలు స్థానిక కిమ్స్ కళాశాలలో జానపద ఉత్సవాలు 2025 ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన హరీష్ యువతతో మాట్లాడుతూ స్వామి వివేకానందనం యువత స్ఫూర్తిగా విద్యతోపాటు క్రీడలు మానసికల్లోత్సవాలు పెంపొందించుకోవాలని సూచించారు. సెట్ రాజ్ సంస్థ సీఈవో కె ఎస్ వి కాశీ విశ్వేశ్వరరావు న్యాయం నేతలు ఈ సమావేశంలో పాల్గొని సుమారు 81 మంది పాల్గొన్న యువ దినోత్సవాలలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ పోటీలలో ఇన్నోవేషన్ ట్రాక్లో ఎం మోహన గ్రూప్ ప్రథమ స్థానం, జి భార్గవి గ్రూప్ ద్వితీయ స్థానం, జానపద నృత్యం గ్రూపులో ఎల్ వెంకటలక్ష్మి గ్రూపు ప్రథమ స్థానం మీ ఆయన గ్రూప్ ద్వితీయ స్థానం, కొండేటి సుమంత గ్రూపు తృతీయ స్థానం సాధించారు. జానపద గేయాల గ్రూపులో కే నాగలక్ష్మి గ్రూపు ప్రథమ స్థానం, తోట నికిత గ్రూపు ద్వితీయ స్థానం, కే జ్యోతి నాగ ప్రవల్లిక గ్రూప్ తృతీయ స్థానం సాధించారు. ఉపన్యాసంలో షారోన్ డాకే ప్రథమ స్థానం, తమన్నా షకీలా ద్వితీయ స్థానం, ఎం జె ఎస్ ప్రేమ్ రెడ్డి తృతీయ స్థానం సాధించారు. కథ రాయడంలో బి సౌదామిని శ్రీ కమలిక ప్రథమ స్థానం, వి జాహ్నవి ద్వితీయ స్థానం, ఆర్ఎస్ దివ్య తృతీయ స్థానం సాధించారు. పెయింటింగ్ లో ఈ సత్య వర్ధన్ ప్రథమ స్థానం, కెవిపి సంతోష్ ద్వితీయ స్థానం, పి మౌనిక తృతీయ స్థానం సాధించారు. కవిత్వం రాయడంలో మంచాల మోహిత్ ప్రథమ స్థానం, ఎం ఐశ్వర్య ద్వితీయ స్థానం, ఎస్సా సూపర్మిక తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు.




## ఆటో డ్రైవర్లుకు అవగాహన సదస్సు

-సి.ఎ.శ్రీనివాస్



**ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మంగళవారం పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్ ఎస్సై మణికుమార్ మరియు స్టేషన్ సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ రోడ్ మరియు బస్ షెల్టర్ సెంటర్ వద్ద ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలు, మరియు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ప్రయాణికులతో మర్యాదగా, సహనంగా ప్రవర్తించాలి మరియు ఎటువంటి వివాదాలు లేకుండా సురక్షితంగా ప్రయాణం జరగేలా చూడాలని సూచించారు. అదనంగా, ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించిన అన్ని అవసరమైన రికార్డులు ు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మొదలైనవి ఎల్లప్పుడూ తమతో ఉంచుకోవాలని, కొత్తగా విధించిన జరిమానాలు మరియు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సంభవించే ప్రమాదాలు, ప్రాణనష్టం మరియు చట్టపరమైన పరిణామాల గురించి కూడా హెచ్చరించి, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంకెన్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, అధిక వేగం, నిర్లక్ష్యం వంటి కారణాలను నివారించాల్సిన అవసరాన్ని వివరించారు.

ఇకపుడు, పట్టణంలో లేదా రోడ్లపై అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, లేదా సామాను కనబడిన సందర్భంలో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదే విధంగా, ఆటో డ్రైవర్లు డ్రగ్స్ మరియు వాటి వినియోగం నుండి పూర్తిగా దూరంగా ఉండాలని, అలాంటి వ్యసనాలు వారి జీవితం మరియు కుటుంబ భవిష్యత్తును నాశనం చేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లలో ట్రాఫిక్ అవగాహన, ప్రజా భద్రత పట్ల బాధ్యత, మరియు చట్టపరమైన క్రమశిక్షణ పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆలమూరు - రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈనెల 26న హలో మాల-చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు అన్నారు. మంగళవారం ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు గంటా మనోహర్ దాస్ ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సీఆర్పీ సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సీఆర్పీ సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఆర్మీ స్టేట్వర్కింగ్ ప్రెసిడెంట్ బోణీ సంజయ్ కుమార్, ఆంధ్రా మాల మహానాడు కార్యదర్శి వాడే సురేంద్ర, బహుజన ఆర్మీ నాయకులు బోణీ ప్రసాద్, ఆంధ్ర మాల మహానాడు మండల సెక్రటరీ వరిగేటి సుధాకర్, జొన్నాడ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రొక్కాల బాలరాజు, పోలినాటి రమేష్, మండల దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కేంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గత ఎన్నికల అనంతరం నుంచి ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ.

**ప్రజాభుమి ప్రతినిధి-జగ్గంపేట**



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కేం టీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కేం టీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాత్కాలిక బ్రిడ్జి పనులు చేపట్టిన కలెక్టర్‌కు ధన్యవాదాలు

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**



అన్నవరం బ్రిడ్జి కూలిపోయి ఆరు నెలలు కావస్తున్న దానికి ప్రత్యామ్నాయ దారిని నిర్మించడం లేదని మండలంలోని సిపిఎం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నాడు ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మూడు గంటల వరకునిర్వహించడం జరిగింది. దీనికి స్పందించిన స్థానిక తహసీల్దార్, ఐటీడీఏ ఏవో సారథ్యంలో జిల్లా కలెక్టర్ ని సంప్రదించి 10వ తేదీన తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ధర్నాను విరమించమని సదరు అధికారులు చెప్పడం జరిగింది. దానికి స్పందించిన అఖిలపక్షం ధర్నాను ముగించి బ్రిడ్జి పనులు పదవ తేదీన ప్రారంభించక పోతే 11వ తేదీన మరల ధర్నా చేస్తామని చెప్పి ఆ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం తాత్కాలిక పనులను ప్రారంభించగా, ఈ విషయం తెలిసిన వెంటనే మండల ఎంపీపీ కారం లక్ష్మి, మరియు సిపిఎం పార్టీ నాయకులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు సున్నం రాజులు, సోయం చినబాబు, స్థానిక ఎంపీటీసీ వైసీపీ మహిళా నాయకురాలు బంధం విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనిమిని లీలా కృష్ణ, సిపిఎం పార్టీ మండల నాయకత్వం పంకు సత్తిబాబు కారం సుందరయ్య, పోడియం శ్రీరామమూర్తి గుండుపూడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్, కమ్మిచిచ్చు సత్యనారాయణ, చీరపు తాతబాబు, మోసం చంద్రావు, ముట్టు%శీ% గంగరాజు తదితరులు పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆందోళన చేసినటువంటి అఖిలపక్షానికి మాట ఇచ్చిన కలెక్టర్ మాట ప్రకారం తాత్కాలిక బ్రిడ్జి పనులను చేపట్టడం అభినందనీయమని, అలానే త్వరలోనే శాశ్వత హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేయాలని 3 వ తేదీన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరికీ, సహకరించిన అధికారులు అందరికీ అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

### ఉప్పలగుప్తం లో ప్లాటెడ్ ప్యాక్టరీ కాంప్లెక్స్

# ఎం.ఎస్.ఎం ఈ-పార్క్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి

### ఎమ్మెల్యే ఆనందరావు

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పులగుప్తం**



ఉప్పలగుప్తం లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, ఎం ఎస్ ఎం ఈ పార్కుద్వారా నిరుద్యోగులకు ముఖ్యంగా ఈ ప్రాంతంలో మూడువందల నుంచి నాలుగు వందల మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. సమర్థవంతమైన నిర్మాణం,తక్కువ పెట్టుబడితో వేగ వంతమైన ఉత్పత్తి పెంచేందుకు, ఖర్చు తగ్గించేందుకు,వ్యాపార విస్తరణకు ఆసక్తికరమైన వేదికలను అంది స్థాయన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఉప్పలగుప్తం గ్రామంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలగుప్తంలో ఆరు ఎకరాల 83 సెంట్లు స్థలంలో క్వాయర్ ప్లాంట్ నెలకొల్పడం జరుగుతుందన్నారు. స్థానికంగా కొబ్బరి విలువ ఆధారిత క్వాయర్ పరిశ్రమలకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరగతి కుటుంబాల వారికి ఈ పరిశ్రమలు నెలకొల్పుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు కల్పిస్తాయన్నారు. బహుళ అంతస్తుల పరిశ్రమ భవనాలు,ఉత్ప త్తి, అసెంబ్లీ, నిల్వకోసం ఉపయోగపడే చిన్న యూనిట్లుగా విభజించబడి ఉం టాయన్నారు. ఏ పీ ఐ ఐ సీ జిల్లా పరిశ్రమల కేంద్రం సమన్వయంతో పూర్తి వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. ఎం ఎస్ ఎం ఈ లు మరియు స్టార్టప్‌లు తక్కువ పెట్టుబడి పెట్టి పరిశ్రమలు ప్రారంభించడానికి ఉపయో గపడతాయన్నారు. విధి విధానాలకు అనుగు ణంగా సదుపాయాలు కలిగి ఉంటా యన్నారు ఈ కాంప్లెక్స్ కారణంగా ఎమ్మెస్ ఎం ఇ కు తక్కువ స్థలంలో అధిక సామర్థ్యం, వేగ వంతమైన స్థాపన జరుగుతుందన్నారు. ఎమ్మెస్ ఎం ఈ పార్కుల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వే ప్రోత్సాహకాలు నేరుగా అందుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి 89 పార్కులను ప్రారంభిస్తు న్నరన్నారు. వీటి కోసం వేగవంతమైన అను మతులు లభిస్తాయ న్నారు. రోడ్డు మార్గాలు తదితర వసతు లను కల్పిస్తాయన్నారు క్లస్టర్ డెవలప్మెంట్ ద్వారా సహకారం, విస్తరణ, మార్కెట్ యాక్సెస్ మెరు గుపడుతుందన్నారు. అధునాతన లాజిస్టిక్స్ మరియు గిడ్డంగి సదు పాయాలతో సరఫరా శ్రేణి సమర్థత పెరుగు తుంద న్నారు. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన అన్ని సౌలభ్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు. క్వాయర్ యూనిట్లు స్థాపనకు ముందుకు వస్తే నాబార్డు, స్థానిక బ్యాంకులు ప్రభుత్వాలు రాయితీలతో ప్రోత్సహిస్తాయన్నారు. ఆ దిశగా జిల్లాలోని మహిళలు నిరుద్యోగ యువత ముందుకు వచ్చి తమ కాళ్ళ మీద తమ నిలబడి సుస్థిర జీవనోపాదులను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్డిఓ కే. మాధవి ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే సంకల్పానికి ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీసీ డి జెడ్ ఎం పద్మజ, జిల్లా పరిశ్రమల అధికారి ఎన్. అరుణ ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ఎ. మాధురి. ఏపిడి రాంబాబు తహశీల్దార్ వాసా దివాకర్ .ఎం డి ఒ డి కృష్ణ .ఏపిఓ .సురెంద్ర పంచాయతీరాజ్ జేఈ రాధాకృష్ణ వివిధ శాఖలకు చెందిన అధికారులు పంచాయతీ సెక్రెటరీలు డీసీఎంఎస్ చైర్మన్ డి చంద్రమౌళి ఆముడా చైర్మన్ అల్లాడి శోంబాబు మాజీ జడ్ పి టి సి దేశం శెట్టిలక్ష్మి నారాయణ. సర్పంచ్ కడిమి చిన్నవ రాజు. పేయ్యల దుర్గారావు. రవణం మధు. ఎంపిటిసి తాళ్ల నర్సమ్మ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఐదు విభాగాల్లో మండల కమిటీల ఎన్నిక

**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం**

మండల కేంద్రం రేఖపల్లిలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, రంప చోడవరం నియోజకవర్గం అబ్జర్వర్ కె శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్టీ సెల్, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, రైతు విభాగం ఈ ఐదు విభాగాల్లో మండల కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా మడకం రాజు, కార్యదర్శిగా పాయం భాస్కరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులుగా కోట్ల శ్రీనివాస్, కార్యదర్శి ముత్యాల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అల్లాడి అచ్చిరాజు, కార్యదర్శిగా గోలి సత్తిబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పులి సాహెబ్, కార్యదర్శిగా ఎండి రహీం, రైతు అధ్యక్షుడిగా నాలారపు సత్యనారాయణ, కార్యదర్శిగా సోడే మంచాలు, కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య, వాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, ముత్యాల సిద్ధార్థ, పాయం రామారావు, బొర్రా నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర్, సవలం రాజు, మామిడి రాజు, ముత్యాల రావు, ముత్యాల రమేష్, వాసు, శంకర్, మూర్తి, సుబ్బారావు, గొర్రె కృష్ణ, పోడియం రాజు, రఘు, ఐపతిరావు, దుర్గారావు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 16

బుధవారం 12 ,నవంబర్ 2025


# రైతుల వద్ద నుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## కట్టుంగ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ప్రజలకు అనుగుణంగా, రైతులకు అనుగుణంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం ఆత్రేయపురం మండలం కట్టంగలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం లో ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుఫాను వల్ల పంట నష్టం అధికంగా జరిగిందని, నియోజకవర్గంలో 6614 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారని అన్నారు. రైతులందరికీ న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెక్టార్ వరికి రూ.25వేలు, అరటికి రూ.35 వేలు, మిగిలిన కూరగాయలు పూల తోటలు తదితర పంటలకు రూ.25వేలు నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తుఫాను మరుసటిరోజే ఓడల రేవు వచ్చి జిల్లాలో పర్యటించి రైతుల కష్టాలు తెలుసుకున్నారన్నారు. అన్నదాతల ఇబ్బందులను గమనించి గతంలో ఉన్న ఇన్పుట్ సబ్సిడీలను వరికి రూ.17వేల నుంచి రూ.25వేలకు, అరటికి రూ.34వేల వరకూ పెంచారన్నారు. నియోజకవర్గంలో 13 వేల మందికి 25 కేజీల బియ్యం 5 రకాల నిత్యావసర వస్తువులు అందివ్వడం జరిగిందని తెలిపారు.

29 వేల మందికి అగ్ని కుల క్షత్రియులకు 50 కేజీల బియ్యం 5 రకాల నిత్యావసర వస్తువులు అందివ్వడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. రైతులు ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. సాధారణ రకాలు పండించడం జరుగుతుందన్నారు. 100 కేజీలకు రూ.2,369లు, 75 కేజీల బస్తాకు రూ.1,777లు చొప్పున ఎమ్టీయూ 7029, ఎంటీయూ 1318 రకాలు ఎకరాకు రూ.35బస్తాలు కొనుగోలుకు అవకాశం ఉందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల వద్ద నుంచి ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం రూ.5వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమీకరించడం జరిగిందన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ గురించి దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసే వరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే కట్టుంగలో స్థానిక సమస్యల గురించి నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇంటి స్థలాలు, రజక కమ్యూనిటీ హాలు, సిమెంట్ రోడ్డు తదితర అంశాలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవరం గ్రామంలో శివాలయం వద్ద మహా రుద్రాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట



కార్తీక మాసం సందర్భంగాజగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కొత్త కృష్ణవరం గ్రామంలో విజయేశ్వరీ సమేత విశ్వనాథ్ ఆలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 6:00 నుండి మహా రుద్రాభిషేకము అతి వైభవంగా జరుగుచున్నది. వందలాదిగా యావన్మంది భక్తులు వచ్చి ఈ మహా రుద్రాభిషేకములో పాల్గొన్నారు. ఆ జగన్మాత, పరమేశ్వరుల కృప కటాక్షాలకు పాత్రులవ్వాలని కోరుకుంటూ అవకాశం ఉన్న భక్తులు అభిషేకానికి ద్రవ్యములు తీసుకొచ్చి పూజాకార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈకార్యక్రమానికి ప్రత్యేకతగా గ్రామ స్తులైన భక్తజనం పూర్తిగా మట్టితో ఐదడుగుల ఎత్తైన పార్థివలింగము తయారు చేసి ,కోటి బిల్వార్చన మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు.యువనాయకుడు బొదిరెడ్ల సుబ్బారావు ఆర్ధ్వర్యంలో గ్రామ భక్తజనం కలసి నిర్వహిస్తున్నారు.

## శ్రీ మిత్ర ఎంటర్ప్రైజెస్‌లో ఎంపికైన 20 మందికి ఉద్యోగ అవకాశాలు




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో "ది తేజస్విని ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ" నందు జరుగుతున్న జాబ్ మేళాలో మంగళవారం శ్రీమిత్ర ఎంటర్‌ప్రైజెస్ లో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి 20 మంది యువకులని ఎన్నిక చేయడం జరిగిందని కంపెనీ యాజమాన్యం తెలిపారు,

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం విజయవంతం చేయాలి

### -బుగ్గా మురళీ కృష్ణ,, వైసిపి మండల కన్వీనర్ పోలవరం

ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం



వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజిలా ప్రైవేటికరణకు వ్యతిరేకంగా నవంబర్ 12 న పోలవరం నియోజకవర్గంలో బుట్టాయిగూడెంలో జరిగే ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోలవరం మండల కన్వీనర్ బుగ్గా మురళీ కృష్ణ పిలుపునిచ్చారు.బుట్టాయి గూడెం శివాల యం నుండి తాసీల్దార్ కార్యాలయం వరకు జరగనున్న భారీ ర్యాలీ, తదుపరి అధికారులకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, విజ్ఞాన వంతులు, మేధావులు, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సంఘటితశక్తిగా హక్కులను సాధించుకోవాలి

### -కార్తీక వన సమారాధనలో వక్తల పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

సంఘటిత శక్తిగా ఎదిగిన నాడే హక్కులను సాధించుకోగలుగుతామని వక్తలు పిలుపునిచ్చారు. ముదినేపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి నాయిబ్రాహ్మణ సంఘం రెండవ వార్షిక కార్తిక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం విధి విధానాలు కార్యాచరణ చర్చించారు. అనంతరం వనసమారాధన విశిష్టతను పంచుకుని, అన్న సమారాధనలో పాల్గొన్నారు. సంగీత కచేరీలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సండ్లూరి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు దాలిపర్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శి కోసూరి రమణమూర్తి , సంయుక్త కార్యదర్శి పావులూరి హరికృష్ణ, ట్రెజరర్ గాజులపల్లి రాజశేఖం , సంఘ ప్రముఖులు, నాయిబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ

### -ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ




ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి

పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకే కోటి సంతకాల సేకరణ జరుగుతోందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండలం గురజ గ్రామంలో వైసీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ మండలంలో జరుగుతోందని ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకే ప్రభుత్వాలు పనిచేయాలని వైద్య విధానాన్ని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు వైద్యం అందకుండా పోతుందని , పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం పునారాలోచన చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా సంతకాల సేకరణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేద , మధ్యతరగతి పిల్లలందరూ వైద్య విద్యకు దూరమవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రామరాజు , వైస్ ఎంపీపీ రాచూరి రాధ , నాయకులు కోమటి విష్ణువర్ధన్ , గంటా సంధ్య , మొట్రు ఏసుబాబు , షేక్ అల్లాబక్షు , శీలం రామకృష్ణ , మరీదు వసంతరావు , మీసాల రామకృష్ణ , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్యతతోనే రాజ్యాధికారం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద మంగళవారం ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ, ఏఐటీయూసీ, ప్రజా సంఘాలు, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్.జమాలుల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్.ప్రభాకర్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ లు మాట్లాడుతూ..భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మేధావి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో మైనారిటీల పై దాడులు అధికమయ్యాయన్నారు. 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్.ఫయాజ్ మాట్లాడుతూ..మహోన్నత ఆశయాలతో హిందూ ముస్లిం ఐక్యత కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి డాక్టర్ మౌలానా అబుల్ కలాం అజాద్ అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ.శశి కుమార్ మాట్లాడుతూ..అబుల్ కలాం ఆజాద్ స్కాలర్ షిప్ ను రద్దు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రముఖ గాయ కులు వేగూరు. విజయ్ కుమార్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పై పాడిన పాట అం దరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వై.సునీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండీ.గౌస్ బాష, ఎండీ.ఇబ్రహీం, పర్వతాల శ్రీనివాసులు, ఎంఆర్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సిసింద్రీ, ఏఐటీయూసీ నాయకులు కే. నారాయణ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటయ్య, ఇన్సాఫ్ సమితి సభ్యులు జమాలుల్లా, పఠాన్ మహబూబ్ అలీ ఖాన్, షేక్ ఇలియాజ్, అబూబాకర్, గౌస్ భాయ్, మమ్ము తదితరులు పాల్గొన్నారు...

## ప్రమాదాల నివారణకు సంయుక్త బృందం సిఫార్సు



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు నివేదికను సిఫార్సు చేయడం జరిగిందని దెందులూరు ఎస్సై రాజమల్లు శివాజీ అన్నారు. మంగళవారం ఆశ్రమం హాస్పిటల్ నుంచి గుండుగొలను వంతెన వరకు నేషనల్ హైవే అథారిటీ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గా విటల్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ మీరావలి, ఆర్ అండ్ బి వర్క్ ఇన్స్పెక్టర్ డి టి ఆర్ బి ప్రతినిధులతో కలిసి రోడ్డును సంయుక్త తనికి పరిశీలన చేశారు. రహదారిపై వెళ్లే వాహనాల నెంబర్లు నమోదు చేయగల సిసి కెమెరాలు ,రహదారి వెంబడి లైట్లు ఏర్పాటు చేయడం డివైడర్ మధ్యలో మొక్కలు ఏర్పాటు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంయుక్త అధికారుల నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కలుం దుర్గారావు..

ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గా తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కలుం దుర్గారావు ఏకగ్రీవంగా నియమితుల య్యారు.కలుం దుర్గారావు స్వస్థలం పోలవరం మండలం వెంకటరెడ్డి గూడెం గ్రామం. కలుం దుర్గారావు సతీమణి కలుం హేమ కుమారి వైఎస్ఆర్ పార్టీ పోలవరం జడ్పిటిసి మెంబర్ గా ప్రస్తుతం పని చేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా తాళ్లపూడి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు.కలుం దుర్గారావు ను వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల పోలవరం మండలం నాయకులు, స్థానిక ప్రజలు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖరీఫ్ ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ మూడు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా సేకరణకు...

## కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రి నారాయణ

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

రైతుల ఖరీఫ్ ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ నిర్ధేశిత 3 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరిపేందుకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ 5వ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి డా.పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్యప్రభ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మాజీ జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొని జిల్లా అభివృద్ధి, సమస్యల పరిష్కారం అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గత జూలై నెలలో జరిగిన కమిటీ 4వ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రి, సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలులో ఇప్పటి వరకూ 12.428 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 2200 రూఫ్ టాప్ యూనిట్ల ఏర్పాటు ద్వారా ఈపిడిసిఎల్ పరిధిలోని జిల్లాల్లో కాకినాడ జిల్లా అగ్రస్థానంలో కొనసాగుతున్నందుకు మంత్రి నారాయణ అధికారులను అభినందించారు. రూఫ్ టాప్ యూనిట్లలో నాణ్యమైన సోలార్ పానెళ్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆయన సూచించారు. అలాగే జిల్లాలోని మొత్తం 72 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటీకరణ పూర్తిచేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసారు. సముద్రంలోకి వృధాగా పోతున్న 2 టియంసిల ఏలేరు జలాలను గరిష్ట స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు చేసిన సూచనల కనుగుణంగా ఇరిగేషన్ పనులు చేపట్టేందుకు 18 కోట్లు, అలాగే రానున్న గోదావరి పుష్కరాల నేపద్యంలో జిల్లాలోని గోదావరి కాలువలపై ఉన్న 11 స్నాన ఘట్టాల అభివృద్ధికి 55 లక్షలు నిధులు వచ్చాయని, పనులు త్వరలో చేపట్టనున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఉప్పాడ, కోనపాపపేటల వద్ద సముద్రతీర కోత నివారణకు రాతి రక్షణ గోడ నిర్మాణాన్ని 16 కోట్ల నిధులతో చేపట్టేలా మారిటైం బోర్డుకు ప్రతిపాదించామని ఆయన తెలిపారు. అజెండా సమీక్షలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు కాకినాడ జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మంత్రికి వివరించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ లో 2.24 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేపట్టగా 5.92 లక్షల దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ఇందులో స్థానిక వినియోగం పోనూ సుమారు 5 లక్షల టన్నులు మార్కెట్ కు రానుందని డియం తెలిపారు. కేంద్ర కార్యాలయం జిల్లాకు 3



లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం నిర్ధేశించిందని, ఈ లక్ష్య సాధనకు జిల్లాలోని 20 మండలాల్లో 269 ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను నిర్వహిస్తున్నామని, గండేపల్లి, కరప మండలాల్లో కొనుగోళ్లు ప్రారంభం కాగా, ఇప్పటి వరకూ 56 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిపామని తెలియజేశారు. ధాన్యం కొనుగోళు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన గోను సంచెలు, కూలీలు, వాహనాలు, పిపిసి కిట్లు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని, రైతులకు మద్దతు ధర కల్పిస్తూ నిర్ధేశించిన లక్ష్యాన్ని మించి కొనుగోళ్లు జరపాలని ఇన్చార్జి మంత్రి అధికారులను కోరారు. అలాగే మున్సిపాలిటీలలో లెగసీ చెత్త తొలగింపు ప్రగతిని మంత్రి కమీషనర్లతో సమీక్షించారు. ఇప్పటి వరకూ సామర్లకోట, పెద్దాపురం, గొల్లప్రోలు, పిఠాపురం, తుని పట్టణాల్లో నూరు శాతం చెత్త తరలింపు పూర్తి చేసారన్నారు. కాకినాడ నగరంలో 74 శాతం, ఏలేశ్వరంలో 2.57 శాతం తరలింపు పూర్తయిందని, డిశంబరు మాసాంతాని నూరు శాతం సాధించాలని ఆదేశించారు. హౌసింగ్ సమీక్షలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో బుధవారం లబ్ధిదారుల సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని కోరారు. లబ్ధిదారుల జియోటాగింగ్ లో ఎదురౌతున్న సమస్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో చర్చిస్తామన్నారు.

అనంతరం వివిధ అంశాలపై జరిగిన చర్చలో పుష్కర ఘాట్ ల అభివృద్ధితో బాటు పుష్కరాల సమయంలో జిల్లాలో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున తరలి వచ్చే ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద కూడా భక్తుల కొరకు సౌకర్యాలు అభివృద్ధి చేయాలని, జల్ జీవన్ మిషన్ క్రింద నిర్వహించిన పనులపై రాండంమ్ చెక్ నిర్వహించాలని, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయించాలని, సాగరమాల పథకం క్రింద చేపట్టిన రోడ్డు పనులు వేగవంతం చేయాలని, కాకినాడ నగరంలో 6 సమీప గ్రామాల సత్వర విలీనానికి చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కోరారు. శిధిలమైన ఏలేశ్వరం-జడ్డంగి అన్నవరం రోడ్డు, రాజుపాలెం-రామవరం రోడ్డు లకు కనీసం రిపేర్లు అయినా నిర్వహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మాజీ జడ్పి ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ కోరారు. అప్పుల భారంతో శుష్కించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకును తిరిగి ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు షేర్ కాపిటల్ అసిస్టెన్స్ ఇవ్వాలని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు మంత్రిని కోరారు.

ప్రజాభూమి

జనరల్ 17

బుధవారం, నవంబరు 12, 2025

# పులివెందులలో పరిశ్రమలతో యువతకు స్వయం ఉపాధి

**డిసెంబర్ లో ముఖ్యమంత్రి పులివెందుల పర్యటన**

**పరిశ్రమలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**




ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో పరిశ్రమలతో యువతకి స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా నిలదొక్కుకు నేలా చేసి ప్రతి ఒక్క కుటుంబంలో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరిలో ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు 17 జిల్లాలలో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎంఈ పార్కులను శంకుస్థా పన చేశారు. అందులో భాగంగా స్థానిక పట్టణం లోని వైయస్సార్ ఇస్తాలో ఆర్డీవో చిన్నయ్య ఆధ్వ ర్యంలో పరిశ్రమలు, ఉపాధి కల్పన లో భాగంగా డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పనపై సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,సింహాద్రిపురం మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమం త్రి ప్రసంగాన్ని తిలకించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఇంటికి ఒక ఉద్యోగం తో పాటు కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు చేసేందుకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా రాష్ట్రంలో పరిశ్రమల ను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నార న్నారు. మహిమలు ఆర్థికంగా నిలబడేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ రూపంలో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పులివెందుల ప్రాంత యువత పరిశ్రమల దిశగా ముందుకు సాగేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు. పులివెం దులలో పరిశ్రమల అభివృద్ధికి అనువైన వాతావరణం ఉంది. ప్రభుత్వం సరైన విధంగా ప్రోత్సాహకాలు అందిస్తే, ఈ ప్రాంతం పరిశ్రమల కేంద్రంగా మారగలదు అని పేర్కొన్నారు. మహిళలు ఎవరిమీద ఆధారపడ కుండా స్వశక్తితో ఉపాధి మార్గాలు ఎంచుకొని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసెంబర్ నెలలో పులివెందుల పర్యటన చేయను న్నారని ఆయన పర్యటనలో పలు పరిశ్రమలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. యువకులు చిన్న ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకోవా లన్న ప్రభుత్వం తరఫున అనుమతులు రాయల్టీలు 15 రోజుల్లో సమకూరుస్తామని ఆయన తెలిపారు. కావున ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా నిలబడాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి సంజీవ రెడ్డి, పులివెం దుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్, అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ,రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ కడప పిడి పులివెందుల డెవలప్మెంట్ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు



## తొలి విద్యాశాఖ మంత్రిగా అబ్దుల్ కలాం ఎనలేని సేవలు



ప్రజాభూమి, పులివెందుల

తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబ్దుల్ కలాం ఎనలేని సేవలందించారని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు భారత దేశ తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ హఫీజ్ లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యావ్యవస్థలో ఆయన చేసిన విప్లవా త్మకమైన మార్పులను కొనియాడారు. క్రమశిక్షణ, ఆలోచనతో యువత ముందుకు వెళ్లాలని ఆకాక్షిం చారు. విద్య ద్వారానే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు కోడి రమణ, కిషోర్,రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున, లక్ష్మీ భార్గవి కోఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, వైకాపా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మస్తాన్ వల్లి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మౌలానా

**హిందూ ముస్లింల ఐక్యం చేసిన గొప్ప వ్యక్తి**

**కొనియాడిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



బ్రిటిష్ వారి దాస్య సుంకలాల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించడంలో భాగంగా జరిగిన స్వాతంత్రోద్యమ పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక పాత్ర పోషించారని, హిందూ ముస్లింల ఐక్యతకు ఆయన ఎనలేని కృషి చేశారని ముఖ్య అతిథులు కొనియాడారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా.జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వారి 138వ జన్మదిన వేడుకలను, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బా రెడ్డి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎంపీ, జాయింట్ కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. మొదటి విద్యా శాఖ మంత్రిగా ఆయన పని చేశారని, ఆజాద్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ చదువుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన టీచర్లను ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ ఎంఎండి ఇమామ్, ముస్లిం పెద్దలు షకిల్ షఫీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. క్లాక్ టవర్ వద్ద అబుల్ కలాం విగ్రహానికి నివాళులు అంతకుముందు నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## బలవంతపు భూసేకరణను సహించేది లేదు




**-రైతులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరావు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా బలవంతపు భూసేకరణ చేస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం ఫంక్షన్ హాల్ లో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరావు గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల ఎకరాల భూములను వివిధ కారణాలతో సేకరిస్తోందని, ఈ భూములు కొంతమంది కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికేనని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ప్రజలకు సేవచేయాలని, ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే ఇంతకు ముందే రైతుల నుండి తీసుకొన్న భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు శ్రీ సత్యసాయి జిల్లాలో లేపాక్షి హాబ్ పేరుతో చిలమత్తూరులో తీసుకొన్న భూములు దాదాపు 8000 వేల ఎకరాలు, పరిగి మండలంలో దాదాపు 2000 వేల ఎకరాలు తీసుకొని 15 ఏళ్ళు అయినప్పటికీ ఇప్పటివరకు ఒక పరిశ్రమ కూడా నెలకొల్పకపోవడం దారుణమన్నారు. ఆయా భూముల్లో పరిశ్రమలు స్థాపించకుండా కొత్తగా 14000 వేల ఎకరాల భూమిని సేకరించడానికి మార్గాలు వెతుకుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. బెంగళూరు నగరానికి ఈ ప్రాంత భూములు దగ్గరగా ఉండడం, భవిష్యత్ లో భూములు ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉండడంతో కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతులు అందరూ కమిటీగా చేరి ఈ సమస్యపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉద్యమాల వేదిక కన్వీనర్ మహాదేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు పరిశ్రమల పేరుతో తీసుకొన్న భూముల వల్ల ఇప్పటివరకు రైతులకు నష్టం జరిగిందని, ఈ విధంగా తీసుకొన్న భూములు రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా భూములు ఎక్కువగానే ఉన్నాయని, వాటిని ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీ లకు ఇస్తున్నాయని, వీటి వల్ల అధిక లాభాలకు అమ్ముకునే పరిస్థితులు కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని తెలిపారు. రైతులు భూ సేకరణ చట్టాలను బాగా తెలుసుకోవాలని, భూములను తీసుకొనే హక్కు మీరు ఒప్పుకుంటే మాత్రమే అధికారం ఏ ప్రభుత్వాకైనా, సంస్థకు అయినా ఉందని, రైతులు అంగీకారం లేకపోతే తీసుకొనే అధికారం ఎవరికీ లేదని, ప్రభుత్వాలు భూములు సేకరించాలంటే ముందుగా నోటీసులు జారీ చేసి రైతుల అభిప్రాయం మేరకే తీసుకోవాలని కోరారు. ఆ విధంగా ప్రభుత్వాలు చేయకపోతే అది చట్ట విరుద్ధం అని తెలిపారు. 2013 సేకరణ చట్టం ప్రకారం 5 సంవత్సరాలలో పరిశ్రమల పేరుతో తీసుకొన్న భూములలో పరిశ్రమలు నిర్మించని పక్షంలో రైతుల తీసుకొన్న భూములను తిరిగి రైతులకు ఇవ్వాలనే అంశం కూడా ఉందని తెలిపారు. పరిశ్రమలు స్థాపించని భూములను తిరిగి ఇవ్వాలని లేదా పరిశ్రమలు నెలకొల్పి వెంటనే ఉద్యోగ అవకాశాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని సూచించారు. భూములను రైతులు కాపాడుకోవడం వల్ల భవిష్యత్ తరాలకు అది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా భూపోరాట కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సలహాదారులుగా రాష్ట్ర నాయకులు గిరీష్, చైతన్య సంస్థ నాయకులు చైతన్య గంగిరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, కమిటీ కన్వీనర్ గా రంగనాయకులు, సభ్యులుగా నరసింహప్ప, సి.ఆర్ వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గోపాలకృష్ణ, రామచంద్ర రెడ్డి, నరసింహప్ప (జంగాలపల్లి ), సుంకప్ప, మునిశంకర్, వెంకటేషప్ప, రామదాసును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## కడవకల్లు, చెర్లోపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలం లోని కడవకల్లు మరియు చెర్లోపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి కాత్యాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఏడిఏ రవి మరియు ఏ ఆర్ ఎస్ రేకులకుంట సైంటిస్ట్ డాక్టర్ ఆర్ నరసింహులు, డాక్టర్ కే లక్ష్మణ్, డాక్టర్ జాహ్నవి పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశనగ పంటలో తేమశాతం ఎక్కువగా ఉన్నది. కావున కొంచెం తేమ ఆరిన తర్వాత విత్తన శుద్ధి చెయ్యని రైతులు సాఫ్ ని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి భూమి తడిచేలాగా స్ప్రియింగ్ చేయవలెనని సూచించారు. అదే విధంగా పప్పుశనగలో వచ్చు శనగపచ్చ పురుగు నివారణకు తప్పనిసరిగా ఎమామెక్టిన్ బెంజోయేట్ 100గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మీ.లి. ఏదో ఒకటి పిచికారి చేసుకోవాలని సూచించారు. మొ క్కజొన్న లోని కత్తెర పురు గు యొక్క నివారణ గురిం చి తెలియజేయ డం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిన్న నాగిరెడ్డి, ఎంపీఈఓ నాగలింగేశ్వర్ , సుధా మరియు రైతులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంపై దాడి .. నిరసనగా డీఆర్ఓకి వినతిపత్రం

**జిల్లా జేఏసీ నాయకుడు చిన్న మస్తాన్**

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప జిల్లా చాపాడు మండలం ఎన్ఓబాయపల్లి గ్రామంలో ఏఎన్ఎం (అక్సిలరీ నర్స్ మిడ్వైఫ్)పై స్థానిక అధికారులు, సిబ్బంది కలిసి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నవంబర్ 4న చాపాడు పీహెచ్సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లో జరిగిన ఆశా సమీక్షా సమావేశం సమయంలో చోటుచేసుకుంది సమావేశం సందర్భంగా, డిప్యూటీ డీఎంహెచ్ఓ, వైద్యాధికారులు, ఆరోగ్య విస్తరణ అధికారులు, సూపర్వైజర్ సమక్షంలో ఏఎన్ఎం మేరీని ఎం.ఎల్.హెచ్.పీ (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్) కాళ్లు పట్టించి చెప్పుతో కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన పట్ల ఆరోగ్య సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో, జిల్లా జేఏసీ నాయకులు చిన్న మస్తాన్, మస్తాన్ ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం డీఆర్ఓ విశ్వేశ్వర నాయుడును కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,“సేవా రంగంలో మహిళా సిబ్బందిపై దాడి చేయడం అమానుషం. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా బాధితులకు న్యాయం చేయడంతో పాటు, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించాలి

**పొలం పిలుస్తుంది కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలంలోని పెద్ద రంగాపురం గ్రామ ఎఫ్ పి ఓ కార్యాలయంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవ చ్చని ప్రస్తుత తరుణంలో డ్రోన్ టెక్నాలజీ,డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడి సాధించే వివిధ రకాల పంటలు ముఖ్యంగా కూరగాయలు, అరటి తదితర పంటల ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.అదేవిధంగా విచక్షణా రహితం గా ఎరువులు, పురుగుమందులు వాడరాదని దానికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని ఆ దిశగా రైతులందరూ నూతన వ్యవసాయ పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని రైతులను ఉద్దేశించి ఆయన తెలిపారు.అదే విధం గా రైతులకు కావాల్సిన వివిధ రకాల పురుగు మందులు 50 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉంచామని కావలసిన రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా అదేవిధంగా అధికారులు శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు పాటించాలని అవసరానికి మించి ఎరువులు పురుగుమందులు వాడరాదని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు. అనంతరం గ్రామంలో సాగు చేసిన శనగ పంటను పరిశీలించారు. పులివెందుల మండలంలో సాగు చేసిన శనగ పంటలో అక్కడక్కడ అధిక తేమ శాతం వల్ల కాలర్ రాట్ తెగులు గమనించడమైనది. దీని నివారణకు అలిట్ ఒక లీటర్ నీటికి ఒక గ్రాము లేదా టేబుకొనజోల్ ఒక లీటర్ నీటికి 1 ml తో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ టెక్నికల్ అధికారి సెరికల్చర్ టెక్నికల్ అధికారి జగన్నాథ్ రెడ్డి మరియు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## పులివెందుల అభివృద్ధి, సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం

**ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం**

**ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్**

**ప్రజా దర్బార్ లో బీటెక్ రవి**



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల అభివృద్ధి, సంక్షేమ మే నా ప్రధాన ధ్యేయమని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. మంగళవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. జెడ్పిటిసి ఎన్నికలలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు కృష్ణా జలాలను ఎర్రబల్లె చెరువుకు తెప్పించడం కూడా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుజ్జల ఈశ్వరయ్యను సన్మానించిన సిపిఐ కార్యదర్శి పెద్దయ్య.

ప్రజాభూమి, పుట్లూరు



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, మొట్టమొదటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ, పోరాటాల వీరుడు, కామ్రేడ్, గుజ్జల, ఈశ్వరయ్య తొలిసారి అనంతపురం జిల్లాకు వచ్చిన సందర్భంగా పుట్లూరు మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో శాల్వా వేసి పూలమాల వేసి విప్లవ అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు D, పెద్దయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నార్పల మండల కార్యదర్శి గంగాధర్, తాడిపత్రి పట్టణ సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది.

ప్రజాభూమి

జనరల్ 18

బుధవారం 12 ,నవంబర్ 2025

## రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కాకినాడలో ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న డి. సానియా పాల్గొని అద్భుత ప్రతిభను కనపరిచినట్లు పాఠశాల హెచ్ఎం మాధవి పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సానియాను పాఠశాల ఆవరణంలో మంగళవారం సాధించిన మెడల్ ను మెడలో వేసి హెచ్.ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు ఆటలు, ఆత్మరక్షణ విద్యలో సైతం శిక్షణ తీసుకోవలసిన అవశ్యకత ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థినీలకు ఆత్మరక్షణ విద్య చాలా అవసరమన్నారు. రాష్ట్రస్థాయిలో మెరిసిన సానియాను జాతీయస్థాయి పోటీలకు కూడా తీర్చిదిద్దేందుకు శిక్షణను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి సావిత్రి, జూడో ఎన్ఐఎస్ కోచ్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఆర్డీవో ఆఫీస్ విజయవంతం చేయండి

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ఆందోళన**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా శ్రీకాళహస్తిలో బుధవారం ఉదయం చలో ఆర్డీవో ఆఫీస్ ర్యాలీ నిర్వహించనున్నారు. పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రైవేటీకరణతో పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ప్రతి కార్యకర్త రేపటి ర్యాలీని విజయవంతం చేయాలి అన్నారు. సమావేశంలో అంజూరు వెంకటేష్ బాబు, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, ఆర్కాట్ ముత్తు, శివ యాదవ్, మా భాష, పటాన్ ఫరీద్, అడ్వకేట్ లక్ష్మీపతి, డాక్టర్ శంకర్, పసల సుమతి, షేక్ అస్లాం, షర్మిల ఠాగూర్ అడ్వకేట్ దేవి తదితరులు పాల్గొన్నారు

## ఎపి.ఎన్.జి.జి.ఓ.ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సభ్యత్వ నమోదు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట ప్రభుత్వ కార్యాలయాల్లో ఎపి.ఎన్.జి.జి.ఓ.ఎస్ అసోసియేషన్ నాయకులు, వాకాడు తాలూకా నాయకులు కలసి కోటలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి ఎపి.ఎన్.జి.జి.ఓ.ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోట తాసిల్దార్ జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, ఎం.ఏ.వో సూచింద్ర ప్రసాద్, మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాయకులు, వాకాడు తాలూకా నాయకులు, కలసి కోటలో ఉన్న అన్ని కార్యాలయాలు సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్.సురేష్ బాబు, తిరుపతి జిల్లా డిస్ట్రిక్ట్ చైర్మన్ సి.రఘు, తిరుపతి జిల్లా కన్వీనర్ డి.పవన్ కుమార్, తిరుపతి జిల్లా ఏ.డి.హెచ్.ఓ.సి కమిటీ మెంబర్ ఎం.శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ట్రెజర్ టి.గురు కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు...

## ఢిల్లీ పేలుడు ఘటన అత్యంత శోచనీయం

**తలపా.దామోదరం రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్ల ఘటనకు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..ఢిల్లీ పేలుళ్ల ఘటన యావత్ భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చనిపోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులకు ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని ఇట్టి సమయంలో యావత్ భారతదేశం ఒక్కటై ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెక్కిలించి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య, అజిత్, వినాయక, చరణ్, నాగరాజు, మహేష్, ప్రతాప్, జోసఫ్, సారధి, అల్లావుద్దీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ

**–పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్**
**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**
**గంజాయిపై ఉక్కుపాదం**
**మీడియా సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ తో కలిసి ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ తనిఖీలు చేపట్టారు. ముందుగా ఐజి అశోక్ కుమార్ కి పోలీస్ అధికారులు స్వాగతం పలకగా,పోలీస్ గార్డు సిబ్బంది గౌరవ వందనం చేసారు.అనంతరం ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్బంగా ఐజి జి వి జి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలుపుతూ ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో మేజర్ ఇష్యూస్ ఏమి లేవని,రొటీన్ క్రైమ్ మాత్రమే ఉందని,వాటిని వెంటనే పరిష్కరించడం కూడా జరుగుతుందన్నారు.ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు ఒక ఎస్సైతో పెట్రోలింగ్ చేసే విధంగా ఎస్పీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.రాత్రిపూట ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.గంజాయి రవాణా చేసేవారిపై, విక్రయించే వారిపై,సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అలాగే గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సోషల్ మీడియాలో వేధింపులు తదితరి అంశాలపై బాల బాలికలకు శక్తి టీంలతోపాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు,ప్రత్తిపాడు,ఏలేశ్వరం,అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మి కాంతం,ఎన్ రామలింగేశ్వరరావు,ఎల్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతకల్లులో న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:



పుత్తూరులో న్యాయవాది రాజశేఖర్ పై కోర్టు ప్రాంగణంలోనే జరిగిన హత్యాయత్న సంఘటనను నిరసిస్తూ మంగళవారం గుంతకల్లులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ న్యాయవాది, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు బి.ఎస్. కృష్ణారెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమం 12వ తేదీ బుధవారం కూడా కొనసాగుతుందని భారత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సి. వెంకటేశ్వర్లు, భాస్కర్ గౌడ్, వెంకట్ నాయుడు, ఆర్ బడే సాబ్, గోపాలకృష్ణ, గురు ప్రసాద్,మద్దికెర వెంకటేశులు, చంద్రశేఖర్, తిమ్మప్ప, ఈదురువలి, శివరావు, నరసింహారావు,మస్తాన్,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేద్దాం

**–గోడపత్రికలు ఆవిష్కరించిన వైకాపా నేతలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రవ్యాప్తంగా పేదలకు వైద్య విద్యతో పాటు వైద్యాన్ని సైతం కూటమి ప్రభుత్వం కుట్రతో ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలని వైసిపి నేత వేణు రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఇందుకు సంబంధించిన గోడపత్రికలను పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం నియోజకవర్గ స్థాయి నాయకులతో పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ఉద్యమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి రహమత్ పురం సర్కిల్, రైల్వే రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, పట్టణ, రూరల్ పార్టీ కన్వీనర్లతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే రూ.92 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

**–ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ 92.50 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, దీనికి సంబంధించి బాలకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. భూమి పూజకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తో కలిసి మంగళవారం ఆయన బాలాజీ సర్కిల్, రైల్వే రోడ్డును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు బాలకృష్ణ పర్యటన ఉందన్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలో అన్ని వార్డులలో నూతన రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు అధికారులు రూ 92.50 కోట్లతో ప్రణాళికలను సిద్ధం చేసి పంపించారని, ఈ నిధులు ప్రభుత్వం బాలకృష్ణ చొరవతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులను ప్రారంభించి త్వరలో అన్ని వార్డుల్లోనూ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదన్ కుమార్, టిడిపి నాయకులు అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**–మురికి కాలువలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు**


ప్రజాభూమి, హిందూపురం టౌన్




పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని పూలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవమూర్తి, ఎస్.డి.జి.ఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశ్వర్థ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలకు పాదులు చేసి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజం పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇలాంటి ప్రత్యేక శిబిరాల్లో పాల్గొనడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనేక సమస్యలు తెలుస్తాయని చెప్పారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలుగా రాణించాలంటే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమాజంపై అవగాహన కలుగుతుందన్నారు. ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉండాలంటే డ్రైనేజ్లను శుభ్రపరచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతను కూడా పాటించాలన్నారు. డ్రైనేజ్ కాలువలపై దోమల బెడద పోవడానికి బ్లీచింగ్ పౌడర్ వాడాలని, ప్రతి ఒక్కరూ చెత్తబుట్టలను ఉపయోగించి చెత్తను వేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి లెఫ్టినెంట్ ఫణీంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజన్న, ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు మంగళవారం హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కరూర్ వైశ్య బ్యాంక్ వద్ద వివిధ బ్యాంకుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ బి. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ప్రైవేటు బ్యాంకుల జాతీయకరణ, క్లరికల్, సబ్ స్టాఫ్ క్యాడర్లలో శాశ్వత నియామకాలు తదితర అంశాలపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యాలు, ప్రభుత్వాలు బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల ఉద్యోగులు బాలకృష్ణ, త్రివేణి, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డన్ సెర్చ్ తో దొంగతనాలకు అడ్డుకట్ట వేస్తాం

**–పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి**
**డిఎస్పీ కెవి మహేష్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంతోపాటు డివిజన్ వ్యాప్తంగా విరివిగా కార్డెన్ సెర్చ్ తనిఖీలను ముమ్మరం చేసి ద్విచక్ర వాహన దొంగతనాలకు అడ్డుకట్ట వేస్తామని డిఎస్పీ కెవి మహేష్ పేర్కొన్నారు. ఇటీవల ద్విచక్ర వాహన దొంగతనాలు ఎక్కువ కావడంతో దొంగతనాలను అరికట్టడానికి పట్టణంలో పలు ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ముమ్మరం చేశారు. దీంతోపాటు పట్టణంలో వివిధ ప్రాంతాలలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 8 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడంతో పాటు వీరి వద్ద 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్ పి వివరాలను వెల్లడించారు. ఇటీవల పట్టణంలో ద్విచక్ర వాహన దొంగతనాలు ఎక్కువ కావడంతో త్యాగరాజ్ నగర్, గుడ్డం ప్రాంతాలలో సోమవారం తెల్లవారు జామున తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానితంగా కనబడిన నలుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేశామన్నారు. ద్విచక్ర దొంగతనాలకు పాల్పడే 8 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో హిందూపురం పట్టణానికి చెందిన మహమ్మద్ గౌస్, షేక్ ఇస్మాయిల్, షేక్ అజ్మతుల్లా, షేక్ అబ్దుల్ తో పాటు మరో నలుగురు మైనర్ లను అరెస్టు చేసి వీరి నుంచి రూ. 15 లక్షలు విలువచేసే 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిపై కేసు నమోదు చేసి మైనర్లు నలుగురిని అనంతపురం జువైనల్ కోర్టు ముందు హాజరు పరుస్తున్నట్లు వివరించారు. మిగిలిన నలుగురిని స్థానిక న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఇదే విధంగానే మరికొన్ని ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ సర్చ్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ముద్దాయిల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలు నడవడికను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. వారి ప్రవర్తనల్లో మార్పులు కనిపిస్తే వారికి మందలించాలని సూచించారు. అప్పటికి వారి ప్రవర్తనలో మార్పులు రాకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వారిని మార్చడానికి తమ వంతు కృషి చేస్తామని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్ధన్ తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## నకిలీ విలేకరులపై కఠిన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేస్తాం

**–డి.ఎస్.పి. కెవి మహేష్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జర్నలిస్టుల పేరుతో కొంతమంది నకిలీ జర్నలిస్టులు వారి వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు వేసుకుని తిరుగుతున్నారని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని, జర్నలిస్టులు కాని వ్యక్తులు ప్రెస్ స్టిక్కర్లు వాహనాలపై వేసుకుంటే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి కెవి మహేష్ పేర్కొన్నారు. డివిజన్ వ్యాప్తంగా చాలామంది జర్నలిస్టులు కాని వ్యక్తులు సైతం ప్రెస్ స్టిక్కర్ వేసుకొని చలామణి అవుతున్నారని, వీటిపై చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు కోరారు. దీనిపై స్పందించిన ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. చాలామంది జర్నలిస్టులు కాని వ్యక్తులు సైతం వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్నారని తెలిపారు. ప్రెస్ ముసుగులో అసాంఘిక శక్తులు తిరిగే ప్రమాదం ఉండడంతో దీనిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇకపై ప్రతి వాహనాన్ని తాము పరిశీలన చేస్తామన్నారు. జర్నలిస్టుల వాహనాలు తనిఖీలు నిర్వహించినప్పుడు వారి వద్ద ఉన్న ఐడి కార్డుతో పాటు ఇతర ధ్రువ పత్రాలను చూపించాలన్నారు. ఎటువంటి గుర్తింపు కార్డులు లేకుండా వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ వేసుకుంటే వారిపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. గుర్తింపు కార్డులు లేనటువంటి వారి వాహనాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకుని ఉంటే వెంటనే తొలగించుకోవాలని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని మౌలానా అబుల్ కలాం ఉర్దూ పాఠశాలలో మంగళవారం జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఫైరోజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం స్వాతంత్ర భారతదేశానికి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. దానికన్నా ముందు దేశ స్వాతంత్రం కోసం జాతీయ నాయకులతో కలిసి ఎన్నో ఉద్యమాలను చేశారన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తి జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. కలాం లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, భారతి, మహా జబీన్, షహనాజ్, లావణ్య, సాహెరా, సునియా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

**హరీష్ బాబు**

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 25 మంది లబ్ధిదారులకు రూ.35,57,807 విలువైన చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పంపిణీ చేశారు. వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజల ఆరోగ్యమే ప్రథమం అనే దృక్పథంతో ప్రభుత్వం అనేక ఆరోగ్య సేవా పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదవారికి తక్షణ వైద్య సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాం," అన్నారు. సమాజంలో నిస్సహాయులైన వారికి అండగా నిలబడి, వారి బాధలను తగ్గించడం సుస్థిర పాలనకు నిదర్శనం. ఎవరికైనా వైద్య సహాయం అవసరమైతే వారు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. మేము ప్రతి అవసరమైన కుటుంబానికి ప్రభుత్వ సహాయ పథకాల ద్వారా సేవలు అందేలా కృషి చేస్తాము," అని పేర్కొన్నారు.